


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

వెల : 5/- పేజీలు : 12

విజయవాడ, గురువారం, 15 జనవరి 2026 Published From Vijayawada, Visakhpatnam, Tirupati Editor : Devendra Venappagari సంపుటి: 12, సంచిక: 16




## ఈ పండగ అన్నదాతలది

### తెలుగు ప్రజలకు ప్రధాని సంక్రాంతి సందేశం

దిల్లీలోని కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకల్లో పాల్గొన్న మోదీ

ఈ పండగ అన్నదాతలది అని ప్రధాన మంత్రి మోదీ అభివ ర్ణిస్తూ.. తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. "మంగళకర మైన సంక్రాంతి శుభవేళ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.

-2లో



## ఇరాన్‌ను వెంటనే వీడండి

### వెనక్కి వచ్చేయాలని తమ పౌరులకు భారత్ సహా పలు దేశాల హెచ్చరికలు

ఉద్రిక్తతల నివారణకు రంగంలోకి ఖతార్.. ఇరాన్‌తో చర్చలు

ఇరాన్‌లో ఆందోళనలు ఉధృతమవడం, అమెరికా దాడి చేసే అవకా శం ఉందనే ప్రచారం నేపథ్యంలో.. వెంటనే వెనక్కి వచ్చేయాలని భారత్ సహా పలుదేశాలు ఇరాన్‌లోని తమ పౌరులను హెచ్చరించాయి.

-2లో



# కోడి పందేల జోరు

## తొలిరోజే రూ.300 కోట్లకుపైగా పందేలు

- హైటెక్ బరులు.. పందెంరాయుళ్ల కోలాహలం
- యథేచ్ఛగా పేకాట, గుండాట, మూడు ముక్కలాట
- ఎటు చూసినా జిగేల్.. కార్పొరేట్ లుక్కు
- సంక్రాంతి తొలిరోజున జూదక్రీడల జాతర
- నూజివీడులో కారవాన్‌లో క్యాసినో క్రీడలు
- పెద అమిరంలో రూ.కోటితో ముసుగు పందెం
- కాకినాడలో 'తెలంగాణ' సందడి.. 80 కోట్ల పందేలు
- ఇన్నోవా కారు, బుల్లెట్ బహుమతులతో జోష్
- బుల్లెట్ గెలుచుకున్న బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ

రాష్ట్రంలో బుధవారం పందెం పుంజులు కత్తులు దూశాయి. బరుల్లో రక్తమోడుతూ తలపడ్డాయి. నిర్వాహకుల వడిలో రూ.కోట్లు రాల్చాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో సంక్రాంతి పండగ తొలిరోజే దాదాపు 100 కోట్ల మేర చేతులు మారాయి. భారీ బరుల వద్ద విందులతో నిర్వాహకులు పందెంరాయుళ్లలో జోష్ నింపారు.

-2లో





## ప్రతి కుటుంబానికి 40వేల ఆదాయమే లక్ష్యం

### నారావారిపల్లె క్లస్టర్‌లో దీన్ని సాధించాలి.. అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

సీఎం స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి సందడి

నారావారిపల్లె క్లస్టర్‌లోని ప్రతి కుటుంబానికీ నెలకు రూ.30-40 వేల ఆదాయం సమకూరేలా ప్రణాళి కలు రచించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సంక్రాంతి వేళ తిరుపతి జిల్లా నారావారి పల్లెలో ఓవైపు నారా, నంద మూరి కుటుంబాల ఆత్మీయ కలయికతో పండగ వాతావరణం నెలకొనగా.. మరోవైపు ముఖ్యమంత్రి అభివృద్ధి మంత్రం పఠించారు.

**తిరుపతి, జనవరి 14** పర్యటనలో రెండోరోజైన బుధవారంకుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతూనేసుమారు 3 గంటలు అధికారులతో సమీక్షించారు. రాబోయే ఏడాదిలో నారావారిపల్లెక్లస్టర్‌ను ఎలా అభివృద్ధి చేయాలన్న అంశంపైఅధికారులకు స్పష్టమైన విజన్‌ను, వినూత్నఆలోచనలను అందించారు. ముఖ్యమంత్రివెల్లడించిన కీలక ఆలోచనల్లో 'వర్క్‌ఫ్రమ్‌హోమ్' ఫెసిలిటీ సెంటర్ ప్రధానమైనది.సొంతూళ్లకు వచ్చి ఇం టినుంచే పనిచేసుకునేసాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల కోసం

- మిగతా 6వ పేజీలో



## 114 రాఫెల్స్ కోసం 3.25 లక్షల కోట్ల భారీ డీల్

### భారత్‌లోనే తయారు చేసేలా ప్రణాళికలు

రక్షణ శాఖ పరిశీలనలో ప్రతిపాదిత డీల్



దేశ రక్షణ రంగంలోనే భారీ రాఫెల్ డీల్‌కు రంగం సిద్ధమవుతోంది. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) కోసం ఫ్రాన్స్ నుంచి 114 రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు నిమిత్తం ప్రతిపాదిత రూ.3.25 లక్షల కోట్ల ఒప్పందాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ పరిశీలించనుంది.

-2లో



## పెరిగిన చలి

### మంచులో వాహనాల రాకపోకలకు అంతరాయం

తిరుపతిలో పలు విమానాలు ఆలస్యం

ఉత్తర, మధ్య భారతంలో వీస్తున్న అతి శీతల గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి స్వల్పంగా పెరిగింది. దీనికితోడు అనేకచోట్ల దట్టంగా మంచు కురిసింది. దీంతో ఉదయం పూట వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది.

-2లో

## పోలవరం పనులకు ఫైనల్ టచ్!

### 19న రానున్న విదేశీ నిపుణులు.. 3 రోజులు ప్రాజెక్టు వద్దే మకాం

- 21 దాకా పనుల పురోగతి పరిశీలన.. కేంద్రానికి సమగ్ర నివేదిక సమర్పణ

-2లో



## 'లిన్'తో మద్యం అక్రమాలకు చెక్

### ప్రతి మద్యం సీసాకు ఓ గుర్తింపు నంబరు

- స్టేట్‌కు, బ్రాండ్‌కు ప్రత్యేక కోడ్
- 20కు పైగా అంకెలతో లిన్
- సీసా లేబుల్‌పైనే నంబరు ముద్రణ
- అది చించేస్తే బ్రాండ్ పేరూ పోతుంది
- బెల్టులు, నకిలీల అడ్డుకట్టకు ఎక్సైజ్ గట్టి చర్యలు

-2లో



నినాదం
నిఖార్సైన జర్నలిజం
విజయవాడ ● గురువారం 15 జనవరి 2026

# కోడి పందేల జోరు



పేకాట, గుండాట, మూడు ముక్కలాట, లోనా బయటా.. వంటి జూదాలు యథేచ్ఛగా సాగాయి. మద్యం ఏరులై పారింది. చికెన్ అమ్మకాలు తారస్థాయికి చేరాయి. ఉండి నియోజకవర్గం పెద అమిరంలో బరికి పాస్‌లు మంజూరు చేశారు. అతిథులకు కారవాన్‌ల్లో వసతి కల్పించారు. ఒక్కో పందెం రూ.20 లక్షల నుంచి 25 లక్షల వరకు కాశారు. అక్కడకు సమీపంలోని సీసలిలో ప్రతి పందెం రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు వెళ్లింది. రెండు బరుల్లోనూ ముఖ్య నాయకులు పందేల్లో పాల్గొన్నారు. భీమవరం రూరల్ మండలం తాడేరు బరిలో ప్రహర్ష అనే యువకుడు వరుసగా నాలుగు పందేలు నెగ్గి బుల్లెట్‌ను గెలుచుకున్నాడు. ఇక్కడ ప్రతి పందెం రూ.లక్షల్లోనే సాగింది. తాడేపల్లిగూడెం పట్టణ సమీపంలోని ఓ తోటలో బుధవారం ఒకేరోజు 20 పందేలు నిర్వహించారు. ప్రతి పందెం ఏకంగా రూ.25 లక్షల వరకు జరిగింది. ఒక ముసుగు పందేన్ని రూ.65 లక్షలకు కాశారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలంలో ఇదే పెద్దబరి. దీంతో ఇతర రాష్ట్రాల నుంచీ పందెం రాయుళ్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పశ్చిమ గోదావరి జిల్లా పెద అమిరంలో ఒకే ఒక్క ముసుగు పందెం కోటి రూపాయల వరకు కాశారు. ఇరు వర్గాలు ముసుగులోనే కోడి పుంజులను తెచ్చి బరిలో నిలిపారు. రెండు కోళ్లు హోరాహోరీగా తలపడ్డాయి. భీమవరం మండలం తాడేరు, గొల్లవానితిప్ప రోడ్డులో 10 బరులు వేశారు. కాయ్ రాజా కాయ్ అంటూ.. పందెం రాయుళ్లను బరుల నిర్వాహకులు ఉత్సాహపరిచారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో కోడి పందాల్లో కోట్ల రూపాయలను పణంగా పెట్టారు. గుండాటల్లో రూ. లక్షల్లోనే కాసి జేబులు ఖాళీ చేసుకున్నారు. 100కు పైగా పందెం బరుల్లో తొలిరోజు రూ.30 నుంచి రూ.40 కోట్ల మేర చేతులు మారినట్లు అంచనా. వీఐపీ బరిగా పేరున్న ఐ.పోలవరం మండలం మురమళ్ల బరి వద్ద భారీసంఖ్యలో కార్లు, మోటార్‌సైకిళ్లలో జనం క్యూకట్టారు. ప్రైవేట్ సైన్యం (బౌన్సర్లు) తనిఖీలు చేసి మరీ ఆ బరిలోకి పంపించారు. ఫ్లడ్‌లైట్ల వెలుగులో రాత్రి పగళ్లు పోటీలు సాగుతున్నాయి. డిజిటల్ స్క్రీన్లు కూడా ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. కోట్ల రూపాయల మేర ఇక్కడ పందేలు కాశారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, టీడీపీ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌తో సహా పలువురు ప్రముఖులు హాజరై తొలిరోజు పందేలను వీక్షించారు. సఖినేటిపల్లిలో కోడిపందేల బరి వద్ద ఆస్ట్రేలియా దేశస్తులు కోడిపుంజులను పట్టుకుని ఫొటోలు దిగి సందడి చేశారు. వందల సంఖ్యలో గుండాటలు ఏర్పాటు చేసి ఫోన్‌పేల్లో సైతం డబ్బులు కాయించి మరీ ప్రేక్షకులను నిలువు దోపిడీ చేశారు. రాజోలు దీవిలోని 10కిపైగా గ్రామాల్లో పండగ ముసుగులో అశ్లీల నృత్యాలు సాగాయి.

పశ్చిమగోదావరి జిల్లా తాడేరులో ఎగ్జిబిషన్‌ను తలపించే రీతిలో బరి నిర్వహించి పందేలు కాశారు. యలమంచిలిలో సంక్రాంతి సంబరాల్లో 18 రకాల సంప్రదాయ మిఠాయిలు, మాంసాహారంతో 20 వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఆ పక్కనే బరిలో నిర్వహించిన గుండాటలో మహిళలు సైతం ఉత్సాహంతో పాల్గొన్నారు. తణుకు నియోజకవర్గంలో తేతలి, వేల్పూరులో బరులకు కార్లలో పందెం రాయుళు వచ్చారు. పందెం రాయుళ్లకు గూగుల్ పే, స్కానర్లు ఏర్పాటు చేసి కమీషన్‌దారులు నగదు సమకూర్చారు.

భారీ బరుల్లో కోడి పందేలు, గుండాట కలిపి కాకినాడ జిల్లాలో రూ.80కోట్లకు మించే పందేలు జరిగాయి. బరుల వద్ద అత్యధికంగా తెలంగాణ నుంచి వచ్చిన వారు పందేలు పెద్దఎత్తున కాశారు. కరప, తాళ్లరేవు, వలసపాకల, జగ్గంపేట, పెద్దాపురంలో పందేలు రూ.కోట్లు దాటాయి. ఇన్నోవా కార్లు, బుల్లెట్ గిఫ్ట్‌లతో బరుల వద్ద అసలు సిసలు సంక్రాంతి తలపించింది. తొలిరోజు పందేల్లో కొందరు తెలంగాణవాసులు బుల్లెట్లు గెలుచుకున్నారు. కాకినాడ రూరల్‌లోని వలసపాకలో భారీ బరుల్లో కోడిపందేలు, గుండాట కలిపి రూ.4కోట్లకుపైగా లావాదేవీలు జరిగాయి. కరప మండలంలో రూ.8కోట్లకుపైగా పందేలు సాగాయి. ఇక్కడ మూడురోజులపాటు జరిగే మొత్తం 63 పందేల్లో అత్యధిక పందేలు గెలిచే విజేతకు ఇన్నోవా కారు బహుమతిగా ప్రకటించారు. యానాం సమీపంలోని తాళ్లరేవులో తొలిరోజు పందేలు రూ.6కోట్లు దాటాయి. గుడివాడలో ఆంధ్ర–తెలంగాణ మధ్య జరిగిన పందేల్లో ఆంధ్రాకు చెందిన పుంజు గెలవడంతో సంబరాలు జరిగాయి. విజేతకు బుల్లెట్ అందించారు. పులిమేరు మండలంలోని రాయభూపాలపట్నంలో కోడిపందేల బరుల విషయంలో టీడీపీ, జనసేన నేతల మధ్య ఉద్రిక్తత నెలకొంది. ఇరువర్గాల నేతల మధ్య వివాదం చెలరేగి పందేలు ఆగిపోయాయి.

## 114 రాఫెల్స్ కోసం 3.25 లక్షల కోట్ల భారీ డీల్



ఈ వారాంతంలో జరిగే ఉన్నత స్థాయి సమావేశంలో దీనిపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఫ్రాన్స్‌తో ఒప్పందంలో భాగంగా ప్రారంభ దశలో 30 శాతం స్వదేశీ భాగాలతో ఈ విమానాలను భారత్‌లోనే తయారు చేసేలా ప్రణాళికలు రూపొందించారు. ముందుగా డెలివరీకి సిద్ధంగా ఉన్న 12 నుంచి 18 రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయడం ఈ ఒప్పందంలో భాగమని రక్షణ శాఖకు చెందిన అగ్రశ్రేణి వర్గాలు తెలిపాయి. మిగిలిన విమానాలను భారత్‌లోనే తయారు చేయనున్నారు. కాగా, రాఫెల్ ప్లాట్‌ఫామ్స్‌పై స్వదేశీ ఆయుధాలు, దేశీయంగా అభివృద్ధి చేసిన ఇతర వ్యవస్థలను ఏర్పాటు చేయడానికి ఫ్రాన్స్ ఆమోదాన్ని కూడా భారత్ కోరనుంది. అయితే.. యుద్ధ విమానాల్లో కీలకమైన మిషన్ వ్యవస్థల సోర్స్ కోడ్‌లు మాత్రం ఫ్రాన్స్ వద్దే ఉంటాయి. ఈ ఒప్పందం ఆమోదం పొందితే రాఫెల్ డీల్ భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద రక్షణ కాంట్రాక్టుగా నిలవనుంది. అలాగే ఈ 114 ఫైటర్ జెట్ల చేరికతో భారత్ వద్దనున్న రాఫెల్స్ సంఖ్య 176కు పెరగనుంది. ఐఏఎఫ్ ఇప్పటికే 36 రాఫెల్ జెట్లను నడుపుతుండగా, భారత నావికా దళం గతేడాది ఐఎన్ఎస్ విక్రాంత్‌పై మోహరించడానికి 26 జెట్ల కోసం ఆర్డర్ చేసింది. తమకు 114 రాఫెల్ జెట్లు కావాలని వైమానిక దళం కొన్ని నెలల క్రితం రక్షణ శాఖకు ప్రతిపాదనలు పంపింది.

## 'లిన్'తో మద్యం అక్రమాలకు చెక్

మద్యం అక్రమాల అడ్డుకట్టకు ఎక్సైజ్ శాఖ గట్టి చర్యలు చేపట్టింది. లిక్కర్ ఐడెంటిఫికేషన్ నంబరు(లిన్)ను అమల్లోకి తీసుకొస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం లిక్కర్, బీరు, వైన్ రూల్స్‌కు సవరణలు చేసింది. లిన్‌తో బెల్టులు, నకిలీ మద్యానికి చెక్ పెట్టొచ్చని ఎక్సైజ్ వర్గాలు చెబుతున్నాయి. లిన్‌లో ప్రత్యేక గుర్తింపు నంబరు ఉంటుంది. ఇది ప్రతి సీసాకూ మారిపోతుంది. ఏపీకి ఒక కోడ్, బ్రాండ్‌కు ఒక కోడ్ ఇచ్చి ఆ తర్వాత బ్యాచ్ నంబరు, లైన్ నంబరు, సంవత్సరంతో కలిపి తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు, మిల్లీ సెకన్లతో సహా ఒక పెద్ద నంబరును సీసాపై ముద్రిస్తారు. లిన్ నంబరు 20 కంటే ఎక్కువ అంకెలతో ఉంటుంది. రాష్ట్రంలో సుమారు 240 మద్యం బ్రాండ్లు ఉన్నాయి. ప్రతి బ్రాండ్‌కు ప్రత్యేక కోడ్ ఉంటుంది. ప్రస్తుత విధానంలో ఒక బ్యాచ్‌కు ఒక నంబరు ముద్రిస్తున్నారు. ఒక బ్యాచ్‌లో వేల సంఖ్యలో సీసాలు ఉత్పత్తి అవుతాయి. లిన్‌తో ప్రతి సీసాకు ప్రత్యేకంగా నంబరు వస్తుంది. అయితే దానిని లేబుల్‌పై ముద్రించడమే కీలకం. మద్యాన్ని బెల్టు షాపుల్లో పెట్టి అమ్మేవారు మొట్టమొదట సీసా మూతలపై ఉండే హీల్ కోడ్‌లను చించేస్తారు. హీల్ కోడ్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే వివరాలు తెలిసిపోతాయి. అక్రమంగా మద్యం అమ్మేవారు హీల్ కోడ్‌లు తొలగిస్తే.. ఎక్సైజ్ దాడుల్లో సీసా పట్టుబడినా కచ్చితంగా ఎక్కడినుంచి వచ్చిందనే సమాచారం ఉండదు. లిన్‌ను బ్రాండ్ పేరు ఉండే లేబుల్‌పైనే ముద్రిస్తారు. లిన్‌లో సీసాకు సంబంధించిన మొత్తం సమాచారం ఉంటుంది. ప్రతి సీసాకూ లిన్ మారిపోతుంది. బెల్టులు నడిపేవారు అది చించివేస్తే బ్రాండ్ పేరు కూడా పోతుంది. అప్పుడు వినియోగదారులు ఆ సీసాలను కొనేందుకు ఆసక్తి చూపరు. అలాగే మూతపై ఉండే హీల్ కోడ్‌ను, సీసాపై ఉండే బార్ కోడ్‌ను లింక్ చేస్తారు. దీనివల్ల హీల్ కోడ్ పోయినా బార్‌కోడ్‌లో దొరికిపోతారని ఎక్సైజ్‌వర్గాలు చెబుతున్నాయి. లిన్ వల్ల బెల్టులతో పాటు నకిలీ మద్యానికీ చాలావరకు అడ్డుకట్ట పడుతుంద ంటున్నాయి. నకిలీ మద్యం ఉత్పత్తి చేసేవారు నకిలీ హీల్ కోడ్‌లు, లేబుళ్లు కూడా తయారుచేసే అవకాశం ఉంది. లిన్ నంబరు వస్తే ప్రతి బ్రాండ్‌కు ప్రత్యేకమైన కోడ్, ఎక్కువ అంకెలు ఉండటం వల్ల నకిలీ తయారు అసాధ్యం అంటున్నారు.

# ఇరాన్‌ను వెంటనే వీడండి

"ప్రస్తుతం ఇరాన్‌లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అక్కడున్న భారత విద్యార్థులు, పర్యాటకులు, వ్యాపార వేత్తలు, భారత సంతతి అప్రమత్తంగా ఉండాలి. నిరసనలు, ఘర్షణలు జరుగుతున్న ప్రాంతాల నుంచి దూరంగా ఉండాలి. స్థానిక పరిస్థితులను మీడియా ద్వారా గమనిస్తూ ఉండాలి. అందుబాటులో ఉన్న ఏదో ఒక ప్రయాణ మార్గంలో వెంటనే ఇరాన్‌ను వీడాలి. భారత దౌత్యకార్యాలయంతో టచ్‌లో ఉండాలి" అని ఇరాన్‌లోని భారత ఎంబసీ సూచించింది. ఇక భారతీయులెవరూ కూడా ప్రస్తుతం ఇరాన్‌కు వెళ్లకపోవడం మంచిదని భారత విదేశాంగ శాఖ కూడా స్పష్టం చేసింది. మరోవైపు కెనడా, ఆస్ట్రేలియా సహా మరికొన్ని దేశాలు కూడా తమ పౌరులు వెంటనే ఇరాన్‌ను వీడాలని, కొత్తగా ఎవరూ వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేశాయి. మరోవైపు తమ పౌరులు, విద్యార్థులు సరిహద్దుల ద్వారా స్వదేశంలోకి తిరిగి వస్తున్నారని పాకిస్థాన్ ప్రకటించింది. ఇరాన్‌లో పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మంగళవారం జాతీయ భద్రతా బృందంతో సమీక్షించారు. ఆందోళనకారుల పట్ల ఇరాన్ దారుణంగా వ్యవహరిస్తోందని ఈ సందర్భంగా ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ ప్రభుత్వం సొంత పౌరులపై కాస్తంతైనా మానవత్వం చూపాలన్నారు. కాగా, ఇరాన్‌లో దాడులు చేసేందుకు 50 కీలక మిలిటరీ, రక్షణ స్థావరాలను అమెరికాకు చెందిన 'యునైటెడ్ ఎగైనెస్ట్ న్యూక్లియర్ ఇరాన్' గ్రూపు గుర్తించినట్టు డైలీమెయిల్ వెబ్‌సైట్ తెలిపింది. ట్రంప్ సమీక్షకు ముందే ఆ జాబితాను, వివరాలను వైట్‌హౌజ్‌కు పంపిందని పేర్కొంది. మరోవైపు ఇరాన్‌లో మృతుల సంఖ్య 2,571కిపైగానే ఉందని అమెరికాకు చెందిన హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. అందులో 2,403 మంది ఆందోళనకారులేనని, 147 మంది భద్రతా దళాల సిబ్బంది అని పేర్కొంది. ఆందోళనలతో సంబంధంలేని పౌరులు, పిల్లలు మరో 21 మంది మరణించినట్టు తెలిపింది. ప్రభుత్వం 18వేల మంది ఆందోళనకారులను అరెస్టు చేసిందని పేర్కొంది.

ఇరాన్‌లో ఆందోళనలు, సైనిక చర్యకు సిద్ధమని అమెరికా ప్రకటించడం నేపథ్యంలో మరోసారి మధ్యవర్తిత్వానికి ఖతార్ సిద్ధమైంది. గత ఏడాది జూన్‌లో ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పర దాడులకు దిగినప్పుడు.. ఖతార్ మధ్యవర్తిత్వం, అమెరికా జోక్యంతోనే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. తాజాగా ఇరాన్‌లో పరిణామాలు ఉద్రిక్తతలు రేపుతుండటంతో.. ఆ దేశ అధికారులతో ఖతార్ చర్చలు మొదలుపెట్టింది. ఇరాన్ అత్యున్నత భద్రతా మండలి కార్యదర్శి అలీ లారిజని, ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అల్ థానీ ఫోన్‌లో చర్చలు జరిపారు. మరోవైపు అమెరికా, ఇరాన్ ఇరుదేశాలూ తమ మధ్య దౌత్య సంబంధాలను పూర్తిగా తెంచుకుంటున్నట్టు బుధవారం ప్రకటించాయి.

ఇరాన్‌లో ప్రభుత్వం ఇంటర్నెట్, మొబైల్ సర్వీసులను పూర్తిగా నిలిపివేయడంతో.. అక్కడి ప్రజలకు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఇరాన్‌లో ఏం జరుగుతోందన్నది తెలియకుండా పోయింది. ఈ క్రమంలో ఆందోళనకారులు రహస్యంగా ఇరాన్‌లోకి తీసుకెళ్లిన ఎలాన్ మస్క్ శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ 'స్టార్ లింక్' కిట్లు కీలకంగా మారాయి. వాటి సాయంతోనే కొంతవరకు సమాచారం, వీడియోలు బయటికి వస్తున్నాయి. ఇరాన్‌లోని స్టార్‌లింక్ కిట్లకు ఆ సంస్థ ఉచితంగా సర్వీసు అందిస్తోందని అమెరికాలోని యాక్టివిస్టు మెహ్దీ యహ్యానెజాద్ బుధవారం వెల్లడించారు. మరోవైపు స్టార్‌లింక్ కిట్లను గుర్తించి, స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ ప్రభుత్వం దృష్టిపెట్టింది. మంగళవారమే కొన్ని కిట్లను పట్టుకుంది.

తమపై అమెరికా దాడి చేస్తే ఎదుర్కొనేందుకు ఇరాన్ ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇరాన్ భద్రతా దళం 'ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కార్ప్' పూర్తి సంసిద్ధతతో ఉన్నట్టు మంగళవారమే ప్రకటించింది. జూన్‌లో ఇజ్రాయెల్‌తో జరిగిన యుద్ధం అనంతరం భారీ స్థాయిలో క్షిపణులను సిద్ధం చేసుకున్నామని వైమానిక దళం కమాండర్ మాజిద్ మౌసావి పేర్కొన్నట్టు రాయిటర్స్ వార్తాసంస్థ బుధవారం వెల్లడించింది. మరోవైపు తమపై దాడి చేస్తే.. సమీపంలోని సౌదీ అరేబియా, యూఏఈ, టర్కీ, ఖతార్‌లలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలపై ప్రతీకార దాడులకు దిగుతామని ఇరాన్ రక్షణశాఖ ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. అమెరికా తమపై దాడికి దిగకుండా అడ్డుకునేలా ఆయా దేశాలపై ఇరాన్ ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నట్టు వెల్లడించారు.



## ఈ పండగ అన్నదాతలది


సూర్యుడి గమనంలో వచ్చే మార్పు కొత్త వెలుగులకు ఎలా నాంది పలుకుతుందో అలాగే ఈ సంక్రాంతి మీ జీవితాల్లో సరికొత్త ఆశయాలను, ఉన్నతమైన లక్ష[illegible]టున్నా. ఈ పండగ దేశవ్యాప్తంగా వివిధ [illegible] రకరకాల సంప్రదాయాలతో జరుపుకొంటున్నా.. మనందరినీ కలిపి ఉంచే ఆత్మీయత, ఆనందం మాత్రం ఒక్కటే. భారతీయ సంస్కృతిలోని గొప్పతనం, ఏకత్వ స్ఫూర్తిని ఈ సంబరాలు చాటిచెబుతాయి. ముఖ్యంగా ఈ పండగ మన అన్నదాతలది. రైతు సోదరులకు కృతజ్ఞతలు తెలుపుకొనే పవిత్ర సమయమిది. మకర సంక్రాంతి మీ జీవితంలో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపాలని, మీ భవిష్యత్తు ఎల్లప్పుడూ సానుకూలతతో, ప్రకాశవంతంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా" అని తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా ఇచ్చిన పండగ సందేశంలో ప్రధాని పేర్కొన్నారు.

జాతి నిర్మాణంలో రైతులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా దిల్లీలోని కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ నివాసంలో పొంగల్ ఉత్సవంలో ప్రసంగించారు. "ఈ దేశ రైతులు జాతి నిర్మాణంలో బలమైన పాత్ర పోషిస్తున్నారు. వారి కష్టం వల్ల ఆత్మనిర్భర్ భారత్ ఉద్యమానికి కొండంత బలం లభిస్తోంది. కేంద్ర ప్రభుత్వమూ రైతులను శక్తిమంతంగా మార్చడానికి కంకణబద్ధమై పనిచేస్తోంది. ప్రకృతిపై మన కృతజ్ఞతాభావం మాటలకే పరిమితం కాకుండా జీవనశైలిలో భాగంగా మార్చుకోవాలని సంక్రాంతి మనకు చెబుతోంది. భవిష్యత్తు తరాల కోసం మట్టిని ఆరోగ్యంగా ఉంచాలి. నీళ్లను కాపాడాలి. వనరులను సమతౌల్యంగా ఉపయోగించాలి. అమ్మ పేరుతో ఒక చెట్టు, అమృత్ సరోవర్‌లాంటి కార్యక్రమాలు ఇదే భావనను ముందుకు తీసుకెళ్తున్నాయి. రాబోయే రోజుల్లో సుస్థిర, సహజ వ్యవసాయం, అగ్రిటెక్, వాల్యూ ఎడిషన్ ప్రాధాన్యం పెరుగుతుంది. ఈ రంగాల్లో మన యువత కొత్త ఆలోచనలతో ముందుకెళ్తోంది. మన పళ్లెం, జేబు నిండటంతోపాటు, మన నేలతల్లి సురక్షితంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మనదే" అని ప్రధాని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, కె.రామ్మోహన్‌నాయుడు, శ్రీనివాసవర్మ, అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, వి.సోమన్నతోపాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ అర్విండ్‌కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ ఆర్.మహాదేవన్, ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ వి.రామసుబ్రమణియన్, భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్, సినీనటులు శివకార్తికేయన్, మీనా తదితరులు పాల్గొన్నారు. సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ ప్రత్యేక సంగీత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ గోమాతకు ఆహారం అందించారు. తమిళ సంప్రదాయ వంటకం పొంగల్ తయారీలో పాల్గొన్నారు.

## పెరిగిన చలి

బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో 7.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రెండు రోజుల్లో చలి తీవ్రత పెరుగుతుందని, అనేకచోట్ల మంచు కురుస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. ఉదయం పూట వాహనచోదకులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పొగమంచు కారణంగా తిరుపతి విమానాశ్రయానికి బుధవారం పలు విమానాలు ఆలస్యంగా వచ్చాయి. హైదరాబాద్ నుంచి ఉదయం 7.15 గంటలకు రావాల్సిన ఎయిర్ అలయన్స్ విమానం 8.10 గంటలకు వచ్చి, 9గంటలకు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరింది. హైదరాబాద్ నుంచి ఉదయం 7.40 గంటలకు రావాల్సిన ఇండిగో విమానం గంట ఆలస్యంగా వచ్చింది. 9.30 గంటలకు తిరుగు ప్రయాణమైంది. సాయంత్రం ముంబై నుంచి తిరుపతి మీదుగా హైదరాబాద్, అలాగే బెంగళూరు నుంచి తిరుపతి మీదుగా విజయవాడకు ప్రయాణించాల్సిన ఇండిగో విమానాలు 40 నిమిషాలు ఆలస్యంగా నడిచాయి. భోగి పండుగ రోజు ఉదయాన్నే విజయవాడను పొగమంచు కమ్మేసింది. ఉదయం ఎనిమిది గంటలైనా దట్టంగా అలుముకున్న మంచు నగరాన్ని వీడలేదు. బెంజ్‌సర్కిల్ ఫ్లైఓవర్, కొత్త ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతాల్లో దృశ్యాలివి..

## పోలవరం పనులకు ఫైనల్ టచ్!



పోలవరం ప్రాజెక్టు ప్రధాన పనులకు 'ఫైనల్ టచ్' ఇచ్చేందుకు విదేశీ నిపుణులు ఈ నెల 19న రానున్నారు. డేవిడ్ బి.పాల్, గియాస్ ఫ్రాంకో డి.సిస్కో (అమెరికా), రిచర్డ్ డొనెల్లీ, సీన్ హిన్స్‌బెర్జర్ (కెనడా) మూడ్రోజులు ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించి.. క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని, నాణ్యతను స్వయంగా పరిశీలిస్తారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) సమక్షంలో వారు 21వ తేదీ దాకా.. మూడ్రోజులపాటు అత్యంత కీలకమైన డయాఫ్రం వాల్, ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం నిర్మాణ పనులను సమీక్షిస్తారు. తర్వాత ఢిల్లీ వెళ్లి.. భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులపై సూచనలతో కూడిన నివేదికను కేంద్ర జలసంఘానికి సమర్పిస్తారు. పోలవరం ప్రాజెక్టు పనులు దాదాపు 87,8 శాతం మేర పూర్తయ్యాయి. మరో 12.2 శాతమే మిగిలి ఉన్నాయి ఈ నిపుణుల బృందం ఇప్పటికే నాలుగు దఫాలు ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించింది. దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌కు సమాంతరంగా కొత్త వాల్‌ను నిర్మించాలని వీరు 2023లోనే సూచించినా.. నాటి జగన్ ప్రభుత్వం వినిపించుకోలేదు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక.. నిపుణుల సూచనల మేరకు గత ఏడాది జనవరి 18వ తేదీన 1,350 మీటర్ల పొడవైన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను జల వనరుల శాఖ చేపట్టింది ఇందులో 1071 మీటర్ల వరకు పనులు పూర్తయ్యాయి. మరో 279 మీటర్ల పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి.

ఇవి కూడా వచ్చే నెల 15వ తేదీ నాటికి పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా 359 ప్యానెల్స్‌కు గాను 277 పూర్తయ్యాయి. మరో 82 ప్యానెల్స్ పనులు మిగిలి ఉన్నాయి. 53.32 మీటర్ల ఎత్తులో ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు ఇప్పటికే నడుస్తున్నాయి. వీటిని వచ్చే ఏడాది మార్చినాటికి పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థ ధీమాగా చెబుతోంది. ఈ పనులన్నింటినీ విదేశీ నిపుణులు క్షుణ్ణంగా పరిశీలించి జల సంఘానికి నివేదిక ఇవ్వనున్నారు.

# పాలనలో విఫలమై ప్రజలను మభ్యపెడుతున్నారు

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి ప్రతినిధిజనవరి 14 (నినాదం):** బీఆర్ఎస్ తమపాల నలో విఫలమై ఇప్పుడు ప్రజలను మభ్యపెడుతున్నారని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేస్తున్న విమర్శలు ఆరోపణలు అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని తీవ్రంగా విమర్శించారు. పాలనలో విఫలమై ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని బీఆర్ఎస్ నేతలు అబద్ధాల రాజకీయాల కు దిగుతున్నారని మండిపడ్డారు కృష్ణా - గోదావరి జలాల అంశంలో ప్రజలను కావాలని తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్, గతంలో ఈ అంశంపై చర్చకు వస్తే అసెంబ్లీ నుంచి పారిపోయా రని అన్నారు కృష్ణ గోదావరి జలాల వినియోగంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. పదేళ్ల సంపదను దోచుకున్న బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. దాని ఫలితంగా నేడు రాష్ట్రం ఆర్థిక భారాన్ని మోస్తోందని అన్నారు. దోపిడీ పాలనకు అలవాటు పడిన బీఆర్ఎస్‌కు ప్రజా ప్రభుత్వం జవాబుదారీ పాలన చూపిస్తోందని దాన్ని జీర్ణించుకోలేక అనవసర విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లోనే బీఆర్ఎస్‌కు ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని ఇది కేవలం ఆరంభమేనని మంత్రి అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తారని , కాంగ్రెస్ పార్టీ మరోసారి తన సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేటీ ఆర్ చేసే విమర్శలు కేవలం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలే తప్ప, వాస్తవాలకు దూరమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేసారు. మంత్రి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో..
# ముగిసిన ధనుర్మాస వేడుకలు

**అర్చకులకు ఘన సన్మానం**

**సుల్తానాబాద్, జనవరి 14(నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగో పా లస్వామి ఆల యంలో గత నెల రోజులుగా కొన సాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు బుధవారం ముగిసాయి. డిసెంబర్ 16 నుంచి ధనుర్మాస ఉ త్సవాలు ప్రారంభం అయ్యాయి. 30 రోజులపాటు తెల్లవారుజామున ప్రతిరోజు 5 గంట లకు పూజా కార్యక్రమాలు ప్రారంభమై ఎనిమిది గంటల వరకు కొనసాగాయి ప్రతిరోజు తిరుప్పావై సంబంధిం చిన 30 పాశురాలను భక్తులు సామూహికంగా అను సంధా నం గావించారు అర్చకులు సావిత్రి శ్రావణ్, హరిణి దంపతులు ప్రతిరోజు ఈ పాసురాలను భ క్తులతో అనుసంధానం చేయించారు. తిరుప్పావై వేడుకల్లో భాగంగా గోదా రంగనాయకుల కళ్యా ణం రెండు రోజుల క్రితం నిర్వహించారు. బుధ వారం 30వ పాశురం అనుసంధానంతో దరువు మాస వేడుకలు ముగిశాయి సందర్భాన్ని పురస్క రించుకొని ఆలయంలో ఏర్పాటుచేసిన కార్యక్ర మంలో 30 రోజులపాటు ఘనంగా ధనుమాస వే డుకలను నిర్వహించిన సావిత్రి శ్రావణ్ కుమార్ హరిణి దంపతులను ఆలయ భక్త బృందం ఘనం గా



సత్కరించారు వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్ సునీత దంపతులతో పాటు వెంకటేశ్వర శరణాగతి దీక్షల ప్రతినిధులు వాసాల రవీందర్, దొడ్ల సందీప్, రాంప్రసాద్, స్వరూప,మా రాల వనజ, మాటేటి అనిత, గౌరీ,సింధు, పాపని రమ, సుజాత, రమ్య,సంజన,వనిత, లక్ష్మీ ,తదిత రులు పాల్గొన్నారు.


**पंजाब नैशनल बैंक punjab national bank**

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
బ్రాంచ్ ఆఫీస్: అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ హైదరాబాద్
6-3-865, 1వ అంతస్తు, మై హోమ్ జూపల్లి అమీర్‌పేట్, హైదరాబాద్-500016
మొబైల్ నెం. 9538536789, ఇ-మెయిల్: cs4732@pnb.bank.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనల క్రింద చదవబడే విధంగా స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్/బ్యాంక్‌వారి అధీకృత అధికారిచే నిర్మాణాత్మకముగా/భౌతికముగా/లాంఛనప్రాయముగా స్వాధీనం చేసుకొని సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన పట్టికలో తెలిపిన విధంగా తేదిన ""ఎక్కడ ఎలా ఉందో అది అలా" "ఏది ఎలా ఉంటే అది అలా" మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే పద్ధతిపై విక్రయించబడును. సంబంధిత ఆస్తులపై దిగువ పట్టికలో తెలిపిన విధంగా రిజర్వు ధర మరియు బయానా నిర్ణయించబడినది.

**సెక్యూర్డ్ ఆస్తుల షెడ్యూల్**

| లాట్ నెం. | బ్రాంచ్ పేరు / ఖాతా పేరు / రుణగ్రహీత/హామీదార్లు/తనఖాదార్ల ఖాతా పేరు & చిరునామాలు | తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరణ /యజమాని పేరు (ఆస్తి(ల)/తనఖాదారులు) | ఎ) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది బి) 31.12.2025 తేది నాటికి బకాయి మొత్తం సి) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనతా తేది డి) స్వాధీనతా స్వభావం లాంఛన ప్రాయంగా/ భౌతికముగా/ నిర్మాణాత్మకముగా | ఎ) రిజర్వు ధర బి) బయానా సి) బిడ్డు పెంపుదల మొత్తం | ఇ-వేలం తేది / సమయం | సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | PNB రెజెన్సీ ప్లాజా, హైదరాబాద్ మెస్సర్స్ నిపున్ కన్‌స్ట్రక్షన్స్, 8-3-678/70, 1వ అంతస్తు, ప్రగతి నగర్ శ్రీ నగర్ కాలనీ ఎక్స్‌టెన్షన్, హైదరాబాద్-500045 శ్రీ కారంకి శ్రీనివాసు ఫ్లాట్ నెం. 402, శ్రీ నికేతన్ అపార్ట్‌మెంట్స్, శ్యామ్ కరణ్ రోడ్, అపోలో హాస్పిటల్ వెనుక వైపు, అమీర్‌పేట్, హైదరాబాద్-500016 | ఆస్తి షెడ్యూల్ :హైదరాబాద్, బల్కంపేట వద్ద మున్సిపల్ నెం. 7-1-229 ఆవరణములో 107 చ.గ.లు లేదా 89.42 చ.మీ.ల విస్తీర్ణములో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారు, దక్షిణం: 15'-0" లేన్, తూర్పు: ఇ.నెం. 7-1-229/2, పడమర: పొరుగువారి గృహము. షెడ్యూల్ జి-1: ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బల్కంపేట వద్ద మున్సిపల్ నెం. 7-1-229 ఆవరణములో మొత్తం 107 చ.గ.లకు గాను 13.37 చ.గ.ల విస్తీర్ణము గల అవిభాజ్యవాటాతో పాటు 450 చ.అ.ల విస్తీర్ణము (కామన్ ఏరియాలు కలుపుకొని) గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జి-1 యావదాస్తి. సరిహద్దులు: ఫ్లాట్ జి-1 సరిహద్దులు: ఉత్తరం: స్టేయిర్ కేస్ & ఫ్లాట్ నెం. జి-2, దక్షిణం: 15'-0" లేన్, తూర్పు: ఇ.నెం. 7-1-229/2, పడమర: పొరుగువారి గృహము. ఎస్ఆర్‌ఓ ఎస్ఆర్‌నగర్ వద్ద డాక్యుమెంట్ నెం. 729/2010, తేది: 19.04.2010 ప్రకారం రిజిస్టర్ చేయబడినది మరియు కె. శ్రీనివాసు తండ్రి లేట్ కె. సత్యనారాయణ పేరున ఉన్నది. షెడ్యూల్ జి-2: ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బల్కంపేట వద్ద మున్సిపల్ నెం. 7-1-229 ఆవరణములో మొత్తం 107 చ.గ.లకు గాను 13.37 చ.గ.ల విస్తీర్ణము గల అవిభాజ్యవాటాతో పాటు 450 చ.అ.ల విస్తీర్ణము (కామన్ ఏరియాలు కలుపుకొని) గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జి-2 యావదాస్తి. సరిహద్దులు: ఫ్లాట్ జి-2 సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి గృహము, దక్షిణం: స్టెయిర్‌కేస్ & ఫ్లాట్ నెం. జి-1, తూర్పు: ఇ.నెం. 7-1-229/2, పడమర: పొరుగువారి గృహము. ఎస్ఆర్‌ఓ ఎస్ఆర్‌నగర్ వద్ద డాక్యుమెంట్ నెం. 729/2010, తేది: 19.04.2010 ప్రకారం రిజిస్టర్ చేయబడినది మరియు కె. శ్రీనివాసు తండ్రి లేట్ కె. సత్యనారాయణ పేరున ఉన్నది. | ఎ) 02.02.2022 బి) రూ. 2,88,84,042.39 + భవిష్య వడ్డీ మరియు ఖర్చులు, తేది: 01.12.2025 నుంచి ఏవైనా మొత్తాలు చెల్లిస్తే వాటిని మినహాయించబడును సి) 10.05.2022 డి) లాంఛనప్రాయంగా స్వాధీనతా | A) Rs.31,90,000/- B) Rs.3,19,000/- C) Rs.50,000/- | 06.02.2026 ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు | భవన నిర్మాణముకు సంబంధించి మా వద్ద ఆమోదం లేదు కావున బిడ్డర్లు వారి బిడ్డు ఆఫరు చేయుటకు పూర్వమే గమనించగలరు |
| 2 | PNB రెజెన్సీ ప్లాజా, హైదరాబాద్ మెస్సర్స్ నిపున్ కన్‌స్ట్రక్షన్స్, 8-3-678/70, 1వ అంతస్తు, ప్రగతి నగర్ శ్రీ నగర్ కాలనీ ఎక్స్‌టెన్షన్, హైదరాబాద్-500045 శ్రీ కారంకి శ్రీనివాసు ఫ్లాట్ నెం. 402, శ్రీ నికేతన్ అపార్ట్‌మెంట్స్, శ్యామ్ కరణ్ రోడ్, అపోలో హాస్పిటల్ వెనుక వైపు, అమీర్‌పేట్, హైదరాబాద్-500016 | ఆస్తి షెడ్యూల్ : హైదరాబాద్, బల్కంపేట వద్ద మున్సిపల్ నెం. 7-1-229 ఆవరణములో 107 చ.గ.లు లేదా 89.42 చ.మీ.ల విస్తీర్ణములో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారు, దక్షిణం: 15'-0" లేన్, తూర్పు: ఇ.నెం. 7-1-229/2, పడమర: పొరుగువారి గృహము. షెడ్యూల్-201 : ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బల్కంపేట వద్ద మున్సిపల్ నెం. 7-1-229 ఆవరణములో మొత్తం 107 చ.గ.లకు గాను 13.37 చ.గ.ల విస్తీర్ణము గల అవిభాజ్యవాటాతో పాటు 450 చ.అ.ల విస్తీర్ణము (కామన్ ఏరియాలు కలుపుకొని) 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 201 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: స్టేయిర్ కేస్ & ఫ్లాట్ నెం. 202, దక్షిణం: ఖాళీ ప్రదేశము, తూర్పు: ఖాళీ ప్రదేశము, పడమర: ఖాళీ ప్రదేశము. ఎస్ఆర్‌ఓ ఎస్ఆర్‌నగర్ వద్ద డాక్యుమెంట్ నెం. 730/2010, తేది: 19.04.2010 ప్రకారం రిజిస్టర్ చేయబడినది మరియు కె. శ్రీనివాసు తండ్రి లేట్ కె. సత్యనారాయణ పేరున ఉన్నది. షెడ్యూల్ -202 : ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బల్కంపేట వద్ద మున్సిపల్ నెం. 7-1-229 ఆవరణములో మొత్తం 107 చ.గ.లకు గాను 13.37 చ.గ.ల విస్తీర్ణము గల అవిభాజ్యవాటాతో పాటు 450 చ.అ.ల విస్తీర్ణము (కామన్ ఏరియాలు కలుపుకొని) 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 202 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశము, దక్షిణం: స్టేయిర్ కేస్ & ఫ్లాట్ నెం. 201, తూర్పు: ఖాళీ ప్రదేశము, పడమర: ఖాళీ ప్రదేశము. ఎస్ఆర్‌ఓ ఎస్ఆర్‌నగర్ వద్ద డాక్యుమెంట్ నెం. 730/2010, తేది: 19.04.2010 ప్రకారం రిజిస్టర్ చేయబడినది మరియు కె. శ్రీనివాసు తండ్రి లేట్ కె. సత్యనారాయణ పేరున ఉన్నది. | ఎ) 02.02.2022 బి) రూ. 2,88,84,042.39 + భవిష్య వడ్డీ మరియు ఖర్చులు, తేది: 01.12.2025 నుంచి ఏవైనా మొత్తాలు చెల్లిస్తే వాటిని మినహాయించబడును సి) 10.05.2022 డి) లాంఛనప్రాయంగా స్వాధీనతా | A) Rs.31,90,000/- B) Rs.3,19,000/- C) Rs.50,000/- | 06.02.2026 ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు | భవన నిర్మాణముకు సంబంధించి మా వద్ద ఆమోదం లేదు కావున బిడ్డర్లు వారి బిడ్డు ఆఫరు చేయుటకు పూర్వమే గమనించగలరు |
| 3 | PNB రెజెన్సీ ప్లాజా, హైదరాబాద్ మెస్సర్స్ నిపున్ కన్‌స్ట్రక్షన్స్, 8-3-678/70, 1వ అంతస్తు, ప్రగతి నగర్ శ్రీ నగర్ కాలనీ ఎక్స్‌టెన్షన్, హైదరాబాద్-500045 శ్రీ కె ఆర్ లింగమయ్య గౌడ్, డి నెం. 7-1-565, స్ట్రీట్ నం. 1 ఓల్డ్ పోలీస్ స్టేషన్ దగ్గర, అమీర్‌పేట్, హైదరాబాద్-500016 | శ్రీ కె ఆర్ లింగమయ్య గౌడ్ తండ్రి శ్రీ కె రామయ్య కు చెందిన అమీర్‌పేట, హైదరాబాద్ లోగల 87.10 చ.మీ.లకు సమానమైన 104.19 చ.గ.లు ఒపెన్ టెర్రాస్‌లో 60% వాటాతో కలిపి 120.87 చ.మీ.లకు సమానమైన 144.56 చ.గ.ల. మొత్తం భూమి విస్తీర్ణంలో 62.52 చ.గ.లు లేదా 52.26 చ.మీ.ల. విస్తీర్ణం సర్వే నం. 136 & 138 లలో మున్సిపల్ నం. 7-1-565 (పూర్తి గ్రౌండ్ ఫ్లోర్ కలిగినది) ఇల్లు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: వెంకటేశంకు చెందిన పొరుగువారి ఇం.నం. 7-1-569, తూర్పు: టెంపుల్ మరియు మహేందర్‌కు చెందిన పొరుగు వారి ఇం.నం. 7-1-567, పడమర: కె కృష్ణ స్వామి గౌడ్ కి చెందిన ఇం.నం. 7-1-565 భాగము మరియు తరువాత పొరుగు వారి ఇం.నం. 7-1-564. | ఎ) 02.02.2022 బి) రూ. 2,88,84,042.39 + భవిష్య వడ్డీ మరియు ఖర్చులు, తేది: 01.12.2025 నుంచి ఏవైనా మొత్తాలు చెల్లిస్తే వాటిని మినహాయించబడును సి) 10.05.2022 డి) లాంఛనప్రాయంగా స్వాధీనతా | A) Rs.45,90,000/- B) Rs.4,59,000/- C) Rs.50,000/- | 06.02.2026 ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు | భవన నిర్మాణముకు సంబంధించి మా వద్ద ఆమోదం లేదు కావున బిడ్డర్లు వారి బిడ్డు ఆఫరు చేయుటకు పూర్వమే గమనించగలరు |
| 4 | PNB సనత్‌నగర్, (068700) శ్రీమతి చెన్నమనేని పద్మజ భర్త సిహెచ్ శ్రీధర్ రావు, 1-4-881/4/3, ఎస్‌బిహెచ్ కాలనీ, న్యూ బాకారం దేవి చౌక్, గాంధీనగర్, హైదరాబాద్-500080 | శ్రీమతి చెన్నమనేని పద్మజ భర్త సిహెచ్ శ్రీధర్ రావు పేరున ఉండి తెలంగాణ, హైదరాబాద్, కవాడిగూడ, పి& టి కాలనీ వద్ద గల ఫ్లాట్ నెం. 43లో నెం. 1-3-183/40/21/43 (పాత నెం. 1-3-183/40/43) పిటిఐఎన్ నెం. 1090100979 గల ఆవరణలో సుషిత రెసిడెన్సీగా పిలువబడే కాంప్లెక్స్‌లో 360 చ.గ.లలో 65 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 1700 చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియా కలిగియుండి (కామన్ ఏరియాలు, బాల్కనీలు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 1 కార్ పార్కింగ్ స్థలం 150 చ.అ.లుతో పాటు) మొత్తం మొదటి అంతస్తు గల ఆస్తి యావత్తు. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: 7'9- వెడల్పు కారిడార్, లిఫ్ట్, స్టెయిర్‌కేస్, దక్షిణం: ఖాళీ ప్రదేశము, తూర్పు: ఖాళీ ప్రదేశము, పడమర: ఖాళీ ప్రదేశము. | ఎ) 30.05.2025 బి) రూ. 69,23,371.92 + భవిష్య వడ్డీ మరియు ఖర్చులు, తేది: 01.12.2025 నుంచి ఏవైనా మొత్తాలు చెల్లిస్తే వాటిని మినహాయించబడును సి) 03.09.2025 డి) లాంఛనప్రాయంగా స్వాధీనతా | A) Rs.1,06,21,000/- B) Rs.10,62,100/- C) Rs.50,000/- | 06.02.2026 ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు | అధీకృత అధికారికి తెలిసినంతవరకూ ఎటువంటి తాకట్టు రుణభారములు లేవు. బిడ్డర్లు బిడ్డింగ్‌కి పూర్వమే క్షుణ్ణముగా విచారించి కొనవలెను. |

**షరతులు మరియు నిబంధనలు:** సదరు అమ్మకం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో నిర్దేశించిన నియమ నిబంధనలకు & తదుపరి దిగువ నిబంధనలకు లోబడియుండును.
1) ఆస్తులు "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలానే" "ఉన్నది ఉన్నట్లుగా" "ఏది ఎలా ఉందో అది అలా" ప్రాతిపదికన విక్రయించబడును.
2) పైన తెలిపిన షెడ్యూల్‌లో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారి సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పిదము, అసంబద్ధత లేదా వదిలివేసిన వాటికి జవాబుదారి కాదు.
3) అమ్మకం వెబ్‌సైట్: https://baanknet.com వద్ద ఏర్పాటు చేయబడిన ఇ-వేలం ప్లాట్ ఫారం ద్వారా ఉ॥ 11.00 గం॥లకు దిగువ సంతకందారుచే నిర్వహించబడును.
4) అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు https://baanknet.com & www.pnb.bank.in ను రిఫర్ చేయగలరు.

తేది: 13.01.2026 ప్రదేశము: హైదరాబాద్ | SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 8(6) క్రింద చట్టబద్ధ అమ్మకం ప్రకటన | సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్


# సీఎం బహిరంగ సభకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక శాఖ**
**మంత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**





**నిర్మల్ ప్రతినిధి, జనవరి14 (నినాదం):** నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మిని స్టేడియంలో ఈ నెల 16వ తేదీన నిర్వహించ నున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి బహిరంగ సభకు అవసరమైన ఏర్పాట్లను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి (జిల్లా ఇన్‌చార్జి మంత్రి) జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ముఖ్య మంత్రి జిల్లాపర్యటన నేపథ్యంలో బుధవారం ఎన్టీఆర్ మిని స్టేడియంలో చేపట్టిన ఏర్పాట్లను మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికా రులు చేపట్టిన ఏర్పాట్ల వివరాలను కలెక్టర్ మంత్రికి వివరిం చారు. సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అంతకుముందు, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిం చేందుకు పట్టణానికి చేరుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిలకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అటవీ శాఖ అతిథి గృహంలో పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మంత్రికి, ప్రభుత్వ సలహాదారుకు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ సాయికిరణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెస్సార్ టీఎస్ఆర్ జయంతి వేడుకలు

**శివాలయంలో మహా అన్నదానం**
**తుమ్మేటి కి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**





**జమ్మికుంట, జనవరి 14 (నినాదం) :** దివంగత కాంగ్రెస్ నేతలు ఏం సత్యనారాయణ రావు మాజీ మంత్రి తుమ్మేటి సమ్మి రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కుల జయంతి వేడుకలను స్థానిక కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెస్సార్ టి ఎస్ ఆర్ జయంతి సందర్భంగా పట్టణంలోని శివాలయంలో మాజీ వార్డు సభ్యులు దిడ్డి రాము ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని గాంధీ చౌరస్తాలో టి ఎస్ ఆర్ ఎమ్ ఎస్ ఆర్ జయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పార్టీ కోసం పనిచేసిన మాజీమంత్రి ఎం సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జమ్మికుంట మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. పార్టీకి వారు చేసిన సేవలు వెల కట్టలేనివని వారి మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. తుమ్మిటి సమ్మిరెడ్డి మృతి చెంది సంవత్సరం గడిచిపోయిందని ఆయన లేని బాధ ఎవరు తీర్చలేనిదని అన్నారు. ఆయన పుట్టినరోజును గుర్తు చేసుకుంటూ ఆయన అభిమానులు శివాలయంలో అన్నదానం చేయడం పేదలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూజారి రేణుక శివకుమార్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, సాయిని రవి మాజీ మార్కెట్ డైరెక్టర్ సలీం ఎగ్గని శ్రీనివాస్ మహమ్మద్ సజ్జు మైస మహేందర్ చిన్నింటి నాగేంద్ర డాన్ రమేష్ పిడుగు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ముసుగులో 'హనీ ట్రాప్.. దంపతుల అరెస్ట్

**వంద మందికి పైగా బాధితులు, వీడియోలతో బ్లాక్ మెయిల్ చేస్తున్న భార్యాభర్తల బాగోతం బట్టబయలు**
**నిరంజన్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్**



**కరీంనగర్, జనవరి 14(నినాదం) :** సోషల్ మీడియా వేదికగా అమాయకులను, వ్యాపారవేత్తలను ఆకర్షించి, వారితో ఏకాంతంగా గడిపిన దృశ్యాలను రికార్డు చేసి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న కిలాడీ దంపతులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఏసీపీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలు గాలింపు చేపట్టాయి. ఈ రోజు ఉదయం 8 గంటల సమయంలో టేస్టీ దాబా వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వారి నుండి నేరానికి ఉపయోగించిన కారు,నగ్న వీడియోలు ఉన్న మొబైల్ ఫోన్లు,బాధితుడి నుండి తీసుకున్న చెక్ లను స్వాధీనం చేసుకున్నారు.మంచిర్యాల జిల్లాకు చెందిన దంపతులు గత కొంతకాలంగా కరీంనగర్ రూరల్ పరిధిలోని ఆరేపల్లి 'శ్రీ సాయి నివాస' అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారు. భార్య తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఆకర్షణీయమైన ఫోటోలు పెడుతూ యువకులను, వ్యాపారస్తులను ప్రలోభపెట్టేది. ఆమెను సంప్రదించిన వారితో డబ్బులు మాట్లాడుకుని తన నివాసానికి పిలిపించుకునేది. వారు ఏకాంతంగా ఉన్న సమయంలో, భర్త రహస్యంగా మొబైల్ ఫోన్లలో నగ్న వీడియోలను చిత్రీకరించేవాడు.లక్షల్లో వసూళ్లు, విలాసవంతమైన జీవితం.ఈ వీడియోలను చూపిస్తూ బాధితులను భయపెట్టి సదరు దంపతులు భారీగా డబ్బులు వసూలు చేసేవారు. ఈ అక్రమ సంపాదనతో వారు అపార్ట్మెంట్ ఈఎంఐలు కట్టడమే కాకుండా, టాటా కారును కొనుగోలు చేశారు. తమ ఇంట్లో ఖరీదైన సోఫా సెట్లు, ఏసీలు ఏర్పాటు చేసుకుని విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఇప్పటివరకు సుమారు 100 మందిని వీరు ట్రాప్ చేసినట్లు సమాచారం. కరీంనగర్ కు చెందిన ఒక వ్యక్తి గత ఏడాది కాలంగా వీరి వద్దకు వెళ్తున్నాడు. అతని వద్ద నుండి ఇప్పటికే సుమారు 14 లక్షల రూపాయలను వసూలు చేసిన దంపతులు, అదనంగా మరో 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, లేదంటే వీడియోలు వైరల్ చేసి చంపేస్తామని బెదిరించారు. ప్రాణభయంతో సదరు బాధితుడు మంగళవారం రోజున కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది.నిందితులను విచారించగా వారు నేరాన్ని ఒప్పుకున్నారని, మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి 14 రోజుల రిమాండ్ కు తరలించా మని పోలీసులు తెలిపారు. 24 గంటల్లోనే కేసును ఛేదించిన సిబ్బందిని ఏసీపీ విజయ్ కుమార్ అభినందించారు.సోషల్ మీడియాలో పరిచయం లేని వ్యక్తుల ట్రాప్ లో పడకూడదని, ఎవరైనా ఇలాంటి వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని అధికారులు కోరారు.

# సనాతన దర్మం - మన జీవన మార్గం

**ప్రజలను ఆకట్టుకున్న సంక్రాంతి ముగ్గు.. సామాజిక కార్యకర్త పబ్బతి నీతా రెడ్డి**



**సుల్తానాబాద్, జనవరి 14(నినాదం):** సనాతన ధర్మం మానవ జీవన మార్గం అనే సం క్రాంతి ముగ్గు ప్రజలను ఆకట్టుకుంది.సుల్తానా బాద్ మున్సిపల్ కేంద్రానికి చెందిన గాంధీనగర్ నివాసి సామాజిక కార్యకర్త పబ్బతి నీతా రెడ్డి ప్రతి సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముగ్గు ద్వారా ప్రజలకు మంచి సందేశాన్ని అందిస్తున్నా రు.ఈ సందర్భంగా నీత రెడ్డిమాట్లాడుతూ, ముగ్గు లో నేను సనాతన ధర్మం యొక్క సంపూర్ణ భావా న్ని చూపించాలనుకున్నానని చెప్పారు.అలాగే మ ధ్యలో ఉన్న ధ్యానం చేస్తున్న వ్యక్తి మన అంత ర్ముఖ ప్రయాణాన్ని, ఆత్మశాంతిని, మనస్సును ఏ కాగ్రం చేసి పరమాత్మతో అనుసంధానం చేస్తుంద ని అన్నారు.స్వస్తిక్ శుభం, మంగళం,సమతుల్యత కు ప్రతీక గామన జీవితం ధర్మ మార్గంలో సాగాల ని ఇది సూచిస్తుందని,గుడి (దేవాలయం)దేవుడు కేవలం ఆలయంలోనే కాదు,మన హృదయంలో కూడా ఉన్నాడన్న భావాన్ని తెలియజేస్తుందని పే ర్కొన్నారు.తామర పువ్వుమురికిలో పుట్టినా కలు షితం కాకుండా వికసిస్తుందని,అలాగే మనం కూ డా ప్రపంచంలో ఉండిఆసక్తులు, ఆవేశాల నుంచి దూరంగాపవిత్రంగా, ధర్మబద్ధంగా జీవించాలన్న సందేశాన్ని ఈ ముగ్గు ద్వారా ధ్యానం, భక్తి, పవి త్రత, ధర్మంఅన్నీ కలిస్తే శాంతియుతమైన జీవితం సాధ్యమవుతుందని అని తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా





**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 14 (నినాదం) :** వనపర్తి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వనపర్తి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆయన కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.ఎంతో ప్రాశస్త్యం గల ఈ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన చెప్పారు. ప్రస్తుతం 1 కోటి రూపాయల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మరో నాలుగు, ఐదు కోట్లు అయినా ఖర్చు చేసి ఆలయాన్ని పూర్తిస్థాయిల అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త అయ్యలూరి రఘునాథచార్యులు, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అరెస్టులు ప్రజాస్వామ్యానికి ముప్పు

**టియుడబ్ల్యూ జె నేత కూతురు రాజిరెడ్డి**



**సిద్దిపేట జనవరి 14,(నినాదం):** వార్త ప్రసారం చేసిన కారణంతో చీఎం జర్నలిస్టులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని TUWJ (IJU) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు రాజిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది భావప్రకటన స్వేచ్ఛ, మీడియా స్వాతంత్ర్యంపై జరిగిన ప్రత్యక్ష దాడిగా పేర్కొన్నారు. NTVýË ప్రసారమైన ఒక వార్తకు బాధ్యులంటూ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, సీనియర్ జర్నలిస్టులు పరిపూర్ణాచారి, సుధీర్‌తో పాటు మహిళా జర్నలిస్టును అక్రమంగా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజా స్వామిక చర్యగా పేర్కొన్నారు. ఎన్నికల ముందు హక్కుల పరిరక్షణ, స్వేచ్ఛకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ హామీలను విస్మరించడం తగదన్నారు. జర్నలిస్టులను క్రిమినల్స్‌లా అరెస్ట్ చేయడం పోలీసు దౌర్జన్యానికి నిదర్శనమన్నారు.

## కొత్తకొండలో పోటెత్తిన భక్తజనం

**శాశ్వత నిర్మాణాలతో తగ్గిన జాతర స్థలం**



**భీమదేవరపల్లి జనవరి 14 (నినాదం) :** ప్రతి సంవత్సరం ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా జరిగే వీరభద్రస్వామి బ్రహ్మోత్స వాలు, జాతరలో బుధవారం భోగి సందర్భంగా కోర మీసాల స్వామి కొత్తకొండ వీరన్న దర్శించుకునేందుకు భక్తజనం బారులు తీరారు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా, ఆలయ సిబ్బంది తగు ఏర్పాటు చేశారు. శాశ్వత నిర్మాణాలతో తగ్గిన జాతర స్థలం జాతర నిర్వహించే స్థలం ప్రతి సంవత్సరం తగ్గుతూ వస్తుంది. ఈ స్థలం లో శాశ్వత నిర్మాణాల వల్ల ప్రతి సంవత్సరం తగ్గుతూ వస్తుంది, గత ఐదు సంవత్సరాల ఇద్దరు పోలీస్తే ఇప్పుడు జాతర నిర్వహణ స్థలం తగ్గి సుదూర ప్రాంతాల నుండి వస్తున్న భక్తజనానికి ట్రాక్టర్లు , బండ్లు ఇతర వాహనాలతో వస్తున్న వారికి చేదు తినడానికి కూడా సరైన స్థలం లేదని జాతరగా వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సిద్దిపేట ప్రజలకు మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు**



**సిద్దిపేట జనవరి 14(నినాదం) :** :సిద్దిపేట జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని.. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు.. ప్రజలందరు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని పసిడి పంటలతో పరిడ విల్లాలన్నారు.ఈ భోగి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలి అని, కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అని భగవంతున్నీ కోరుకున్నారు.. ప్రజలందరికి శుభం చేకూరాలని , ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు..సంక్రాంతి సందర్భంగా ఎగరవేసే పతంగుల పట్ల చిన్నారుల పై తల్లి తండ్రులు దృష్టి పెట్టాలని, తగు జాగ్రత్తలు తీసువాలని హరీష్ రావు సూచించారు.

## రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వపాలన

### రైతు సోదరులకు మంత్రి తుమ్మల భోగి పండుగ శుభాకాంక్షలు



**ఖమ్మం, జనవరి 14(నినాదం):** రైతు సోదరులు అందరూ చక్కని పాడి పంటలతో భోగి భాగ్యాలతో రైతుల ఇళ్లలో సంతోషాలు గా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భోగి పండుగను పురస్కరించుకుని పలువురు మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ రాష్ట్రంలో సీఎం రేవంత్ పాలన సాగుతుందని అన్నారు.భోగి సంక్రాంతి కనుమ పండుగ పర్వదినాలతో ఈ మూడు రోజులు పల్లెలు కళకళలాడాలి అని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాల్లో పాడి పంటలు పశు సంపదతో రైతులు సంతోషంగా ఉండాలని అన్నారు. ఆధునిక టెక్నాలజీతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు రైతులకు వరంగా మారాలని మంత్రి తుమ్మల అన్నారు.

## రామదాసు జయంతి ఉత్సవాలకు రండి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆహ్వానం



**పాలేరు, జనవరి 14( నినాదం):** ఈ నెల 23 నుంచి జరగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు రావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను నిర్వహాకులు అహ్వానించారు. బుధవారం హైద్రాబాద్ నుంచి మధిర వెళ్తున్న భట్టి మండలం లోని పైనంపల్లి టోల్ గేట్ వద్ద స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ప్రతినిధులు కలిసి అహ్వాన పత్రిక ను అందించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. ఉత్సవాల ఏర్పాట్లు, జరిగే కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ పి -బచ్చలకూరి నాగరాజు, కొమ్మినేని రమేష్ బాబు జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెరిపోతుల బాబి, విద్యుత్ కళాపీఠం. ప్రతినిధులు సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జేసీఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు







**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 14 (నినాదం) :** జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ (జేసీఐ)ఇందూర్ ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ నగరంలోని ఇంద్రాపూర్ కాలనీలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కాలనీకి చెందిన పిల్లలకు గాలిపటాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేసీఐ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు జైపాల్ కాలె,తిరునగరి తేజస్వి, జోన్ ఆఫీసర్ జిల్కర్ నయన్,ప్రోగ్రామ్ చైర్మెన్ కోడూరు శ్రీనివాస్,జేఏసి అలుమ్ని క్లబ్ రీజియన్ చైర్మెన్ జిల్ కర్ లావణ్య,పూర్వాధ్యక్షులు చింతల గంగాదాస్, తిరునగరి శ్రీహరి,జేసీఐ ప్రతినిధులు నిపుణ్,సునీత, వెన్నెల, మృణాళిని, అక్షిత, బి.నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 18న సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ
### సీఎం పర్యటన ఏర్పాట్లను
### పరిశీలించిన జిల్లా సిపి సునీల్ దత్





**ఖమ్మం ప్రతినిధి, జనవరి14(నినాదం):** జనవరి 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన ఉన్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.జిల్లా ఇంచార్జి కలెక్టర్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి పరిధిలో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, ఇతర కార్యక్రమాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నర్సింగ్ కళాశాల ప్రక్కన హెలీ ప్యాడ్ ను డిజిసిఏ స్టాండర్డ్ ప్రకారం ఏర్పాటు చేయాలని, అక్కడ ఫైర్ వాహనం సిద్ధంగా ఉంచాలని అన్నారు. సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. వైద్యులతో కూడిన బృందాన్ని ప్రోటోకాల్ ప్రకారం 108 వాహనంతో సహా ముఖ్యమంత్రి కాన్వాయ్ లో ఉంచే విధంగా సిద్ధం చేయాలని అన్నారు.ముఖ్యమంత్రి కాన్వాయ్ కోసం మంచి వాహనాలను ఎంపిక చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లాలో చేస్తున్న కార్యక్రమ వివరాలను శాఖల వారీగా అందించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ వెంట ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మీదకి వెళ్తున్నారంటే హెల్మెట్ తప్పనిసరి





### రోడ్డు భద్రత వారోత్సవాల్లో డిఎస్పి

**మణుగూరు, జనవరి 14 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాలు బుధవారం మణుగూరు ఆర్టీసీ డిపోలో జరిగాయి. ఈ సందర్భంగా డిఎస్పి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ...... ప్రతి ఒక్క మనిషి రోడ్డుమీదికి వెళ్తున్నావు అంటే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. కార్ అయితే సీట్ బెల్టు ధరించాలని, అలాగే ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ఏదో పనిమీద ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లి వ్యక్తులు ఎక్కడో ఒక దగ్గర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటం, లేక మరణించడం జరుగుతుందని అని పేర్కొన్నారు. వాహనాలు నడిపే వ్యక్తులు రోడ్డు మీద నడిచే వ్యక్తుల బాధ్యత కూడా వీరిదే అని భావించాలని ఆయన సూచించారు. ఏ తప్పు చేయకుండా రోడ్డు ప్రమాదంలో నిర్లక్ష్యంగా డ్రైవర్ చేసే తప్పిదం వల్ల మరణిస్తే ఆ కుటుంబం మొత్తం తీవ్రంగా నష్టపోతుందని ఆయన పేర్కొన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ మెలకువతో ఉంటూ రోడ్డు నిబంధనలు పాటిస్తూ భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అజాగ్రత్త వలన జరిగే రోడ్డు ప్రమాదంలో సంవత్సరానికి కొన్ని వందల మంది చనిపోవడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆటోడ్రైవర్లు గాని ఆర్టీసీ డ్రైవర్లు గాని మద్యం సేవించి వాహనాలు నడపడం, మత్తు పదార్థాలు సేవించి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల పెద్ద ఎత్తులో నష్టాలు జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపే డ్రైవర్లు ఎవరైనా సరే పట్టుపడితే కేసులు పెట్టి జైలుకు పంపించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అలాగే రోడ్లపై ఆటోలు ఆర్టీసీ బస్సులు ద్విచక్ర వాహనాలు ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తూ ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలుపుదల చేయడంతో మనుషులకు గాని వాహనాలు గాని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి మెలుకువతో అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతూ సురక్షిత ప్రయాణానికి నాంది పలుకుతామని ఆర్టీసీ సిబ్బంది ఆటో డ్రైవర్లతో డిఎస్పి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగబాబు ఎస్ఐలు ఆర్టీసీ సిబ్బంది ఆటో సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో..
## సంక్రాంతి ముగ్గుల పోటీలు



**అశ్వాపురం, జనవరి 14: (నినాదం):** మండల పరిధిలోని జగ్గారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, జగ్గారం సర్పంచ్ సున్నం తిరుపతమ్మ.పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడమే కాకుండా మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయని అన్నారు. ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతకు ప్రతీకగా నిలుస్తాయని సర్పంచ్ తిరుపతమ్మ పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో దీప్తి మొదటి బహుమతి, కావ్య రెండవ బహుమతి, యమున మూడవ బహుమతి సాధించారు. విజేతలకు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు సంక్రాంతి పండుగ కానుకలు అందజేసి హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గారం ఉప సర్పంచ్ లంకెల రమేష్, గ్రోమోర్ ఏరియా మేనేజర్ బాలకృష్ణ, స్టోర్ మేనేజర్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ సంపత్, సున్నం రాంబాబు, కంసాని సత్యనారాయణ, చీమల వీరభద్రం, జగ్గారం వార్డు సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## దొంగతనానికి పాల్పడిన ముఠా అరెస్ట్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 14 (నినాదం) :** బియ్యం దందా చేద్దామని నమ్మించి ఓ వ్యక్తి ని దావత్ చేసుకుందామని బీర్ లో మత్తు గోళీలు కలిపి నగలు దోచుకున్న ముఠాను అరెస్టు చేసినట్లు 4వ టౌన్ ఎస్ హెచ్ ఓ సతీష్ కుమార్, ఎస్. ఐ ఉదయ్ కుమార్, ఎస్సై సందీప్ కుమార్ లు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడకు చెందిన బాతం ప్రసాద్, హైదరాబాద్ కు చెందిన నర్సింగ్,రుద్ర యాదవ్ లు నిజామాబాద్ కు చెందిన శ్రీనివాస్ లకు రోడ్ పైన టీ స్టాల్ వద్ద పరిచయం ఏర్పడింది.. రైస్ వ్యాపారం గురించి మాయ మాటలు చెప్పి లింక్ కలిపారు.. తాము ఆంధ్ర నుంచి బియ్యం సరఫరా చేస్తామని స్థానికంగా డీలర్ షిప్ తీసుకోవాలని నమ్మించారు... ఈ సందర్భంగా దావత్ చేసుకుందామని వంశీ ఇంటర్నేషనల్ హెూటల్ లో తాగే బీరులో మత్తు గోళీలు కలిపి తాగిపించారు.. శ్రీనివాస్ స్పృహ తప్పడంతో అతని వద్ద నుండి రెండు బంగారు ఉంగరాలు,గోల్డ్ చైన్ కొంత నగదు దొంగిలించకపోయారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, లోతుగా దర్యాప్తు చేసి బాత ప్రసాదం, నర్సింగారావు, రుద్రా యాదవ్ ను పట్టుకొని విచారించగా వారు ఇట్టి కేసులో నేరం ఒప్పుకున్నందున వారి నుండి కొంత నగదును వారి యొక్క సెల్ ఫోన్లను స్వాదినపరచుకోన్నారు. తాము దొంగిలించినటువంటి సొమ్మును హైదరాబాద్ కు చెందిన శ్రీనివాస్ గుప్తా వద్ద తాకట్టు పెట్టినారని కూడా ఒప్పుకోవడం జరిగింది. గతంలో కూడా నేరస్తులు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ లలో పలు నేరాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. కావున ప్రజలందరికీ తెలియజేయడం అనేది ఏమనగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఏదైనా వ్యాపారం గురించి మాయమాటలు చెప్పి నమ్మించి వారు ఇచ్చేటువంటి డ్రింకులను తాగకుండా, తమ యొక్క సొమ్ము పోగొట్టుకోకుండా ఉండాలని ఫోర్త్ టౌన్ ఎస్ హెచ్ ఓ సతీష్ తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా పని చేసిన ఏఎస్ఐ రవీందర్, పోలీస్ కానిస్టేబుల్లు , శేకర్, రమేష్, నగేష్, సిబ్బందిని అబినందించారు.

# వర్ధిల్లు వెయ్యేళ్ళు..





### ఘనంగా అంకం పాపయ్య జన్మదిన వేడుకలు
### సేవా జీవితానికి చిరునామాగా ప్రయాణం
### రిటైర్డ్ అయినా సేవలకు విరామం లేని వ్యక్తిత్వం

**కొత్తగూడెం, జనవరి14(నినాదం):** రిటైర్డ్ అయినా సేవలకు విరామం లేదు... పదవులు వీడినా బాధ్యతలు వదలని వ్యక్తిత్వానికి నిదర్శనంగా తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు అంకం పాపయ్య జన్మదిన వేడుకలు చుంచుపల్లిలోని పెన్షనర్స్ భవన్లో ఆత్మీయత నిండిన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు కేవలం జన్మదినోత్సవంగా మాత్రమే కాకుండా, రిటైర్డ్ ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడికి సంఘం తరపున ఇచ్చిన గౌరవంగా నిలిచాయి. పెన్షనర్స్ కమిటీ సభ్యులు, సీనియర్ పెన్షనర్లు, సంఘ నాయకులు, ఆత్మీయులు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలతో అంకం పాపయ్యను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఉద్యోగ జీవితం ముగిసినా సమాజానికి సేవ చేయాలనే తపనతో అంకం పాపయ్య ముందుకు సాగుతున్నారని, పెన్షనర్స్ సమస్యలపై అండగా నిలుస్తూ అనేక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నారని కొనియాడారు. ప్రతి పెన్షనర్ సమస్యను తన స్వంత సమస్యగా భావిస్తూ పరిష్కారానికి కృషి చేయడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య, టి.ఎస్.జి.ఆర్.ఈ.ఏ జిల్లా అధ్యక్షులు వెస్లీ, సెక్రటరీ సాయిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.ఎస్.అనిల్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ బి.వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, కొత్తగూడెం ప్రెసిడెంట్ రామయ్య, జయకర్, శంకరన్న తదితరులు పాల్గొని అంకం పాపయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో పాల్గొన్న సభ్యులు అంకం పాపయ్య ఆయురారోగ్యాలతో, మరింత శక్తితో సంఘాన్ని ముందుకు నడిపిస్తూ, రిటైర్డ్ ఉద్యోగుల ఆశా దీపంగా కొనసాగాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకలు ఐక్యతకు, సేవాభావానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచాయి.

# తల్లిదండ్రుల జ్ఞాపకమే సేవా మార్గం






### సంగం శంభయ్య--తిరుపతమ్మ స్మృతికి
### పెన్షనర్స్ భవనానికి కుర్చీల బహూకరణ
### వారు నడిచిన జీవన విలువలే నేటి సేవకు అంకురార్పణ
### మా తల్లిదండ్రులు మాకు ఆస్తులు కాదు
### సేవ చేసే మనసు ఇచ్చారు
### సంగం వెంకటపుల్లయ్య

**కొత్తగూడెం, జనవరి14(నినాదం):** తల్లిదండ్రులు జీవితం అంతా నేర్పిన విలువలకు, ఇచ్చిన సంస్కారాలకు సేవే నిజమైన స్మారకమని నిరూపిస్తూ.. స్వర్గీయ సంగం శంభయ్య--తిరుపతమ్మ జ్ఞాపకార్థంగా పెన్షనర్స్ భవనానికి కుర్చీలను బహుమానంగా అందజేశారు. వాటిని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు అంకం పాపయ్యకు అందజేశారు. పెద్దల జీవిత అనుభవానికి గౌరవం చెల్లిస్తూ, వారి విశ్రాంతి క్షణాలకు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం హృదయాలను తాకింది. ఈ సేవా కార్యక్రమాన్ని వారి కుమారులు మల్లయ్య, లయన్. వెంకట పుల్లయ్య (ఎం.వి.ఐ, ఆర్టీఏ భద్రాచలం యూనిట్ కార్యాలయం) ఆధ్వర్యంలో నిర్వహించారు. తల్లిదండ్రులు తమ జీవితకాలంలో చూపిన మానవత్వం, సేవాభావమే తమకు మార్గదర్శకమని, వారి పేరును సమాజ సేవతో చిరస్థాయిగా నిలపాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా లయన్. వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. "మా తల్లిదండ్రులు మాకు ఆస్తులు కాదూ సేవ చేసే మనసు ఇచ్చారు. వారు నేర్పిన విలువలే ఈరోజు మమ్మల్ని ఈ సేవా మార్గంలో నడిపిస్తున్నాయి. పెన్షనర్స్ భవనం అనేది జీవితాంతం ప్రజలకు సేవ చేసిన పెద్దల గౌరవస్థలం. అలాంటి చోట చిన్న సహాయం చేయగలగడం మా కుటుంబానికి గర్వకారణం" అని భావోద్వేగంగా తెలిపారు. పెన్షనర్లు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందిస్తూ.. తమ జీవితాలకు గౌరవం చెల్లించిన ఈ సేవా కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, ఇలాంటి కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల జ్ఞాపకాలను కన్నీళ్లతో కాదు.. సేవతో నిలిపే కుటుంబాలే సమాజానికి వెలుగు దీపాలు అన్న సందేశాన్ని ఈ కార్యక్రమం బలంగా చాటిచెప్పింది. అనంతరం పెన్షనర్స్ కమిటీ సభ్యులు సంగం వెంకటపుల్లయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.జి.ఆర్.ఈ.ఏ జిల్లా అధ్యక్షులు వెస్లీ, సెక్రెటరీ సాయిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.ఎస్.అనిల్ కుమార్, ఫైనాన్స్ సెక్రెటరీ బి.వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, కొత్తగూడెం ప్రెసిడెంట్ రామయ్య, జయకర్, శంకరన్న తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 14 (నినాదం) :** నిజామాబాద్ లోని నాగారం 80 క్వార్టర్స్ లో జిల్లా ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. గెలుపొందిన యువతి, యువకులకు ఐద్వా జిల్లా కార్యదర్శి బి.సుజాత బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి యేడాది నాగారం 80 క్వార్టర్స్ లో ముగ్గుల పోటీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ యేడాది ముగ్గుల పోటీలో 25 మంది పాల్గొనగా మొదటి బహుమతి అంజలి, రెండవ బహుమతి మేఘనకు అందజేసినట్లు తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు. ఐద్వా ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ఇక్కడి మహిళలు ప్రతి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేఖ, అనిత, సోనీ, రాధా, విమల బాయి, భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదా
## రంగనాయక స్వామి కళ్యాణోత్సవం




**ఖమ్మం, జనవరి 14 (నినాదం):** స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గోదా రంగనాయక స్వామి కళ్యాణము అంగరంగ వైభవంగా వేద పండితుల వేదమంత్రో చ్ఛారణతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ అల్లిక అంజయ్య ప్రధాన కార్యదర్శి బెల్లి కొండలరావు కోశాధికారి పల్లపు సత్యం గౌరవాధ్యక్షులు బొల్లి కొమరయ్య మేకల వీరన్న ఉపాధ్యక్షులు ప్రచార కార్యదర్శి ఐతన బోయిన వెంకటేశ్వర్లు దాచేపల్లి సంతోష్ మరియు గోవింద మాల మాలధారణ స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో
## మున్సిపల్ కమిషనర్ సమావేశం



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 14 (నినాదం) :** మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల తో మునిసిపల్ కమిషనర్ దిలిప్ కుమార్ ఆధ్వర్యంలో పోలింగ్ స్టేషన్ల వివరాలు తెలియజేశారు. ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్ ల సంఖ్య 488కి పెంచినట్టు తెలిపారు. ప్రతి బూత్ లో 750 నుండి 770 వరకు ఓటర్లు ఉండేలా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే పోలింగ్ కేంద్రాల సంఖ్య పెరిగిందని తెలిపారు. సమావేశంలో వచ్చిన అభ్యంతరాలు పరిశీలించి, తుది నివేదికను నివేదిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ రవీంద్ర సాగర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం జీరో బిల్లుల పత్రాలు పంపిణీ



**అశ్వాపురం, జనవరి 14: (నినాదం):** అశ్వాపురం మండలం వెంకటాపురం గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకం కింద లబ్ధిదారులకు జీరో విద్యుత్ బిల్లుల రసీదులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మడకం మూలమ్మ లబ్ధిదారులకు రసీదులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గృహజ్యోతి పథకం ద్వారా పేద కుటుంబాలకు విద్యుత్ భారం తగ్గి ఆర్థిక ఊరట లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కారం సుజాత, తాటి శ్రీను, తాటి నరేష్, గుండె మంగమ్మ, మడకం శరత్ పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు సోయం కృష్ణమూర్తి, శెట్టిపల్లి నాగేశ్వరావు, మడకం వెంకటేశ్వర్లు, సున్నం అంజనేయులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు

## భోగిమంటలు వేసిన రాష్ట్రాల ప్రజలు.. భోగి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

**విజయవాడ, జనవరి 14 (నినాదం):**
తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు మొదలయ్యాయి. వేకువజామునే భోగిమంటలు వేసి ఆనందంగా పండగను ప్రారంభించారు. హైదరాబాద్ తదితర గ్రామాల్లో ఉదయమే భోగిమంటలు వేశారు. గేటెడ్ కమ్యూనిటీల్లో పెద్ద ఎత్తున భోగి జరుపుకున్నారు. ఏపీ వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మూడు రోజుల సంక్రాంతి పండుగలో తొలిరోజు భోగి సంబరాలు వైభవంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజామున ఇంటి ముంగిళ్లలో భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేసుకుంటూ ఆటపాటలతో రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా గడిపారు . సూర్య భగవానుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అని అంటారు. ఈ పండుగకు సరిగ్గా ఒక రోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు. అలాగే భోగి రోజు సాయంకాలం సమయంలో బొమ్మల కొలువును కూడా జరుపుతారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉత్సాహంగా భోగి సంబరాల్లో పాలుపంచుకున్నారు. విజయవాడలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వివాన్ గేటెడ్ కమ్యూనిటీలో అత్యంత వైభవోపేతంగా భోగి సంబరాలు నిర్వహించారు. అటు ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో భోగి సంబరాలు అంబరాన్నంటాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజక వర్గం నారావారిపల్లెలో భోగి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వగ్రామం సొంత ఇంటి వద్ద భోగి పండుగ నేపథ్యంలో టెంకాయ, అరటి ఆకులతో ప్రత్యేక తోరణాలతో అలంకరించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం పెదఅమిరంలో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నివాసం వద్ద భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సభాపతి భోగి మంటలు వెలిగించారు. ఏలూరు సమీపంలోని దుగ్గిరాలలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే. ఆపై భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. విశాఖపట్నంలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో మహా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భోగి మంటలు వేశారు. ఈ వేడుకల్లో పెద్దఎత్తున స్థానికులు పాల్గొన్నారు. ఈనెల 9 నుంచి 16 వరకు కాలేజీ గ్రౌండ్స్‌లో మహా సంక్రాంతి సంబరాలు జరుగనున్నాయి. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా సెట్టింగ్స్, సాంప్రదాయ బద్ధమైన నృత్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. నెల్లూరు జిల్లాలో పెద్దఎత్తున భోగి సంబరాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన భోగి సంబరాల్లో మంత్రి నారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజలతో కలిసి భోగి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. ప్రజలందరూ అష్టయిశ్వర్యాలతో తులతూగాలని మంత్రి ఆకాంక్షించారు. విజయవాడలో భోగి మంటలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. వాడ వాడలా తెల్లవారుజాము నుంచే ప్రజలు భోగి మంటలు వేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహించారు. ఎంపీ శాస్త్రోక్తంగా పూజలు చేసి భోగి మంటలు వెలిగించారు. ఈ వేడుకల్లో టీడీపీ నేతలు గద్దె అనురాధ, బొప్పన భవకుమార్ తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో జగన్ ఫొటోతో ముద్రించిన పాస్ పుస్తకాలను భోగి మంటల్లో వేశారు టీడీపీ నేతలు. గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలతో తెలుగు మహిళలు సందడి చేశారు. విజయవాడ గొల్లపూడిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. వేడుకలలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్, స్థానిక నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆస్తి పత్రాలపై గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఫొటోతో రూపొందించిన జీవో కాపీలను స్థానిక రైతులు, మంత్రి, ఎమ్మెల్యే కలిసి భోగి మంటలలో వేసి తగలబెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తోందన్నారు. వైసీపీ నాయకులకు రాష్ట్రంలో అభివృద్ధి కనిపించకపోవడం సిగ్గుచేటు అంటూ మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు హోంమంత్రి అనిత. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మంత్రి నివాసం వద్ద కుటుంబ సమేతంగా భోగి వేడుకలో అనిత పాల్గొన్నారు. భోగి పర్వదినం సందర్భంగా హోంమంత్రి నివాసం కోలాహలంగా మారింది. సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా భోగి వేడుకలు నిర్వహించారు. భోగి పండుగ వ్యవసాయ సంస్కృతికి ప్రతీకగా, రైతు జీవితంతో విడదీయరాని పండుగ అని అనిత అన్నారు. పాత కష్టాలను వదిలి.. కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ భోగి పండుగ రాష్ట్ర ప్రజలకు మంచి ఫలితాలు తీసుకురావాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ పాలన సాగిస్తున్నారని హోం మంత్రి పేర్కొన్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఆమె భోగి మంటలు వేసి సందడి చేశారు. అనంతరం గో పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో ఏర్పాటు చేసిన కేరళ డప్పులను మంత్రి అనిత కొద్దిసేపు వాయించి అందరిలో ఉత్సాహం నింపారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank ...the name you can BANK upon !
ఎఆర్ఎంబి, పిఎన్‌బి టవర్, గ్రౌండ్ ఫ్లోర్, నెం. 46-49, రాయపేట, చెన్నై-600014 సెల్: 9789922002, 9392387502, ఇమెయిల్: cs3612@pnb.co.in

**స్థిరాస్తి/ల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9 యొక్క నిబంధనల క్రింద, స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
**తేది: 06.02.2026న ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం కొరకు**
ఈ నోటీసు ద్వారా ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్/ బ్యాంక్‌వారి అధీకృత అధికారిచే నిర్మాణాత్మకముగా/భౌతికముగా/లాంఛనప్రాయముగా స్వాధీనం చేసుకొని సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన పట్టికలో తెలిపిన విధంగా తేదిన ""ఎక్కడ ఎలా ఉందో అది అలా" "ఏది ఎలా ఉంటే అది అలా" మరియు అక్కడ ఏది ఉంటే అలా పద్ధతిపై విక్రయించబడును. సంబంధిత ఆస్తులపై దిగువ పట్టికలో తెలిపిన విధంగా రిజర్వు ధర మరియు బయానా నిర్ణయించబడినది. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు: లేవు
**క్ర.సం.1:** బ్రాంచ్ మరియు ఖాతా పేరు, రుణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామాలు:
బిఓ: నంగంబాక్కం (ప్రస్తుతం ఎఆర్ఎంబి చెన్నైలో ఉంది) మెస్సర్స్ లక్ష్మీ ఆయిల్ ఇండస్ట్రీస్ ఖాతా నెం: 2543008700222852 & 254300ఐఎన్00000012 రుణగ్రహీత/తనఖాదారు: మెస్సర్స్ లక్ష్మీ ఆయిల్ ఇండస్ట్రీస్, నెం.ఎస్-8, రాచగున్నేరి, శ్రీకాళహస్తి మండలం, చిత్తూరు జిల్లా, ఏపీ-517507. మెస్సర్స్ లక్ష్మీ ఆయిల్ ఇండస్ట్రీస్, నెం.29, లోటస్ స్ట్రీట్, టీవీఎస్ నగర్, నార్త్ కొరటూరు, చెన్నై-600076. ఎం రజని, నెం.29, లోటస్ స్ట్రీట్, టీవీఎస్ నగర్, నార్త్ కొరటూరు, చెన్నై-600076. బి పద్మనాభం తండ్రి పేరు అంకి రెడ్డి, డి నెం 10-57, మారుతీ నగర్, తిరుపతి 20 తిరుపతి అర్బన్ మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-517507. టి. సురేంద్ర కుమార్ రెడ్డి, డి.నెం. .8-205/5, న్యూ బాలాజీ కాలనీ, ఎంఆర్ పల్లి, తిరుపతి, తిరుపతి అర్బన్ మండలం, చిత్తూరు జిల్లా, ఏపి-517507. మెస్సర్స్ జై సాయి బాబా పైరోలిసిస్ ఆయిల్ అండ్ డీజిల్ ఇండస్ట్రీస్, ప్రొప్రైటర్ వీ. రజనీ, నం.29, లోటస్ స్ట్రీట్, టివిఎస్ నగర్, నార్త్ కొరత్తూరు, చెన్నై -600076. బి పద్మనాభం తండ్రి అంకి రెడ్డి, 5-111/8, సానప్ప కాలనీ, సానప్ప కాలనీ, ఏపి-517507. టి సురేంద్ర కుమార్ రెడ్డి, నం.29, లోటస్ స్ట్రీట్, టివిఎస్ నగర్, నార్త్ కొరత్తూరు, చెన్నై-600076, మొబైల్ నం:9030133407.
**తనఖా పెట్టిన స్థిరాస్తుల వివరణ/యజమాని పేరు (ఆస్తి(ల) తనఖాదారు): మెస్సర్స్ లక్ష్మి ఆయిల్ ఇండస్ట్రీస్ యాజమాన్యంలోని ఆస్తి: ఆస్తి 1: ఐటం: 1:** ప్లాట్ నెం. ఎస్-8 భాగం, సర్వే నెం. 296/1, ఏపీఐఐసీ ఏరియా, రాచగునేరి, శ్రీకాళహస్తి మండలం, చిత్తూరు జిల్లా, ఏపీ-517644 వద్ద ఉన్న 24984.37 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 6918 చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణంతో ఉన్న భూమి మరియు పారిశ్రామిక భవనం. (అక్షాంశం-13.712840; రేఖాంశం-79.631351) భూమి మరియు భవనం విలువ: రూ.1,40,40,000/- **ఐటం:2:** జెన్ సెట్ మోడల్ జిపి-125 కెవిఎ సీరియల్ నెం. 2016/17-906; ఇంజిన్ నెం. జిహెచ్ఎక్స్ఎం426531; ఆల్టర్నేటర్ నెం. ఎన్163476105 (కొనుగోలు సంవత్సరం-2017, అశోక్ లేలాండ్ కంపెనీ ఇంజిన్, స్టామ్‌ఫోర్డ్ కంపెనీ ఆల్టర్నేటర్) రబ్బరు ఉత్పత్తుల వేస్ట్ టైర్ పైరోలిసిస్ ప్లాంట్ కోసం యంత్రాలు, నిల్వ ట్యాంకులు (కొనుగోలు సంవత్సరం-2016. రబ్బరు ఉత్పత్తుల కోసం యంత్రాలు, వేస్ట్ టైర్ పైరోలిసిస్ ప్లాంట్ మరియు అనుబంధ పరికరాలు: 2 నెం.లు, రూ. 16065000/- (కొనుగోలు సంవత్సరం-2016). **ప్లాంట్ మరియు యంత్రాల విలువ: రూ.39,69,500/- + వర్తించే జీఎస్టీ. ఆస్తి ఐడి 1: పియుఎన్‌బి36120416**

| రిజర్వు ధర: | ₹ 1,80,09,500/- | ఇఎండి: ₹ 18,00,950/- | బిడ్డు పెంపుదల మొత్తం: | ₹ 1,00,000/- |
|---|---|---|---|---|

**ఆస్తి 2: మెస్సర్స్ జై సాయి బాబా పైరోలిసిస్ ఆయిల్ & డీజిల్ ఇండస్ట్రీస్‌కు చెందిన ఆస్తి: ఆంధ్రప్రదేశ్,** చిత్తూరు జిల్లా, శ్రీకాళహస్తి మండలం, లాంకో సమీపంలో, రచ్చగున్నేరి, ఏపీఐఐసీ ఏరియా, సర్వే నెం. 296/1, ప్లాట్ నెం. ఎస్-8 భాగంలో ఉన్న 24984.37 చదరపు అడుగుల విస్తీర్ణంలో గల ఖాళీ పారిశ్రామిక భూమి. (అక్షాంశం-రేఖాంశం 13.713204-79.631319). **ఆస్తి ఐడి: 2: పియుఎన్‌బి36120413**

| రిజర్వు ధర: | ₹ 1,00,80,000/- | ఇఎండి: ₹ 10,08,000/- | బిడ్డు పెంపుదల మొత్తం: | ₹ 1,00,000/- |
|---|---|---|---|---|

| | |
|---|---|
| SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేదీ: 20.04.2021 | SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనతా తేదీ: 06.10.2021 |
| **బకాయి మొత్తం:** 31.12.2025 నాటికి రూ.4,12,02,950.47 అదనపు వడ్డీ మరియు ఛార్జీలతో 01.01.2026 నుండి అమలులోకి వస్తుంది ( రికవరీలు ఏవైనా ఉంటే తక్కువ చేయబడతాయి) | స్వాధీన స్వభావం /భౌతిక/నిర్మాణాత్మక: **లాంఛనప్రాయం** |

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు:** అమ్మకం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో నిర్దేశించిన నియమ నిబంధనలకు & తదుపరి నిబంధనలకు లోబడియుండును. 1) ఆస్తులు **'ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలానే' ఏది ఎలా ఉందో అది అలా"** ప్రాతిపదికన విక్రయించబడును. 2) పైన తెలిపిన షెడ్యూల్‌లో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారి సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పిదము, అసంబద్ధత లేదా వైఫల్యములకు జవాబుదారి కాదు. 3) అమ్మకం వెబ్‌సైట్: https://baanknet.com వద్ద ఏర్పాటు చేయబడిన ఇ-వేలం ప్లాట్ ఫారం ద్వారా 06.02.2026న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 04.00గం॥ల వరకు దిగువ సంతకందారుచే నిర్వహించబడును. 4) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు https://baanknet.com & www.pnbindia.in ను రిఫర్ చేయగలరు.
**SARFAESI యాక్ట్ 2002లోని రూల్ 8 & 9 క్రింద చట్టబద్ధ అమ్మకం ప్రకటన**
తేది: 14.01.2026, ప్రదేశము: చెన్నై
అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్



# తిరుమలలో లగేజీ తరహాలో చెప్పల కౌంటర్లు

**తిరుమల, జనవరి 14 (నినాదం):**
తిరుమలలో లగేజీ కౌంటర్ల తరహాలో క్యూఆర్ కోడ్ ఆధారిత పాదరక్షల కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద వితరణ కేంద్రం వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన కౌంటర్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో భక్తులు ఎదుర్కొంటున్న చెప్పుల నిర్వహణ సమస్యకు శాశ్వత పరిష్కారంగా నూతన వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 వద్ద పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ విధానం సత్ఫలితాలు ఇవ్వడంతో తిరుమలవ్యాప్తంగా ఎనిమిది కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వ్యవస్థ అమలుతో 99 శాతం భక్తులు తమ చెప్పులను తిరిగి పొందుతున్నట్లు చెప్పారు. గతంలో గుట్టలుగా పడిపోవడంతో 70-80 శాతం మంది ఇక్కడే వదిలేసి వెళ్లేవారని గుర్తుచేశారు. సీఎస్ఆర్‌లో భాగంగా కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఈ విధానం అమలు చేస్తోందని చెప్పారు. కోరమండల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డా.కె.సత్యనారాయణ, తితిదే అధికారులు పాల్గొన్నారు.

# రైల్వే మంత్రికి బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు లేఖ

## విశాఖ - విజయవాడ సెక్టార్ లో రైళ్లకు డిమాండ్ పెరగనుందన్న విష్ణు

**విజయవాడ, జనవరి 14 (నినాదం):**
భోగాపురం ఎయిర్ పోర్టు జూన్ నాటికి పూర్తిగా అందుబాటులోకి వస్తోంది. ఇప్పటికే వాలిడేషన్ ఫ్లైట్ సక్సెస్‌ఫుల్‌గా ల్యాండ్ అయ్యింది. ఇక విశాఖపట్నం విమానాశ్రయం నుంచి అన్ని సివిల్ ప్యాసెంజర్, కార్గో సర్వీసులు భోగాపురానికి మారనున్నాయి. ఈ నేపథ్యంలో, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఈ మార్పును దృష్టిలో ఉంచుకుని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశారు. విశాఖ నుంచి విజయవాడ, హైదరాబాద్, తిరుపతి, బెంగళూరు, చెన్నై వెళ్లేందుకు మరిన్ని వందేభారత్ సర్వీసులు అవసరమని, విశాఖ-విజయవాడ సెక్టార్‌లో రైలు డిమాండ్ పెరగనుందని తన లేఖలో పేర్కొన్నారు.



# విద్యార్థులు, ఉద్యోగార్థుల కోసం డిజిటల్ లైబ్రరీ

## ప్రారంభించిన మంత్రి లోకేశ్

### డిజిటల్ నాలెడ్జ్ కేంద్రంగా మంగళగిరి లైబ్రరీ

**మంగళగిరి, జనవరి 14 (నినాదం):**
ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం నిర్వహించే పోటీ పరీక్షలు, వేటికైనా సంబంధిత అంశాలపై విద్యార్థులు పట్టు సాధించటం తప్పనిసరి. దీని కోసం ఎక్కువ మంది విద్యార్థులు, ఉద్యోగార్థులు ఆధారపడేది గ్రంథాలయాల పైనే. ప్రస్తుతం సాంకేతికత రోజురోజుకీ కొత్త పుంతలు తొక్కుతున్న వేళ గ్రంథాలయాలూ రూపు మార్చుకుంటున్నాయి. ఆన్‌లైన్ పుస్తకాలకు, ఇంటర్నెట్ ద్వారా లభ్యమయ్యే సమాచారానికి ప్రస్తుతం డిమాండ్ పెరుగుతోంది. అందుకే డిజిటల్ లైబ్రరీలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మంత్రి లోకేశ్ చొరవతో మంగళగిరిలో విద్యార్థులు, యువత, ఉద్యోగార్థుల కోసం డిజిటల్ లైబ్రరీ ప్రారంభమైంది.
డిజిటల్ నాలెడ్జ్ కేంద్రంగా లైబ్రరీ : మంగళగిరి నియోజకవర్గం నుంచి ఎక్కువ సంఖ్యలో



యువత ఉద్యోగాలు సాధించేలా మంత్రి లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థులు, యువత కోసం స్థానిక గ్రంథాలయానికి ఆధునిక హంగులు కల్పించారు. మారుతున్న అవసరాలకు తగ్గట్లుగా సంప్రదాయ లైబ్రరీ భవనాన్ని పూర్తిగా రీమోడలింగ్ చేసి, డిజిటల్ నాలెడ్జ్ కేంద్రంగా లైబ్రరీని మార్చారు. ఇటీవలే లోకేష్ మంగళగిరిలో ఈ లైబ్రరీని ప్రారంభించారు. కేవలం గ్రంథాలయమే కాకుండా వ్యక్తిత్వ వికాసం, కెరీర్ నిర్మాణం, ఉద్యోగ పరీక్షలకు సిద్ధం చేసేలా ఈ లైబ్రరీని తీర్చిదిద్దారు. విద్యార్థులు, ఉద్యోగార్థుల కోసం మొదటి అంతస్తులో హాల్‌తో పాటు రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేశారు. పోటీ పరీక్షల పుస్తకాల విభాగంలో UPSC, APPSC, SSC, బ్యాంకింగ్, రైల్వేతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు సంబంధించిన సమాచారం, మెటీరియల్‌ను, పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక్కడే డిజిటల్ లైబ్రరీని కూడా అందుబాటులోకి తెచ్చారు. అన్ని వయసుల వారికి అనువైన విధంగా లైబ్రరీలో సీటింగ్ ఏర్పాటు చేశారు. తెలుగు, ఇంగ్లీష్ పత్రికలతో పాటు జాతీయ పత్రికలు కూడా ఈ లైబ్రరీలో అందుబాటులో ఉంచారు. పిల్లల కోసం ప్రత్యేకంగా లైబ్రరీలో కిడ్స్ లెర్నింగ్ విభాగం ఏర్పాటు చేశారు. చిన్న వయసులోనే చదువు మీద ఆసక్తి పెంచటంతో పాటు మొబైల్స్ నుంచి దారి మళ్లించి ఆటల ద్వారా మేధస్సు వికాసం పెంచేలా ఈ లైబ్రరీని తీర్చిదిద్దారు. లైబ్రరీలో కల్పించిన సౌకర్యాలపై యువత, విద్యార్థులు, ఉద్యోగార్థుల సంతోషం వ్యక్తం చేస్తోంది. ప్రశాంత వాతావరణం ఉండేలా సౌండ్ ప్రూఫ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఎక్కువసేపు చదవుకోవటానికి అనుకూలంగా లైటింగ్, గాలి సరిగా ప్రసరించేలా డిజిటల్ లైబ్రరీలో చర్యలు చేపట్టారు. లైబ్రరీకి వచ్చే వారికి తాగునీటి కోసం ప్రత్యేక ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేశారు.

# కూటమి ప్రభుత్వంపై రోజా తీవ్ర విమర్శలు

## నగరిలో కుటుంబంతో కలిసి భోగి వేడుకల్లో పాల్గొన్న రోజా

**చిత్తూరు, జనవరి 14 (నినాదం):**
వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా నగరి నియోజకవర్గంలోని తన నివాసంలో భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి భోగి సంబరాల్లో పాల్గొన్నారు. భోగి సందర్భంగా ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భోగి పండుగ పాతదాన్ని దహనం చేసి కొత్తదాన్ని ఆహ్వానించే సందర్భమని, మన జీవితాల్లోని చెడు, బాధలను కూడా ఆ మంటల్లో కాల్చేసి కొత్త వెలుగులు, కొత్త ఆశలు, కొత్త ప్రారంభాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇదే సమయంలో ఆమె రాజకీయ విమర్శలు గుప్పించారు. జగన్ హయాంలో పేదలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిలిపివేసిందని ఆరోపించారు. పేదల చేతుల్లో డబ్బులు లేక పండుగ ఆనందంగా జరుపుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి అనేది రైతన్నలకు పంట



చేతికొచ్చి చేతినిండా డబ్బులు ఉండే పండుగ అని అన్నారు. కానీ, ఇప్పుడు రబీకి ఆర్థిక సహాయం కూడా అందకపోవడం, ప్రభుత్వం ఇస్తామన్న రూ.40 వేలలో కేవలం రూ.10 వేలు మాత్రమే ఇవ్వడం, వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం లేకపోవడం వల్ల రైతన్నలు సంతోషంగా పండుగ జరుపుకోలేకపోతున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జగన్ హయాంలో రైతులు ఎంతో సంతోషంగా ఉండేవారని అన్నారు. వైద్యరంగాన్ని ప్రైవేట్‌పరం చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనికి సంబంధించిన జీవోలను రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు భోగి మంటల్లో దగ్ధం చేశారని వెల్లడించారు. నగరి నియోజకవర్గంలో అత్యధికంగా చేనేత కార్మికులు ఉన్నారని, వారికి ఉచితంగా కరెంట్ ఇవ్వాలని, పవర్‌లూమ్‌లకు కరెంట్ చార్జీలు తగ్గించాలని రోజా డిమాండ్ చేశారు.



# నారావారిపల్లెలో భోగి వేడుకలు

**చిత్తూరు, జనవరి 14 (నినాదం):**
నారావారిపల్లెలో జరిగిన భోగి వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలను సతీమణి నారా భువనేశ్వరితో కలిసి ఆసక్తిగా తిలకించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా నారావారిపల్లెలో భోగి వేడుకలు జరిగాయి.



# ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలి: పవన్ కల్యాణ్

**అమరావతి, జనవరి 14 (నినాదం):**
తెలుగు రాష్ట్రాల్లోని పల్లెలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పండుగ అనగానే మన మదిలో మెదిలేది భోగిమంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్తదుస్తులు, పిండి వంటలేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదన్నారు.
''శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే. ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతితో ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని కోరుకుంటున్నాను. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ పండుగ తెలుగువారందరికీ సర్వైశ్వర్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నాను'' అని పవన్ పేర్కొన్నారు.

# చెడును దహనం చేసేది భోగి..

## వైఎస్ జగన్ శుభాకాంక్షలు

**విజయవాడ, జనవరి 14 (నినాదం):**



సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు ప్రజలకు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సొంత గ్రామాల మీద మమకారానికి మనమంతా ఇచ్చే గౌరవానికి సంక్రాంతి పండుగ ఒక ప్రతీక అని అన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'రాష్ట్ర ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు. చెడును దహనం చేస్తూ భోగి, సంతోషానికి , సంవృద్ధికి స్వాగతం పలుకుతూ సంక్రాంతి, పశు సంపదను ప్రేమిస్తూ కనుమ... మీకు, మీకుటుంబ సభ్యులకు ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలు. మన సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సొంత గ్రామాల మీద మమకారానికి మనమంతా ఇచ్చే గౌరవానికి సంక్రాంతి పండుగ ఒక ప్రతీక.భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో ఎనలేని సంక్రాంతి శోభను తీసుకువచ్చాయి. ఈ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఎంతో సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# విభిన్నంగా లెఫ్ట్ పార్టీల భోగి

## భోగిమంటల్లో లేబర్ కోడ్స్ తగులబెట్టిన నేతలు

**విజయవాడ, జనవరి 14 (నినాదం):**
లెఫ్ట్ పార్టీ నేతలు విభిన్నంగా భోగి మంటలు వేశారు. కార్మికులకు నష్టం చేకూర్చేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను తక్షణం రద్దు చేయాలంటూ సిపిఎం రాష్ట్ర కమిటీ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాలు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. కార్మికులకు నష్టం చేకూర్చే కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ ప్రతులను భోగి మంటల్లో దగ్ధం చేస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

# కాకినాడలో హరిత ఇంధన ఉత్పత్తికి గ్రీన్‌సిగ్నల్

## రూ.10,760 కోట్లు పెట్టుబడి - కాకినాడలో హరిత అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటు

### తొలిదశలో ఏడాదికి టన్ను ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్

**కాకినాడ, జనవరి 14 (నినాదం):**
కాకినాడలో మరో భారీ పరిశ్రమ రాబోతోంది. గ్రీన్‌కో గ్రూప్‌నకు చెందిన ఏఎం గ్రీన్ అమ్మోనియా సంస్థ హరిత ఇంధన ఉత్పత్తికి ఏర్పాట్లు చేస్తోంది. వాకలపూడి సమీపంలో మూతపడి ఉన్న నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ (ఎన్ఎఫ్‌సీఎల్) ప్లాంట్ భూములను 2024లో కొనుగోలు చేసింది. ఈ ప్రాంతంలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయనుంది. జర్మనీకి చెందిన యూనిపర్ గ్లోబల్ కమోడిటీస్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఈ నెల 17న సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా దీనికి శంకుస్థాపన జరిగే అవకాశముందని అధికార



వర్గాలు తెలిపాయి.
ఏడాదికి టన్ను ఉత్పత్తి సామర్థ్యం : ఏఎం గ్రీన్ దాదాపు రూ.10,760 కోట్ల పెట్టుబడితో కాకినాడలో హరిత అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. గ్రీన్ అమ్మోనియాను ఎరువుల తయారీతో పాటు షిప్పింగ్ ఇంధనంగా కూడా వినియోగిస్తారు. తొలిదశలో ఏడాదికి టన్ను ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. 2030 నాటికి ఏడాదికి సుమారు 5 టన్నులకు విస్తరించనున్నారు. ఏడాదికి టన్ను గ్రీన్ హైడ్రోజన్‌ను కూడా ఉత్పత్తి చేయనున్నారు. ఈ ఏడాది నుంచే ఉత్పత్తి ప్రారంభించాల్సి ఉండగా మార్కెట్ అన్వేషణకు జాప్యం జరిగింది. జర్మనీ కంపెనీతో తాజాగా ఒప్పందం చేసుకుంది. సంస్థ ద్వారా సుమారు 1,100 మందికి వరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.
గ్రీన్ అమ్మోనియా అంటే ఏమిటి? : సాధారణంగా అమ్మోనియాను సహజ వాయువు ఉపయోగించి తయారు చేస్తారు. దీనివల్ల వాతావరణంలోకి కార్బన్ డయాక్సైడ్ విడుదలవుతుంది. కానీ, ఎటువంటి పర్యావరణ హాని ఉండదు. 100% పునరుత్పాదక ఇంధన వనరుల (సౌర, పవన విద్యుత్) ద్వారా తయారు చేసే అమ్మోనియాను 'గ్రీన్ అమ్మోనియా' అంటారు.
తయారీ విధానం : గ్రీన్ అమ్మోనియా తయారీలో ప్రధానంగా రెండు దశలు ఉంటాయి.
విద్యుద్విశ్లేషణ : పునరుత్పాదక విద్యుత్‌ను ఉపయోగించి నీటి నుంచి 'గ్రీన్ హైడ్రోజన్'ను వేరు చేస్తారు.
హేబర్-బాష్ ప్రక్రియ: గాలి నుంచి సేకరించిన నత్రజనిని , పైన తయారైన గ్రీన్ హైడ్రోజన్‌తో కలిపి అధిక పీడనం వద్ద అమ్మోనియాగా మారుస్తారు.
ముఖ్య ప్రయోజనాలు :
పర్యావరణ హితం: దీని తయారీలో కార్బన్ ఉద్గారాలు విడుదల కావు.
ఇంధన ప్రత్యామ్నాయం: పెట్రోల్, డీజిల్‌లకు బదులుగా రైళ్లు, ఓడలు, విమానాల్లో దీనిని ఇంధనంగా వాడవచ్చు.
ఎరువుల తయారీ: వ్యవసాయ రంగంలో పర్యావరణ హితమైన ఎరువుల తయారీకి ఇది కీలకం.
హైడ్రోజన్ రవాణా: హైడ్రోజన్‌ను నేరుగా రవాణా చేయడం కష్టం, కాబట్టి దానిని అమ్మోనియా రూపంలో సులభంగా నిల్వ చేసి దూర ప్రాంతాలకు పంపవచ్చు.
ఇతర ఒప్పందాలు :
ఎగుమతి ఒప్పందాలు: జనవరి 2026లో, హైదరాబాద్‌కు చెందిన ఏఎం గ్రీన్ అమ్మోనియా సంస్థ జర్మనీకి చెందిన యూనిపర్ కంపెనీతో ఏటా 5 లక్షల టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఎగుమతి చేసేందుకు భారీ ఒప్పందం కుదుర్చుకుంది.
శ్రీకాకుళం మూలపేట: మూలపేట పోర్టు సమీపంలో కూడా సుమారు రూ. 10,000 కోట్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా ప్లాంటు ఏర్పాటుకు ఒప్పందాలు జరిగాయి.
జాతీయ లక్ష్యం: భారత ప్రభుత్వం 2030 నాటికి 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి అనుగుణంగా గ్రీన్ అమ్మోనియా తయారీకి ప్రత్యేక రాయితీలు కల్పిస్తోంది.

# సంక్రాంతితోనే ఉత్తరాయణం ప్రారంభం!

సంపాదకీయం

కాలగమనంలో మార్పును సూచించేదే సంక్రాంతి. చలికాం ముగిసిపోయి..వెచ్చని అడుగులు పడుతున్నాయన్న సంకేతం ఇచ్చేదే సంక్రాంతి. సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి పయనించేది కూడా సంక్రాంతి నుంచే. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఉత్తరాయణం పుణ్యకాలం మొదలవుతుంది. ఈ ఉత్తరాయణాన్ని దేవతలకు సంబంధించిన కాలంగా పరిగణిస్తారు. అందుకే ఈ కాలాన్ని ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈరోజు నుంచి వివాహం, గృహప్రవేశం, నామకరణం, కొత్త వ్యాపారం వంటి ఇతర శుభ కార్యాలపై ఉన్న నిషేధం కూడా తొలగిపోతుంది. హిందువుల పండుగలు అన్నీ కానుగతిని బట్టి నిర్ణయించినవే. ఇందులో శాస్త్రీయతో పాటు, బలమైన సందేశం ఉంది. పండగల వైశిష్ట్యం అంతాఇంతా కాదు. ప్రతి పండగ వెనక పరమార్థం ఉంది. వాటిని ఆరించే విధంగా చేస్తున్నవే పండగలు. సంక్రాంతి పండగ తెలుగు వారికి పెద్ద పండగే అయినా...దేశంలోని పలు ప్రాంతాల్లో దీనిని పలు రకాలుగా జరుపు కుంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మకర సంక్రాంతి పండుగని సూర్యుడు రాశి మార్పు ఉత్తరాయణం ప్రారంభానికి సూచికగా భావిస్తారు. ఇదే రోజున శ్రీమహావిష్ణువుకు అంకితం చేసిన షట్తిల ఏకాదశి అరుదైన కలయిక ఏర్పడుతోందని చెబుతున్నారు పండితులు. ఈ ప్రత్యేక యోగంలో చేసే పవిత్ర స్నానం, దానధర్మాలు, పూజలు మామూలు రోజులు చేసే పూజాఫలం కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యాన్ని ఇస్తుందని నమ్ముతారు. షట్తిల ఏకాదశి ఉండటం వల్ల ఈరోజుకు మరింత విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏర్పడిరది. తెలుగు రాష్ట్రాల్లో మకర సంక్రాంతి పండుగకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. హిందువులు ఈ సంక్రాంతి పండుగని పెద్ద పండుగగా జరుపుకుంటారు. అంతే కాకుండా ఆధ్యాత్మిక శుద్ధి, నూతన శక్తికి సంబంధించిన పండుగగా పరిగణిస్తారు. ఈ పండుగ వేళ పవిత్ర స్నానాలు, దానధర్మాలు, పూజలు, సూర్యారాధన వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణం ప్రారంభిస్తాడు. అలాగే హిందూ సంప్రదాయం ప్రకారం మకర సంక్రాంతి రోజు చేసే దానధర్మాలు, పుణ్య కార్యాలు, పరిహారాలు ఏడాది పొడవునా సుఖశాంతులు, సిరిసంపదలు, శ్రేయస్సు కలిగిస్తాయని నమ్మకం. ఈ సంక్రాంతి పండుగ రోజు సాధారణంగా ఇరుగు పొరుగు వారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు ఇస్తారు. సంక్రాంతి పండుగ, మకర సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులకు.. గొబ్బెమ్మలకు.. హరిదాసుల పాటలకు.. బసవన్నల ఆటలకు.. నువ్వుల మిఠాయిలకు.. గాలిపటాలు ఎగరేయడానికి ఇలా ఎన్నో సంబరాలకు ప్రసిద్ధి. ఈ సంక్రాంతి పండుగను పంటల పండుగ అని.. అలాగే మార్పు తీసుకొచ్చే పండుగ అని కూడా అంటారు. అలాగే ఈ పండుగలు అనేవి మన వర్తమాన, భవిష్యత్తులను గుర్తుచేస్తూ.. స్పృహతో మలచుకోవాలి అనే విషయాలను గుర్తుచేస్తాయి. అంతే కాకుండా ఈ సంక్రాంతి పండుగ రోజున సూర్య భగవానుడిని నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో పూజించి నైవేద్యాలు సమర్పించడం వల్ల ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని పండితులు చెబుతారు. వేకువజామున లేచి తలంటుకుని స్నానం చేసి సూర్యభగవానుడికి నమస్కరించి అర్ఘ్యం వదలాల్సి ఉంటుంది. అంటే ఈ పండుగ రోజుల్లో స్నానం చేయకపోతే కనుక 7 జన్మల పాటు రోగాల బారిన పడి నిర్ధనుడై జీవిస్తాడని శాస్త్రంలో చెప్పారు. కాబట్టి పవిత్రమైన సూర్య సంక్రమణం సమయంలో స్నానం చేయడం ఎంతో శుభప్రదం. ఈ పండుగ మూడు రోజులు ఎంత పని ఉన్నా ఎలా ఉన్నా స్నానం మాత్రం తప్పకుండా చేసి శుచిగా ఉండాలి.ముఖ్యంగా ఈ మూడు రోజులు తెల్లవారు జామున నిద్రలేచి సూర్యోదయం వేళ స్నానం చేసి సూర్య నమస్కారం చేస్తే ఎంతో పుణ్యప్రదం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ రోజుల్లో ఆచరించే పూజలు, నోములు,బొమ్మల కొలువు ఎంతో ఆనందంతో పాటు సర్వ శుభాలను కలగజేస్తాయని నమ్మకం కలుగుతుంది.పంచ భూతాలలో పరమాత్మను దర్శించగలిగి, జ్ఞానమనే చీకటి నుంచి వెలుగు మార్గాన పయనమే సంక్రాంతి సూర్యదేవుడికి ఫలపుష్పాదులను సమర్పించి పూజిస్తారు. సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వచ్చినా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలం పుణ్యపదమని నమ్మకం.ధనుర్మాసంలో వానలు తగ్గి భూమి పొడిగా ఉంటుంది. ఆవుపేడ కలిపిన నీటిని చల్లి ముగ్గులు పెడితే కంటికి ఇంపుగా ఉండడమే కాకుండా పురుగులు, విష కీటకాలు ఇంట్లోకి రావు. సున్నంతో పెట్టిన ముగ్గులు, గడపలు, గొబ్బెమ్మలకు పెట్టిన పసుపు కుంకుమలు ఇంటికి శోభనివ్వడమే కాకుండా పసుపు సూక్ష్మజీవు లను నశింపజేస్తుంది. హరిదాసులు, నందీశ్వరుడినే నాట్యమాడిరచే గంగిరెద్దుల వారు ఇచ్చినది తీసుకుని సంతృప్తిగా వెళ్లడం దానగుణాన్ని పెంపొందిస్తుంది. క్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, సన్నిహితుల కోసం సంప్రదాయ వంటలు తయారు చేస్తారు. సాధారణంగా సంక్రాంతి నైవేద్యాలలో కట్టుపొంగలి, చక్కెర పొంగలి ఉంటాయి. పొంగలిలో ఉపయోగించే పెసరపప్పు, మిరియాలు, జీలకర్ర, అల్లం శ్లేష్మాన్ని పోగొట్టి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. నెయ్యి శరీరానికి పుష్టిని, ఎముకలకు బలాన్ని ఇస్తుంది. తెల్లవారు జామునే లేవడం, స్నానం, భగవంతుని ప్రార్థించడం, పూజ, నైవేద్యాలు, ఆరోగ్య కారకం. పార్వతి దేవి శివుని భక్తగా పొందడానికి తపస్సు చేసి పూజించి.. పెసరపప్పు, బియ్యం, నెయ్యి కలిపి వండిన పొంగలిని వివేచన చేసినట్లు పురాణ కథనం.

# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

**ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు**

**భారీగా తరలిచ్చిన తెలుగు రాష్ట్రాల్ర వీక్షకులు**

**ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు**

**ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర నేతల రాకతో హడావిడి**



**హైదరాబాద్, జనవరి14(నినాదం):**

:తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా మొదలయ్యాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు.కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటు చేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

## భోగి సంబరాలు

**భోగిమంటలు వేసిన రాష్ట్రాల్ర ప్రజలు**

**భోగ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు**

తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు మొదలయ్యాయి. వేకువజామునే భోగిమంటలు వేసి ఆనందంగా పండగను ప్రారంభించారు. హైదరాబాద్ తదితర గ్రామాల్లో ఉదయమే భోగిమంటలు వేశారు. గేటెడ్ కమ్యూనిటీల్లో పెద్ద ఎత్తున భోగి జరుపుకున్నారు. ఏపీ వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మూడు రోజుల సంక్రాంతి పండుగలో తొలిరోజు భోగి సంబరాలు వైభవంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజామున ఇంటి ముంగిళ్లలో భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేసుకుంటూ ఆటపాటలతో రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా గడిపారు . సూర్య భగవానుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అని అంటారు. ఈ పండుగకు సరిగ్గా ఒక రోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు. అలాగే భోగి రోజు సాయంకాలం సమయంలో బొమ్మల కొలువును కూడా జరుపుతారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉత్సాహంగా భోగి సంబరాల్లో పాలుపంచుకున్నారు. విజయవాడలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వివాన్ గేటెడ్ కమ్యూనిటీలో అత్యంత వైభవోపేతంగా భోగి సంబరాలు నిర్వహించారు. అటు ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో భోగి సంబరాలు అంబరాన్నంటాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో భోగి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వగ్రామం సొంత ఇంటి వద్ద భోగి పండుగ నేపథ్యంలో టెంకాయ, అరటి ఆకులతో ప్రత్యేక తోరణాలతో అలంకరించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం పెదఅమిరంలో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నివాసం వద్ద భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సభాపతి భోగి మంటలు వెలిగించారు. ఏలూరూ సమీపంలోని దుగ్గిరాలలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే. ఆపై భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. విశాఖపట్నంలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో మహా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భోగి మంటలు వేశారు. ఈ వేడుకల్లో పెద్దఎత్తున స్థానికులు పాల్గొన్నారు. ఈనెల 9 నుంచి 16 వరకు కాలేజీ గ్రౌండ్స్‌లో మహా సంక్రాంతి సంబరాలు జరుగనున్నాయి. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా సెట్టింగ్స్, సాంప్రదాయ బద్ధమైన నృత్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. నెల్లూరు జిల్లాలో పెద్దఎత్తున భోగి సంబరాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన భోగి సంబరాల్లో మంత్రి నారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజలతో కలిసి భోగి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. ప్రజలందరూ అష్టయిశ్వర్యాలతో తులతూగాలని మంత్రి ఆకాంక్షించారు. విజయవాడలో భోగి మంటలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. వాడ వాడలా తెల్లవారుజాము నుంచే ప్రజలు భోగి మంటలు వేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహించారు. ఎంపీ శాస్త్రోక్తరగా పూజలు చేసి భోగి మంటలు వెలిగించారు. ఈ వేడుకల్లో టీడీపీ నేతలు గద్దె అనురాధ, బొప్పన భవకుమార్ తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో జగన్ ఫొటోతో ముద్రించిన పాస్ పుస్తకాలను భోగి మంటల్లో వేశారు టీడీపీ నేతలు. గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలతో తెలుగు మహిళలు సందడి చేశారు. విజయవాడ గొల్లపూడిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. వేడుకలలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్, స్థానిక నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆస్తి పత్రాలపై గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఫొటోతో
రూపొందించిన జీవో కాపీలను స్థానిక రైతులు, మంత్రి, ఎమ్మెల్యే కలిసి భోగి మంటలలో వేసి తగలబెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తోందన్నారు. వైసీపీ నాయకులకు రాష్ట్రంలో అభివృద్ధి కనిపించకపోవడం సిగ్గుచేటు అంటూ మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు హోంమంత్రి అనిత. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మంత్రి నివాసం వద్ద కుటుంబ సమేతంగా భోగి వేడుకలో అనిత పాల్గొన్నారు. భోగి పర్వదినం సందర్భంగా హోంమంత్రి నివాసం కోలాహలంగా మారింది. సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా భోగి వేడుకలు నిర్వహించారు. భోగి పండుగ వ్యవసాయ సంస్కృతికి ప్రతీకగా, రైతు జీవితంతో విడదీయరాని పండుగ అని అనిత అన్నారు. పాత కష్టాలను వదిలి.. కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ భోగి పండుగ రాష్ట్ర ప్రజలకు మంచి ఫలితాలు తీసుకురావాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ పాలన సాగిస్తున్నారని హోం మంత్రి పేర్కొన్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఆమె భోగి మంటలు వేసి సందడి చేశారు. అనంతరం గో పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో ఏర్పాటు చేసిన కేరళ డప్పులను మంత్రి అనిత కొద్దిసేపు వాయించి అందరిలో ఉత్సాహం నింపారు

# భారతదేశంలో బాలికల స్థితి..

భారతదేశంలోని మొత్తం జనాభాలో మూడింట ఒక వంతు 18 సంవత్సరాల వయసు కంటే తక్కువ వయసు గల బాలబాలికలే ఉన్నారు. అంతే కాకుండా భారత దేశంలో బాల కార్మికుల సంఖ్య కూడా ఎక్కువే ఆడపిల్లల అంతస్తు చాలా తక్కువ. ప్రస్తుత సామాజిక రాజకీయ ఆర్థిక పరిసరాలలో బాలికల మనగడకే ముప్పు వాటిల్లుతుంది. దశాబ్దం నుంచి చాలా దేశాలు ప్రపంచీకరణ యొక్క ప్రభావం వల్ల ముఖ్యంగా బాలల ఆరోగ్యం, విద్య, పోషకాహార లోపం వంటి అంశాలపై అధికంగా ఉండడాన్ని గమనిస్తున్నాయి. పేదవారి జీవనం, జీవితాలను నాశనం చేస్తున్న కొత్త ఆర్థిక క్రమం పథకాలపై బాలలపై మరీ ఎక్కువగా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ప్రపంచంలోని భారత దేశం వంటి దేశంలో స్త్రీలు బాలికల అంతస్తు కులం వర్గం లింగ భేదం, ప్రాంతం మతం ప్రభుత్వ పథకాలపై ఆధారపడి ఉంటుంది. ప్రతి సంవత్సరం భారతదేశంలో 2.5 మిలియన్ల పిల్లలు చనిపోతున్నారు. ప్రపంచంలోని ఐదు మరణాలలో ఒకటి భారతదేశంలోనే సంభవిస్తుంది. భారతదేశంలో నవజాత శిశు మరణాల రేటు తగ్గుతున్నప్పటికీ నవజాత శిశువుల ఆరోగ్యప్రసాదాలు ఇతర దేశాల్లో కంటే భారతదేశం లోనే ఎక్కువ.

బాలికల స్థితి: భారత దేశంలో ప్రతి 11 మంది పిల్లలలో ఒకరు ఐదు సంవత్సరాల లోపు వారే ఎక్కువగా మరణిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో బరువు తక్కువగా ఉన్న శిశువులలో 35 శాతం మంది భారత దేశంలోనే జన్మిస్తున్నారు. భారతదేశంలో ప్రతి 1,000 మంది బాలురకు 927 మంది బాలికలు మాత్రమే ఉన్నారు. ఈ నిష్పత్తి కొన్ని ప్రాంతాలలో ఇంకా తక్కువగా ఉన్నది. 65 శాతం మంది బాలికలు 18 సంవత్సరాల లోపే వివాహితులు, తల్లులవుతున్నారు. ప్రతి వందమంది బాలల్లో 19 మంది స్కూల్ కు వెళ్ళని వారై సెకండరీ స్థాయికి చేరుకునేసరికి డ్రాప్ అవుట్ రేటు 50% కంటే ఎక్కువగా ఉంది. ప్రతి వందమంది బాలికలలో 66 మంది స్కూలుకు మానేస్తున్నారు. ఇద్దరు పిల్లలు ప్రమాణం కూడా లింగమరణానికి దారి తీస్తుంది. బాలికకు ఒక పెద్ద ప్రమాదంగా మారింది. పరిశోధకులు ప్రభుత్వ పథకాలలో లోపాలు ఉన్నాయని భావిస్తున్నారు.

బాలికల విద్య: భారతదేశంలోని విద్యావ్యవస్థ బడి మానేసే వారి రేటు ఎక్కువగా ఉండడానికి కారణాలు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం. విద్యా ప్రమాణాలు తక్కువగా ఉండడం. జెండర్ అసమానతలు వైకల్యం పట్ల పక్షపాత ధోరణి కుల వివక్ష విద్యా వ్యవస్థలో హంసాత్మకంగా పిల్లలను శారీరకంగా దండించడం అని చెప్పవచ్చు. దేశంలోని పిల్లలకు సరైన ఆహారం లభించ చేయడానికి భారత ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. పౌరుల మౌలిక హక్కులలో ఆరోగ్యంగా బతకడం అతి ప్రధానమైనది. 15 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు ప్రమాణాలు భారతదేశంలోని 26 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలోని 640 నగరాలు పట్టణాలలో ప్రతి 1,000 మంది బాలలకు 904 మంది బాలికలు ఉన్నారని, 2001 జనాభా గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఆరు సంవత్సరాల వయస్సు సమూహంలోని వారిలో ప్రతి 1,000 మంది బాలలకు 919 మంది బాలికరే ఉండడం మురికి వాడల్లో కనపడుతుంది. పిల్లలు బాలికల అంతస్తులు మెరుగుపరచడానికి భారతదేశం ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ బాలలకు సంబంధించిన ఘనాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి .

తెలంగాణలో బాలికల అంతస్తు: తెలంగాణను వెనుకబడిన రాష్ట్రంగా పేర్కొంటూ మొత్తం ఉమ్మడి పది జిల్లాలలో 9 జిల్లాలను వెనుకబడినవేనని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. సమైక్య ఆంధ్రప్రదేశ్ లో ఈ ప్రాంతాన్ని తీర్ల నిర్లక్ష్యం చేయబడింది. గ్రామీణ ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. సహజ వనరులను దోపిడీ చేయడంతో గ్రామీణ జీవనం ఎంతో నష్టపోవడమే కాకుండా కుటుంబ సభ్యులు కూడా పురుషుల వలస పోవడానికి దారితీసింది. ఒంటరి స్త్రీ పిల్లలను పెంచడం మన సమాజంలో ఇప్పటికీ ఒక సవాలే. దీంతో పాటు బాలిక అంతస్థు కూడా ప్రభావానికి గురవుతుంది. పిల్లల పోషకాహార లోపం లో నల్గొండ వంటి జిల్లాలలో బాలికలను ఎక్కువగా బాలికలను అమ్మి వేయడం కూడా మనం గమనించవచ్చు. నల్గొండ మహబూబ్నగర్ వరంగల్ లోని వెనుకబడిన ప్రాంతాల నుండి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే వారి సంఖ్య ఎక్కువ. దీంతో బాలికపై మరింత భారం పెరుగుతుంది .విద్య ఆరోగ్యం ప్రైవేట్ కావడం కార్పొరేటీకరణ ఫలితంగా ఇంటిలో పని చేయడానికి ఉపయోగపడుతున్నారు. కొన్ని ప్రాంతాలలో జోగిని, మాతమ్మ, దేవదాసులుగా దేవుని పేరిట ఆడపిల్లలను త్యాగం చేయడానికి సాంస్కృతిక కారణాలు ఉన్నాయి. మహబూబ్నగర్ నిజామాబాద్ కరీంనగర్ నల్గొండలోని కొన్ని ప్రాంతాల్లో ఈ ఆచారాలు ఇంకా కొనసాగుతున్నాయి. జోగిని ఆచరణ అధికారికంగా నిషేధించినప్పటికీ ఇంకా కొనసాగుతుంది.

తెలంగాణలో బాలికల నిష్పత్తి: తెలంగాణలో బాలిక అంతస్తు సంతృప్తికరంగా లేకపోయినప్పటికీ లింగ నిష్పత్తి దేశం మొత్తం సరాసరి కంటే మెరుగ్గాని ఉంది .2011 జనాభా అంకాల ప్రకారం దేశం మొత్తానికి లింగ నిష్పత్తి వెయ్యిమంది పురుషులకు 943 మంది స్త్రీలే తెలంగాణలో లింగ నిష్పత్తి వెయ్యి మంది పురుషులకు 98 మంది స్త్రీలు ఉన్నారు. ఖమ్మం అదిలాబాదులో కూడా లింగ నిష్పత్తి ఎక్కువగా ఉంది. జీరో నుండి ఆరు సంవత్సరాల మధ్య వయస్సులోని బాలికల గణాంకాల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 2001లో జనాభా గణాంకాల ప్రకారం లింగ నిష్పత్తి 1000 మంది బాలురకు 957 మంది బాలికలు ఉన్నారు.

బాలికల అంతస్తు పెరగడానికి ప్రభుత్వ చర్యలు: నవంబర్ 20, 1989న యూఎస్ జనరల్ అసెంబ్లీ బాలల హక్కుల కన్వెన్షన్ను ఆమోదించింది. ఆ రోజు నుండి అనగా జనవరి 26, 1990 నాడు 61 దేశాలు దానిపై సంతకాలు చేశాయి. ఈసిఆర్ సి 18 సంవత్సరాల్లోపు బాల బాలికలందరికి లింగభేదం వరదబేధం భాషా మతం జాతి అనే అంశాలతో సంబంధం లేకుండా వర్తిస్తుంది. భారతదేశంలో 1992లో సి ఆర్ సి ని అంగీకరించింది. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వం పిల్లల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టింది. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖలోని భాగంగా ఉన్న

## ప్రభుత్వ సంరక్షణా పథకాలు

స్త్రీల అభివృద్ధి డిపార్ట్మెంట్ స్థానంలో స్త్రీలు పిల్లలు అభివృద్ధికి ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేశారు. బాలల జాతీయ చార్టర్ 2003 బాలల జాతీయ చర్య ప్రణాళిక 2005 బాలల సంరక్షణ హక్కుల చట్టం 2006ను అమలు పరచడానికి జాతీయ కమిషన్ ఏర్పాటు చేశారు. వీటితోపాటు బాలల జాతీయ పథకం 1974లో కూడా అమల్లో ఉంది. భారత జాతీయ చర్య ప్రణాళిక 2005ను ప్రభుత్వం ఆగస్టు 25 లో జారీ చేసింది. స్త్రీలు పిల్లలు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం భారతదేశంలోని పిల్లల దుర్వినియోగాన్ని అధ్యయన చేసి పిల్లలపట్ల నేరాలకు వ్యతిరేకంగా చట్టాన్ని తయారు చేసే ప్రక్రియలో ఉంది. బాల్య వివాహానికి సంబంధించిన ప్రోత్స చట్టాలను సవరించే ప్రక్రియను కూడా చేప ట్టింది. పార్లమెంటు ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 ఆమోదించింది. ఈ బిల్లు బాల్యవివాహాన్ని ప్రోత్సహించే వారిని ఆచరణలో పెట్టే వారిని కఠినంగా శిక్షిస్తారు. బాల బాలికల బడ్జెట్ను విశ్లేషణ ప్రాముఖ్యతను గుర్తిస్తూ స్త్రీలు పిల్లల అభివృద్ధి మంత్రిత్వ శాఖ బాలల బడ్జెట్ను సంస్థలతో చేసి దాన్ని కొత్త నేషనల్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఫర్ చిల్డ్రన్ 2005లో చేర్చారు. బాలల న్యాయం 2006లో సవారం బజరడమే కాకుండా దీనికి సంబంధించిన కేంద్ర నియమాలు కూడా తయారు చేశారు. ఈ విధంగా భారత దేశంలో బాలికలకు సరియైన అంతస్తుని కల్పించి వారి హోదాను పెంచుతూ బాలికా సంరక్షణ పథకాలలో హితోహికంగా సహాయం చేస్తూ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు తగిన సూచనలు చేస్తూ బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి బాలిక అంతస్తు ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వమే కాకుండా అన్ని రాష్ట్రాల సమన్వయంతో పని చేయిస్తూ బాలిక అంతస్తులు పెంచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అనడంలో సందేహం లేదు.

**పందిరి శ్రీనివాసులు.**
**ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజె (జర్నలిజం) పిజిడిసిజే( జర్నలిజం)**

# కర్నాకటలోనూ చైనా మంజా పంజా

**బైక్‌పై వెళుతుండగా చుట్టుకున్న మంజా**

**తీవ్ర రక్త స్రావతంతో అక్కడిక్కడే మృతి**

బెంగళూరు :

చైనా మాంజా యమ పాశంగా మారి దేశవ్యాప్తంగా అనేక మందిని బలి తీసుకుంటోంది. తాజాగా కర్ణాటకకు చెందిన ఓ బైకర్ ఈ మాంజా కారణంగా దుర్మరణం చెందారు. బీదర్ జిల్లా తలమడగి వంతెన సమీపంలో ఈ ఘటన జరిగింది. బాధితుడిని సంజు కుమార్ హళసమణిగా గుర్తించారు. హళసమణి బైక్ డ్రైవ్ చేసుకుంటూ వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఆయన మెడకు మాంజా చుట్టుకోవడంతో కోసుకుపోయి గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావమైంది. ఆయన తన కూతురికి ఫోన్ చేసి సమాచారం అందించే ప్రయత్నంలో ఉండగానే కుప్పకూలిపోయారు. చుట్టుపక్కల వారు గాయాలకు కర్చీఫ్‌లను అడ్డుపెట్టి రక్త స్రావాన్ని ఆపే ప్రయత్నం చేశారు. మరి కొందరు అంబులెన్స్‌ను పిలిపించారు. అయితే, బాధితుడిని ఆసుపత్రికి తరలించే క్రమంలోనే కన్నుమూశారు. హళసమణి మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆయన కుటుంబ సభ్యులు ఆరోపించారు. అంబులెన్స్ సకాలంలో వచ్చి ఉంటే ఆయన ప్రాణాలతోనే ఉండి ఉండేవారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ జాప్యమే ఆయన ప్రాణాలను తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన ప్రాంతంలో మృతుడి బంధువులు, స్థానికులు ధర్నాకు దిగారు. ఎమ్జ్గన్సీ సర్వీసులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చైనా మాంజాపై నిషేధాన్ని పూర్తి



స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఇక ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు. మకర సంక్రాంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా గాలిపటాలను ఎగురవేయడం సంప్రదాయంగా వస్తున్న విషయం తెలిసిందే. అయితే, గాలిపటాల కోసం సాధారణ మాంజాలకు బదులుగా కొందరు చైనా మాంజాలను వినియోగించడంతో ప్రమాదాలు ఎదురవుతున్నాయి. విద్యుత్ స్తంభాలు, వైర్ల నుంచి వేళ్లాడే మాంజాలు వాహనదారులకు చుట్టుకుని ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా టూవీలర్స్‌పై ప్రయాణించే వారికి ఇవి యమ పాశాలుగా మారుతున్నాయి.

# ఈ పేరు స్పెషలే మరి..

**జూనియర్ రాహుల్ అద్భుత్ హవన్**
**నెట్టింట వైరల్ అవుతున్న ఆ వీడియో**

**రాహుల్ నామంలోనే ఉంది అర్థం కార్య సాధకుడు అని. అన్నింటా ఆయన స్పెషలే. ప్రజారంజకమైన పాలన, ఆదర్శవంతమైన జీవితం అడుగడుగునా సుస్పష్టం. సతీమణితో ప్రేమ ప్రయాణం మొదలుకొని, తనయుడి నామకరణోత్సవం వరకు అన్నింట అద్భుత మజిలీలే. తన వెడ్డింగ్ కార్డ్ నే కాదు...ఇప్పుడు కొడుకు పేరు రివ్యూ త్రీడీ వీడియో కూడా నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఎవరా..ఐఏఎస్ ఆఫీసర్...?! ఏమిటా " అద్భుత్ హవన్ " పేరులో గొప్పతనం...? ఏమిటా స్పెషల్ అనుకుంటున్నారా...!? అయితే మీరు ఈ ప్రత్యేక కథనం తప్పక చదవాల్సిందే...**

-భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, (నినాదం)



**ఐటీడీఏ పీవో రాహుల్ రోల్ మోడల్ ..**

భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్ అన్నింట ఒక రోల్ మోడల్ అని అందరికీ తెలిసిందే. ఐఏఎస్ సాధన మొదలు, ఆదర్శవంతమైన పాలనకు ఆయన చెమటోడ్చిన తీరు అడుగడుగు ఆదర్శం. భద్రాచలం ఐటీడీఏ పీవోగా గిరిజనాభివృద్ధికి ఆయన చేసిన మేలు అంతా ఇంతా కాదు. ప్రధానంగా అయన ట్రైబల్ మ్యూజియం ఆధునికీకరణ సృష్టికర్త. ఇదంతా సజీవ చరిత్ర. వ్యక్తిగత జీవితంలో కూడా రాహుల్ ఐఏఎస్ కు ప్రత్యేక శైలి ఉంది. ప్రతి అంశము ఆదర్శప్రాయమే.తన సతీమణికి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేపించి ఏజెన్సీ ప్రజలలో మనోధైర్యాన్ని నింపిన తీరు ముదావహం.

**రాహుల్ వంశోద్ధారకుడు అద్భుత్ హవన్**

ఐఏఎస్ రాహుల్, తన సతీమణి మనీషాతో వివాహం నుంచి తనయుడి జననం, నామకరణం వరకు జీవితంలో ప్రత్యేక ఘట్టాలతో కూడిన ఒక వీడియోను ఇటీవల రూపొందించారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. తన సతీమణితో ప్రేమ పర్యటన, వేద స్తోత్రాలతో, సమస్త కుటుంబ సభ్యుల ఆశీర్వాదాలతో పరిణయ రూపాలు, భారతావని స్వాతంత్ర్యం సాధించిన మహోన్నత పర్వదినాన వారసుడి ఆగమనం, అనుభూతి తెలుపుతూ సాక్షాత్తు ఐఏఎస్ రాహుల్ వ్యాఖ్యానం ఈ వీడియోలో ఎంతగానో ఆకట్టుకుంటోంది. తన తల్లి కొలిచే వెంకటఅద్రిలోని కొలువైన వేంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు పవిత్ర యజ్ఞ కుండంలోకి వెళ్ళగా, కుటుంబ దైవం యాదాద్రిలో నెలవైన నరసింహస్వామి కరుణ కటాక్షములు పావనమైన యాగ కలశంలోకి అడిగిడగా, నాన్న ఆరాధించే మరియు ఆయువు పోసుకున్న భద్రఅద్రిలో వెలిసిన సీతారాముల స్వామి దీవెనలు స్వచ్ఛమైన హెూమ ఘటంలోకి ప్రవేశించగా..ఈ మూడు అద్రుల మూలావతార పురుషుడు సాక్షాత్తు విష్ణు భగవానుడి అనుగ్రహంతో వెదజిల్లుతున్న ఆ హవనమే మా.."అద్భుత్ హవన్' అని రాహుల్ ఐఏఎస్ ఈ సందర్భంగా ఆ వీడియోలో వ్యాఖ్యానించారు. అద్రులు(కొండలపై) వెలిసిన 3 విష్ణు దేవుడి అవతారాల స్ఫూర్తితో విష్ణు సహస్రనామాల్లో నుంచి తీసుకున్న నామమే అద్భుత్ అని, అనగా సమర్ధవంతుడు, స్వతంత్రుడు, అద్భుతమైన వాడు అని రాహుల్ ఐఏఎస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**తన వివాహ సందర్భంగా కూడా. ..**

గతంలో తన వివాహం సందర్భంగా కూడా ఐఏఎస్ రాహుల్ రూపొందించిన వెడ్డింగ్ ఇన్విటేషన్ కూడా సోషల్ మీడియాలో అప్పుడు తెగ వైరల్ అయింది. ఈ ఐఏఎస్ లవ్ జర్నీ ఆ వీడియోలో తెగ సంచలనం కాగా, తనయుడి నామకరణోత్సవం సందర్భంగా వినూత్న రీతిలో కొడుకు పేరు రివ్యూ చేస్తూ ఐఏఎస్ రాహుల్ రూపొందించిన తాజా త్రీడి వీడియో వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. భార్య, బిడ్డలపై ప్రేమే కదా..! సుఖసంసారం, సంతోషకరమైన జీవనం అంటూ ఈ ఐఏఎస్ కుటుంబాన్ని పలువురు అభినందిస్తున్నారు.

# మేడారంలో గుడి మెలిగే

**మహా జాతరలో తొలి ఘట్టం ప్రారంభం**
**పవిత్ర జలాలతో గుడులు శుద్ధి**
**గుడుల ప్రాంగణాలను పుట్టమన్నుతో అలికిన పూజారులు**
**ఆదివాసీల ఆచారం ప్రకారం పూజలు**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు) (నినాదం):** ప్రతి రెండేళ్లకోసారి అత్యంత వైభవంగా జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతరలో బుధవారం తొలి ఘట్టం ప్రారంభమైంది. మహా జాతరకు పక్షం రోజుల ముందు నిర్వహించే గుడి మెలిగే (గుడిశుద్ధి) పండుగను బుధవారం ఆదివాసి పూజారులు సంప్రదాయ బద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వనదేవతల గుడులను పవిత్ర జలంతో శుద్ధి చేశారు. గుడి శుద్ధి అనంతరం ఆడపడుచులు అడవి నుంచి సేకరించిన పవిత్రమైన పుట్టమన్నుతో ఆలయ ప్రాంగణాలను పూజారులు అలికారు. రంగురంగుల ముగ్గులతో అలంకరించారు. గుడి మెలిగే వేడుకతో మేడారం మహా జాతర తొలి ఘట్టం అధికారికంగా ప్రారంభమైంది. బుధవారం తెల్లవారు జామునే మేడారంలోని సమ్మక్క ఆలయంలో సిద్దబోయిన, కొక్కెర వంశీయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులైన పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివాసీల ఆచారాల ప్రకారం.. ఈ 'గుడి మెలిగే' పండుగ పూర్తయినప్పటి నుంచే మేడారం పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. ఈ కార్యక్రమంతోనే జాతర పనులు వేగవంతం అవుతాయి. 15 రోజుల తర్వాత జరిగే మహాజాతర కోసం ఇప్పటికే భక్తులు మేడారానికి పోటెత్తుతున్నారు.

# పచ్చిమిర్చితో ఇన్ని అద్భుతాలా..?

భారతీయ భోజనంలో పచ్చిమిరపకాయది ప్రత్యేక స్థానం. కూరగాయల మార్కెట్‌కు వెళ్తే.. పచ్చిమిరపకాయలు లేనిదే తిరిగి రారు. కళ్లలో నీళ్లు తెప్పించే ఈ పచ్చిమిరపకాయ కేవలం కారం మాత్రమే కాదు.. అది మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. పచ్చిమిర్చిలో దాగున్న ఆ 5 అద్భుత ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**బరువు తగ్గడానికి క్యాప్సైసిన్ మ్యాజిక్**

పచ్చిమిరపకాయల్లో ఉండే క్యాప్సైసిన్ అనే సమ్మేళనం శరీర జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనివల్ల శరీరంలో పేరుకుపోయిన కొవ్వు వేగంగా కరుగుతుంది. మీరు రుచికంైన కారంగా ఉండే ఆహారం తింటూనే బరువు తగ్గవచ్చు.



**చర్మానికి సహజమైన గ్లో**

నారింజ పండ్లలో కంటే పచ్చిమిర్చిలో విటమిన్ సి అధి కంగా ఉంటుందని మీకు తెలుసా? ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మంపై ముడతలను తగ్గించి ముఖానికి సహజమైన కాంతిని ఇస్తుంది. యవ్వనంగా కనిపించాలనుకునే వారికి పచ్చిమిర్చి ఒక సహజ సౌందర్య సాధనం.

**గుండె పదిలం**

పచ్చిమిరపకాయలు రక్తంలోని కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించి, గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

**రోగనిరోధక శక్తికి పవర్‌హౌస్**

విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల పచ్చిమిర్చి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. క్రమం తప్పకుండా మితంగా పచ్చిమిరపకాయలను తీసుకునే వారికి జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్లు అంత త్వరగా దరిచేరవు.

**అతి సర్వత్ర వర్జయేత్**

ఏదైనా అతిగా తింటే ప్రమాదమే. పచ్చిమిరపకాయలు ఎక్కువగా తింటే కడుపులో మంట, అసిడిటీ లేదా పైల్స్ వంటి సమస్యలు రావచ్చు. అందుకే రోజువారీ ఆహారంలో 2 నుంచి 3 పచ్చిమిరపకాయల కంటే ఎక్కువ తీసుకోకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# కోడి కాళ్లను తిన్నారంటే ఆ రోగాల మాటే ఉండదు..!

చికెన్, మటన్‌ను ఇష్టపడే నాన్ వెజ్ ప్రియులు ఫుల్లుగా లాగించేస్తారు. పలు రకాల వంటకాలను రుచిగా వండుకుని.. ఆస్వాదిస్తూ తింటారు.. అయితే.. కోడి కాళ్లు తింటే అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చని డైటీషియన్లు చెబుతున్నారు. వాస్తవానికి కోడి కాళ్ళు తినడం మనిషి శరీరానికి ఎంత మంచిదో అన్న విషయం చాలా మందికి తెలియదు. చికెన్ లెగ్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైనవని ఆహార నిపుణులు వెల్లడిస్తున్నారు. ఈకోడి కాళ్ళ కూర, సూప్ రుచికరంగా ఉండటమే కాకుండా, శరీరానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొంటున్నారు.



**కోడి కాళ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..**

మొదటగా, కోడి కాళ్ళు తినడం వల్ల శరీరంలోని ఎముకలు చాలా బలంగా మారతాయి. కీళ్ల నొప్పులు తగ్గి, ఎముకలకు శక్తి లభిస్తుంది. ఎముకలకు సంబంధించిన నొప్పులు ఉన్నవారు వీటిని తప్పకుండా తీసుకోవాలి. ఇది నొప్పులను తగ్గించడమే కాకుండా, భవిష్యత్తులో ఎముకల సమస్యలు రాకుండా కాపాడుతుంది.

కోడి కాళ్ళు కండరాల వృద్ధికి తోడ్పడతాయి. వ్యాయామం చేసే వారు, జిమ్‌కు వెళ్లి కండలు పెంచాలనుకునే వారికి ఇది మంచి ఆహారం. వీటిని తినడం వల్ల శరీరానికి శక్తి లభించి, వ్యాయామం సరిగా చేయగలుగుతారు. సరైన నియమాలు పాటిస్తూ వారానికి రెండు, మూడుసార్లు వీటిని తింటే బరువు పెరగడమే కాకుండా కండరాలు కూడా వృద్ధి చెందుతాయి.

కోడి కాళ్ళు తినడం వల్ల ముఖం కాంతివంతంగా తయారవుతుంది.. యవ్వనంగా కనిపిస్తారు. వీటిలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మంచి శక్తి లభిస్తుంది. కాల్షియం లోపం ఉన్నవారు అలసిపోయినట్లుగా ఉండటం, శరీర నొప్పులు కలిగి ఉండటం గమనించవచ్చు. అలాంటి వారు వారానికి రెండుసార్లు కోడి కాళ్ళు తినడం ద్వారా కాల్షియం లోపాన్ని సరిచేసుకోవచ్చు. కోడి కాళ్ళు చర్మాన్ని శుభ్రంగా, బిగుతుగా ఉంచడంలో సహాయపడతాయి

కోడి కాళ్ళు బలహీనతను దూరం చేస్తాయి. శరీరం బలహీనపడటం, రక్తహీనత, తల తిరగడం వంటి సమస్యలతో బాధపడేవారికి ఇది మంచి పోషకాహారం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇలాంటి వారు క్రమం తప్పకుండా కోడి కాళ్ళు తీసుకోవడం వల్ల కొద్ది రోజుల్లోనే శరీరంలో మార్పులు గమనించవచ్చు.

ఆర్థరైటిస్‌తో బాధపడేవారికి కోడి కాళ్ళు అద్భుతంగా పనిచేస్తాయి. చాలా మంది నిపుణులు ఈ చికెన్ లెగ్స్ తినడం వల్ల ఆర్థరైటిస్ వ్యాధి పూర్తిగా నయమవుతుందని అంటున్నారు. ఈ వ్యాధి ఉన్నవారు వారానికి రెండు, మూడుసార్లు వీటిని తింటూ ఉంటే క్రమంగా వ్యాధి తగ్గుముఖం పడుతుంది. మందులతో పాటు వీటిని తీసుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయి.

శారీరక సమస్యలను పరిష్కరించడంలో కోడి కాళ్లు ఇవి సహాయపడతాయి. నిపుణుల ప్రకారం, కోడి కాళ్ళ సూప్ తాగడం పురుషులలో అంగస్తంభన సమస్యలను కూడా తగ్గించగలదు.



చలికాలంలో కోడి కాళ్ళు తినడం చాలా మంచిది. ఇవి సహజంగానే వేడిని కలిగి ఉంటాయి. చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు వంటి వ్యాధుల నుండి ఇవి రక్షిస్తాయి. కోడికాళ్లు.. వృద్ధాప్యాన్ని దూరం చేయడంలో ఇవి సహాయపడతాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాళ్ళ నొప్పులు, శరీర నొప్పులు తగ్గి, మనిషి చురుకుగా ఉంటారు. వయసు పెరిగినా ముఖం మీద వృద్ధాప్య ఛాయలు కనిపించవని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు

**కోడి కాళ్ల కూర, సూప్ ఇలా తయారు చేసుకోండి..**

ఈ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, కోడి కాళ్ళను మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చు.. అయితే.. కోడికాళ్లను కూరగా.. లేదా సూప్ గా చేసుకుని తినవచ్చు.. కోడి కాళ్ల కూరను చికెన్ కర్రీ మాదిరిగా చేసుకోవచ్చు.. కోడి కాళ్ల సూప్ తయారీకి కోడి కాళ్లను శుభ్రం చేసి, ఉల్లిపాయలు, అల్లం, వెల్లుల్లి, మసాలాలతో వేయించి, నీళ్లు పోసి ఉడికించాలి.. చివరిలో కొత్తిమీర, నిమ్మరసం జోడించి, రుచికి తగినట్టు ఉప్పు, మిరియాల పొడి సర్వ్ చేసుకోవచ్చు.

# అతి తక్కువ పెట్టుబడి.. ప్రతి రోజూ ఆదాయం!

నినాదం మార్కెట్



సాధారణంగా బిజినెస్ చేయాలంటే వస్తువులను అమ్మడం, తయారు చేయడం వాటిని అమ్మడం మాత్రమే కాదు. కొన్ని ట్రెండీ బిజినెస్‌లు ఉంటాయి. చాలా మంది అందులో ఏం డబ్బు వస్తుంది అనుకుంటారు.

కానీ అందులోనే కనిపించని డబ్బు ఉంటుంది. సరిగ్గా ప్లాన్ చేసి, సెట్ చేసి వదిలేస్తే చాలు.. వన్ టైమ్ ఇన్వెస్ట్‌మెంట్‌తో ప్రతి రోజు ఆదాయం పొందవచ్చు. అలాంటి ఓ బిజినెస్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం..

ఈ మధ్యకాలంలో వైద్యులు ఉద్యోగులను తమ ఒత్తిడి జీవితంలో నుంచి బయటకు వచ్చేందుకు ఆటలు ఆడమని సలహా ఇస్తున్నారు. అలాగే కార్పోరేట్ ఉద్యోగులు కూడా సాయంత్రం వేళల్లో సరదాగా ఏదో ఒక అవుట్ డోర్, ఇండోర్ గేమ్ ఆడుతున్నారు. మన దేశంలో చాలా మందికి ఇష్టమైన ఆట క్రికెట్. అలాగే చాలా మందికి వచ్చిన ఆట కూడా క్రికెట్టే. అయితే ప్రస్తుతం నగరాల్లో క్రికెట్ ఆడటానికి గ్రౌండ్స్ పెద్దగా లేవు. రోడ్లమీద ఆడినట్లయితే పెద్ద న్యూసెన్స్ అయ్యే అవకాశం ఉంటుంది. వయసులో పెద్దవాళ్లు అయిపోయాక రోడ్డు మీద క్రికెట్ ఆడటం అనేది నామోషీగా కూడా ఉంటుంది. దీని దృష్టిలో ఉంచుకొని ఒక బిజినెస్ ఐడియా ద్వారా దీన్ని ఒక వ్యాపార అవకాశం గా మార్చుకోవచ్చు.

బాక్స్ క్రికెట్ ప్రస్తుతం ట్రెండ్ అవుతోంది. చుట్టూ నెట్స్ కట్టి లోపల ఎంచక్కా క్రికెట్ ఆడుకోవచ్చు. ఈ బాక్స్ క్రికెట్ కాన్సెప్ట్ ఏమిటంటే నలువైపులతోపాటు పైన కూడా నెట్ కడతారు. దీనివల్ల బంతి ఎంత బలంగా బారిన ఆ బాక్స్ లోపల ఉంటుంది బయటకు వెళ్ళదు. తక్కువ స్థలంలోనే మీరు ఎంచక్కా క్రికెట్ ఆడుకోవచ్చు. మీకు నచ్చినట్లుగా క్రికెట్ షాట్స్ కొట్టవచ్చు. బంతిని ఎంత బలంగా బాదినా నెట్స్ కు తగిలి మళ్ళీ లోపల పడిపోతుంది. అందుకే ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా ఈ బాక్స్ క్రికెట్ ఆడేందుకు ఇష్టపడుతున్నారు. దీన్ని మీరు ఒక వ్యాపార అవకాశంగా మార్చుకొని డబ్బు సంపాదించుకోవచ్చు. బాక్స్ క్రికెట్ ఒక ఖాళీ స్థలాన్ని ఎంపిక చేసుకొని అందులో నెట్స్ ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది.

ఖాళీ స్థలాలు దొరకని వారు బిల్డింగ్ పైన టెర్రస్ ఏరియాలో ఈ బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల చక్కగా డబ్బు సంపాదించుకోవచ్చు. గంటల చొప్పున ఈ బాక్స్ క్రికెట్ లో ఆటగాళ్ల నుంచి డబ్బు వసూలు చేయవచ్చు. ఒక గంటకు రూ.500 నుంచి వెయ్యి రూపాయల వరకు చార్జర్ చేయవచ్చు. బౌలింగ్ మిషన్ కూడా ఏర్పాటు చేసి కోచింగ్ సైతం ఇవ్వవచ్చు.

# సం'క్రాంతులు' ఎక్కడ...?

ఎండమావి లాంటి
జీవితాలపై
పన్నీటి చిలకరింపుల్లా
అప్పుడప్పుడూ
వచ్చి వెళ్లే అతిథులే ఈ
పండుగలు

సంక్రాంతి కోసం అప్పట్లో
సంవత్సరం పొడవునా
ఎదురుచూసే వాళ్ళం
ముగ్గులు,హరిదాసుల
కీర్తనలు
గంగిరెద్దుల ఆటపాటలు
వాకిళ్లలో తీరైన ముగ్గుల
మధ్య
పసుపు కుంకుమలద్దిన
గొబ్బెమ్మలు
రేగుపళ్ళ భోగి స్నానాలు
కోవెల నుండి వినిపించే
మంత్ర నాదాలు
జంగాల శంఖారావాలు
బుడుబుక్కల విన్యాసాలు
పిట్టలదొర మాటల
హంగామాలు
జానపదుల వాయిద్య
సంగీతాలు
ఒకటేమిటి ఎన్నో విశేషాలు
కంటి రెటీనాపై అపురూప
దృశ్యాలై కనువిందు చేస్తాయి

సంక్రాంతి పూట
ఊరు ఊరంతా కోలాహలమే
ఎవరిని పలకరించినా
ఉరకలేసే ఉత్సాహమే


జీవనంలో వేగం
అనూహ్యంగా పెరిగింది
అమాంతంగా మార్పులు
వచ్చాయి
సాంకేతికత విస్తారంగా
విస్తరించి జీవితాల్ని
తన ఆధీనంలోకి తీసుకుంది
డబ్బుల మాయా వలయంలో
కూరుకున్న మనిషికి
ప్రతిరోజూ, అనుక్షణం
పండగే
ఎప్పటినుండో జీవనంలో
భాగమైన పండుగలు
ఆదరణ లేక
కనుమరుగవుతున్నాయి

సమతా మమతలు
వెల్లివిరిసేలా చేసి
మనుషుల్ని ముడివేసే
సందర్భాలకు వారధులు
పండుగలు
మార్పును సహజంగానే
ఆహ్వానించే మనిషికి
సంక్రాంతి లోని అంతరార్థం
సరైన జీవన సందేశం

**- డా. తిరునగరి శ్రీనివాస్**
**9441464764**

## అంబానీ ఫ్యామిలీ ఆరోగ్య రహస్యం..
# తాగే వాటర్ ధర తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే

ప్రపంచ కుబేరులలో ఒకరైన ముఖేష్ అంబానీ జీవనశైలి అంటేనే ఒక విలాసం. వారి ఇల్లు యాంటిలియా, వారు వాడే కార్లు, ధరించే దుస్తులు ఎప్పుడూ చర్చనీయాంశమే. అయితే వీటన్నింటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. వారు తాగే నీరు.. అవును.. అంబానీ కుటుంబం తమ ఆరోగ్యం కోసం నీటి విషయంలో చేసే ఖర్చు సామాన్యులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.



ఆరోగ్యమే అసలు రహస్యం

నిపుణుల విశ్లేషణ ప్రకారం.. అంబానీ కుటుంబం కేవలం దాహం తీర్చుకోవడానికి మాత్రమే నీటిని తాగదు. వారు తాగే నీరు వారి రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీవక్రియను మెరుగుపరచడానికి సహకరిస్తుంది. ఇందుకోసం వారు ప్రధానంగా నేచురల్ మినరల్ వాటర్, ఆల్కలీన్ వాటర్ తీసుకుంటారు.

ఆవా మినరల్ వాటర్ ప్రత్యేకత

అనేక వ్యాపార సమావేశాల్లో అంబానీ కుటుంబం ఆవా బ్రాండ్ నీటిని ఉపయోగిస్తూ కనిపించారు. ఈ నీరు ఆరావళి పర్వతాలలోని సహజ నీటి వనరుల నుండి సేకరిస్తారు. ఇందులో మెగ్నీషియం, కాల్షియం, సిలికా వంటి సహజ ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ నీటిని కృత్రిమంగా శుద్ధి చేయరు, కాబట్టి దాని సహజ రుచి, పోషకాలు అలాగే ఉంటాయి.

ఆల్కలీన్ వాటర్ - అయానైజర్లు


శరీరంలో జూం స్థాయిని సమతుల్యంగా ఉంచడానికి, ఆమ్లత్వాన్ని తగ్గించడానికి అంబానీ కుటుంబం ఆల్కలీన్ వాటర్‌ను ప్రాధాన్యత ఇస్తుంది. వారి నివాసం యాంటిలియాలో అత్యాధునిక వాటర్ అయానైజర్లు అమర్చి ఉన్నాయి. ఇవి సాధారణ నీటిని హైడ్రోజన్ అధికంగా ఉండే ఆల్కలీన్ నీరుగా మారుస్తాయి.

ధర వింటే కళ్లు తిరగాల్సిందే

అంబానీ కుటుంబం వాడే నీటి ధర సాధారణ నీటి కంటే వేల రెట్లు ఎక్కువ. 750 ఎంఎల్ ప్రీమియం గ్లాస్ బాటిల్ ధర సుమారు రూ.1,000 నుండి రూ.1,200 మధ్య ఉంటుంది. ప్లాస్టిక్ బాటిల్స్ ధర ప్యాకేజింగ్‌ను బట్టి రూ.439 నుండి ఏకంగా రూ.15,000 వరకు ఉంటుంది. నీటి నిర్వహణ, శుద్ధీకరణ, సహజ మినరల్ వాటర్ కోసం అంబానీ కుటుంబం ఏడాదికి రూ.30 నుండి రూ.35 లక్షల వరకు ఖర్చు చేస్తుందని అంచనా. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అంబానీ వంటి సంపన్న వ్యక్తులకు ఇది కేవలం ఖర్చు కాదు వారి ఆరోగ్యంపై పెట్టుబడి. స్వచ్ఛమైన, ఖనిజాలతో కూడిన నీరు దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని ఇస్తుందని వారి నమ్మకం.

# పశువుల పండగ కనుమ

**తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను, ఆప్యాయత అనురాగాలను ... పల్లె సొగసులను అందంగా ఆవిష్కరించే పెద్ద పండుగలో, భోగి, సంక్రాంతి తరువాత రోజున 'కనుమ' పండుగ పలకరిస్తుంది. పల్లె జీవన విధానాన్ని.. పశువులతో.. పంటలతో అక్కడి వారికి గల అనుబంధాన్ని ఈ పండుగ అందంగా ఆవిష్కరిస్తుంది.**



మనిషి ప్రకృతిని సరిగా వినియోగించు కాలేక, దూరమవుతున్నా, రైతులు ఏనాడు పశు సంపదను తమ నుంచి వేరుగా చూడలేదు. వాటిని కుటుంబంలో భాగస్వాములుగానే భావిస్తారు. పైగా అనాదిగా పశువులను రాముడు, శివుడు... లక్ష్మీ అని లేదా ఇతర ముద్దు పేర్లతో ఆప్యాయంగా పిలవడం అలవాటుగా చేసుకున్నారు. ఎద్దు, ఆవు, లేగ, దూడ అనకుండా, వాటిని పెంపుడు జంతువులుగా కాకుండా, తమ కుటుంబ సభ్యులుగా, భావించారు. పుట్టిన రోజుల, బారసాలల లాంటి పిల్లలకు ఇళ్ళల్లో జరిపే వివిధ సంప్రదాయ కార్యక్రమాల వలె తమతో కలిసిపోయి, సహాయకులుగా ఉన్న పశువులకు ప్రత్యేకంగా ఒక రోజు పండగ ఉండాలన్న ఆలోచనతో పూర్వీకులు ఏర్పాటు చేసిన పండుగే కనుమ.పంటలు పండింపచేసే భగవంతుడికి, పొలాన్ని దున్నే ఎద్దులకి కృతజ్ఞతలు తెలిపే పండుగగా దీనిని జరుపు కుంటారు. కనుమ సమయానికి పంట చేతికి వచ్చి, పశువులకు, రైతులకు... వ్యవసాయానికి కొంత విశ్రాంతిని ఏర్పరుచుకునే సమయం. ఇంటిల్లి పాతీ ఆనందంగా ఉండే సందర్భం. ఇప్పుడు కాస్త విశ్రాంతి. పల్లెల్లో పశువులే గొప్ప సంపద, అవి ఆనందంగా ఉంటే రైతుకి ఉత్సాహం. వాటిని ప్రేమగా చూసుకొనే రోజుగా కనుమను భావిస్తారు. అందుకే పశువులకు కృతజ్ఞతగా జరుపుకునే పండుగగా కనుమను జరుపుకుంటారు. కనుమ రోజు పశువులను కడిగి వాటిని అలంకరిస్తారు. కొమ్ములకు రంగులు వేస్తారు. సాయం చేసే జీవులకు మన కుటుంబంలోనూ, మనసులోనూ స్థానం కల్పించాలని, వాటి పట్ల ప్రేమ, అనురాగం కలిగి ఉండాలన్న సందేశం ఇచ్చే పండుగ కనుమ.

వ్యవసాయ దారుడికి పశువులే ధనం. వాటి శ్రమ మూలంగా ఆ సంవత్సరం పంట చేతికి వచ్చిన సందర్భంగా కృతజ్ఞతా సూచకంగా వాటికి కొత్త బియ్యంతో పొంగలి వండిపెట్టే ఆచారం ఏర్పడింది. పాడి పంటలు అనే జంట పదాల్లో పాడి శబ్దం పూర్వ పదం. ఒక విధంగా పంట కంటే కూడా పాడి ప్రయోజనమైన దన్నమాట. కష్ట పడిన పండించిన ధాన్యం సమృద్ధిగా ఇంటికి చేరే సమయం, పశువులు విశ్రాంతిగా ఉండే సమయం కాబట్టి అందరూ ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపు కుంటారు.

సంక్రాంతి తరువాత వచ్చే రోజున కనుమ పండుగ అని చేస్తారు. ఇది వ్యవసాయదారుల పండుగ. వ్యవసాయ దారులే కాకుండా పశువుల పండుగగా కూడా చేస్తారు. ఈనాడు గోవులకు పూజ చేయడం ఆచారంగా వస్తూ ఉంది. పాడిని ప్రసాదించిన గోమాతను, పంటకు సాయంగా నిలిచిన బసవన్నను ఈ రోజున రైతులు పూజిస్తారు.

కనుమ రోజున ఆవులు, దూడలు, ఎద్దుల్ని శుభ్రంగా కడిగి కొమ్ములకు ముఖానికి పసుపు పూసి కుంకుమ పెడతారు. కొమ్ములకు అలంకరిస్తారు. వీటిని వీధుల వెంట తిప్పుతూ ఉంటారు.

కనుమ రోజు తప్పకుండా మినుములు తినాలి. మినుములు చాలా శక్తివంతమైన ఆహారం. అందుకే తెలుగునాట గారెలు, వడలు తినే సంప్రదాయం ఉంది.

కొన్ని ప్రాంతాల్లో 'కనుమ' నాడు 'మినుములు' తప్పక తినాలనే ఆచారం ఉంది. అందుకే 'మినప గారెలు' చేసుకొని తింటారు. పుట్టింటికి వచ్చిన ఆడపిల్లలు, అత్తింటికి వెళ్ళిన అల్లుళ్ళు కూడా కనుమ రోజు తిరుగు ప్రయాణం చేయరు. కనుమ రోజు కాకి కూడ కదలదని సామెత.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్...**
**9440595494**

# పండుగలు ప్రశాంతతకు.. సర్వ మానవ సౌభ్రాతృత్వానికి హేతువులు

**జవహర్ నగర్ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు**

**జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్**



**జవహర్నగర్,జనవరి14 (నినాదం):** పండుగలు ప్రశాంతతకు హేతువులని, ఆనందానికి, ఆత్మీయ తకు, అనురాగానికి, మమకారానికి, పండుగలు నిలయాలుగా నిలుస్తాయని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. జవహర్ నగర్ ప్రజలు ప్రశాంతవంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ జవహర్ నగర్ ప్రజలకు బుధవారం శ్రీకాంత్ యాదవ్ మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పేద, ధనిక భేదం లేకుండా ప్రజలు ఆనందోత్సవాల మధ్య, సకుటుంబ సమేతంగా సంతోషంగా సంక్రాంతి పర్వదినాలను జరుపుకోవాలన్నారు. అందమైన రంగవల్లులతో ఆడపడుచులు ఆకట్టుకోగా, గాలిపటాలు ఎగరవేస్తూ కుటుంబసమేతంగా పండుగను చేసుకోవాలని తెలిపారు. సంస్కృతి, సంప్రాదాయాలను కోపాడుకోవాలని, పండుగలు ఐక్యమత్యాని చాటుతాయన్నారు. ఈ మకర సంక్రాంతి పండుగ జవహర్ నగర్ ప్రజలకు శుభం జరిగి కోరుకున్న కోరికలన్నీ నెరవేరి ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని తెలిపారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు : కలెక్టర్ మను చౌదరి




**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి14 (నినాదం):** తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన 'మకర సంక్రాంతి' పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ మను చౌదరి జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో సిరిసంపదలను, సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. రైతు పండించిన పంట చేతికి వచ్చే ఈ పర్వదినం, పల్లెల్లో కొత్త వెలుగులు తీసుకురావాలని కోరారు. సంప్రదాయ గౌరవం: భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను మన ఆచార వ్యవహారాలకు అనుగుణంగా, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. పండుగ ప్రయాణాల్లో జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని మరియు పర్యావరణహితమైన రంగులు, దారాలను (మాంజా నివారణ) ఉపయోగించాలని కోరారు. జిల్లాలోని రైతాంగం అంతా పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుంటూ అభివృద్ధి పథంలో సాగాలని ఆకాంక్షించారు."ఈ మకర సంక్రాంతి జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, ఆరోగ్యాన్ని నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని కలెక్టర్ తన సందేశంలో పేర్కొన్నారు.

# ఎన్‌టివి జర్నలిస్టుల అరెస్టును ఖండించిన టిడబ్ల్యుజెఏ



**అల్వాల్, జనవరి14(నినాదం) :** రాష్ట్ర కేబినెట్ లోని మంత్రిపై ఎన్టీవీ మీడియాలో ప్రసారమైన కథనంలో భాగంగా సీనియర్ జర్నలిస్టులైన దొంతు రమేశ్, పరిపూర్ణ చారి, సుధీర్ ను అరెస్ట్ చేయటాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ టి డబ్ల్యూ జె ఏ రాష్ట్ర అధ్యక్షుడు అస శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మి నారాయణ తీవ్రంగా ఖండించారు. ప్రసారమైన వార్తకు తనకు ఎలాంటి సంబంధం లేకపోయినా అరెస్ట్ చేశారంటూ సుధీర్ చెప్పిన మాటలు పరిగణలోకి తీసుకోవాలని వారన్నారు సంబంధంలేని వారిని ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. జర్నలిస్టుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడం అన్యాయమని అన్నారు. ఆసుపత్రిలో అందరూ చూస్తుండగానే సుధీర్ మెడపై చేతులు వేసి బలవంతంగా తీసుకువెళ్లడం సమంజసం కాదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జీటివి జర్నలిస్టులపై పోలీసులు ప్రవర్తించినట్టే ఇప్పుడు తెలంగాణ పోలీసులు కూడా అదే తరహాలో వ్యవహరిస్తున్నారని వారన్నారు. మీడియాలో ఒక మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారి మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రసారం చేసిన కథనంలో ఎవరి భాస్వామ్యం ఉందొ వారిని ఖచ్చితంగా శిక్షించాలని , అయితే సంబంధం లేని జర్నలిస్టులను అరెస్ట్ చెయ్యడం ఎంతవరకు సమంజసమని అన్నారు. అయితే మీడియా కూడా ఒక కథనం ప్రచురించే ముందు ఆ కథనానికి ఉన్న వాస్తవికతను, తరువాత జరుగబోయే పరిణామాలను ఆలోచించాలని, ఒక మహిళా అధికారిపై ఆరోపణలు చేసే ముందు నిజ నిజాలు నిర్ధారించుకోవాల్సిన బాధ్యత మీడియాపై ఉంటుందని వారు గుర్తు చేశారు. వ్యక్తి స్వేచ్ఛకు భాగం కలిగించేలా జర్నలిస్టులు వార్తలు రావడం సబబు కాదని వారు పేర్కొన్నారు. ఈ కేసులో భాగమైన వారిని ఖచ్చితంగా శిక్షించాలని, అయితే సంబంధంలేని జర్నలిస్టులను వేధించడం సరైంది కాదని వారన్నారు.

# శ్రీ గోదారం గణనాథ స్వామి వారి కల్యాణ వేడుకల్లో పాల్గొన్న కొలను శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, జనవరి 14 (నినాదం):** నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం, శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ గోదారం గణనాథ స్వామి వారి కళ్యాణ వేడుకలు కన్నుల పండుగ గా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యా ణ మహొత్సవం వేడుకలలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్ర మంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ పెద్దలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కొల్చారంలో ఆవుల రాజిరెడ్డి సుడిగాలి పర్యటన





**కొల్చారం, జనవరి14(నినాదం) :** నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బుధవారం నాడు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో సుడిగాలి పర్యటన చేయడం జరిగింది. సంగాయిపేట ప్రీమియర్ లీ క్రికెట్ టోర్నమెంట్ కు హాజరై అక్కడ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లతో మరియు స్థానిక నాయకులతో కలిసి విన్నర్ అండ్ రన్నర్ కప్పు గెలుపొందిన ఇరుజట్లకు కప్పులు అందించడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. క్రీడల పట్ల యువకులు ఆకర్షితులై మంచి నైపుణ్యం ఏర్పరచుకొని మండల స్థాయిలో జిల్లా స్థాయిలో ఎదిగి ఇటు మండలానికి జిల్లాకి గ్రామానికి మంచి పేరు తేవాలని కోరడం జరిగింది. అనంతరం కొల్చారం మండల మాజీ సర్పంచ్ ఆశన్న గారి శ్రీశైలం ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందడం జరిగింది వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఇటీవల కిస్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది మరియు అలాగే కృష్ణాపూర్ సీనియర్ నాయకులు కీర్తిశేషులు అరికల గంగయ్య కోడలు అర్కల యాదమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి ఇరువురి కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించి ఓదార్చడం జరిగింది. రాంపూర్ గ్రామ సర్పంచ్ నీలి సంగమేశ్వర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంటును లాంచనంగా రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. గతంలో మంజూరైన పల్లెదావకానకు కూడా కొబ్బరికాయ కొట్టి లాంచనంగా భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ కొల్చారం సర్పంచ్ దేవ నగర్ శేఖర్ చిన్నగన్పూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి రాంపూర్ సర్పంచ్ నెల్లి రాజు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్రమ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేశం సంగమేశ్వర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిపేట విట్టల్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి. సంగయ్య పేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆగం గుడ్ రంగంపేట మాజీ సర్పంచ్ బండి రమేష్ రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ దుర్గేష్ కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీపతి. సంగాయిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘన్న గారి మధు దుర్గయ్య రాజు. పెద్ది శ్రీనివాస్ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు విట్టల్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి ఉప సర్పంచ్ శ్రీశైలం వార్డు సభ్యులు శేఖర్ నవీన్ డాక్టర్ వెంకట్ మల్క ప్రవీణ్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి కల్యాణోత్సవం



**అల్వాల్, జనవరి 14( నినాదం) :** శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ సిబ్బంది ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఐనవోలు శ్రీ మల్లన్న స్వామిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు



**అల్వాల్, జనవరి 14 (నినాదం) :** భోగి పండుగను పురస్కరించుకుని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ ,మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా ఐనవోలు శ్రీ మల్లన్న స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి, సుఖసమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఐనవోలు శ్రీ మల్లన్న స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వేద పండితులు ఎమ్మెల్యేలకు వేదోక్త అర్చనతో ఆశీర్వచనాలు అందజేసి, స్వామివారి కృప ఎల్లప్పుడూ వారి మీద ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, ఎల్.ఎన్.ఎస్. రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా రంగోలి కార్యక్రమం



**అల్వాల్, జనవరి14 (నినాదం) :** వెంకటాపురం 135 డివిజ న్లోని యాదమ్మ నగర్ లోని గద్దర్ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా రంగోలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ 200 మంది కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మల్కాజిగిరి బిజెపి అర్బన్ కార్యదర్శి శ్రీ చింతల మాణిక్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోగురించి సిద్దారెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మురళికృష్ణ , మైపాల్ రెడ్డి ,సూర్య, గద్దర్ కాలనీలోని దాదాపు 300 మంది సభ్యులు పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమంలో మొదటి కవిత 3000, రెండో బహుమతి మాధవి కి 2000, మూడో భూపతి సాధించిన పుట్టపాక చిట్టమ్మకి 1000 రూపాయలు అలాగే పార్టిసిపేషన్ చేసిన ప్రతి ఒక్కరికి చీరలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ చైర్మన్ స్వామి, ప్రెసిడెంట్ వ ఉపాధ్యక్షుడు నాయక్, కాలనీ జనరల్ సెక్రెటరీ చిన్న బాబు, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహొత్సవం



**జవహర్ నగర్/ దమ్మాయిగూడ, జనవరి 14 (నినాదం):** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని సీతారామ నిలయం, పీఎస్ రావు నగర్, అయ్యప్ప కాలనీ, భోజనపల్లిలో బుధవారం గోదా రంగనాథ స్వామివారి కళ్యాణ మహొత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భోజనపల్లి శ్రీనివాసాచార్యులు, సుందరాచార్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైదిక సంప్రదాయాలకు అనుగుణంగా సాగింది. తొలుత ఎదుర్కోళ్ల ఘట్టాన్ని వైదిక మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కళ్యాణ ఘట్టం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. దమ్మాయిగూడ, చీర్యాల, కీసర ఏరియా లతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మరింత వైభవాన్ని చేకూర్చారు. ఈ సందర్భంగా సుందరాచార్య స్వామి మాట్లాడుతూ.. ధనుర్మాసం భక్తి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ఈ మాసంలో గోదాదేవి రంగనాథ స్వామిని వివాహం చేసుకోవాలనే సంకల్పంతో నిర్వహించే పూజలు భక్తుల కోరికలను నెరవేర్చుతాయని తెలిపారు. గోదా రంగనాథ స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకోవడం వల్ల కుటుంబాల్లో శాంతి, సుఖసంతోషాలు నెలకొంటాయని, సమాజంలో ధార్మిక భావనలు మరింత బలపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ధనుర్మాస ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు

# దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేసిన సంఘ సేవకురాలు ఉష





**కుత్బుల్లాపూర్ జనవరి 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుమ్ నగర్ లో అశోక చక్ర వికలాంగుల సంక్షేమ సంఘంలో హెల్పింగ్ హార్ట్ సొసైటీ తూటే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వారి స్నేహితుడు శ్రీకాంత్ సౌజన్యంతో ఎల్లమ్మ బండ ప్రాంతానికి చెందిన ఉష అనే సంఘ సేవకురాలు సంక్రాంతి పండుగ సందర్భంగా వికలాంగుల మధ్యలో పండుగ పురస్కరించుకోవాలని 15 మంది వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక చక్ర సంఘం అధ్యక్షులు ఏసుబాబు, మదర్ తెరిసా ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, దుర్యోధన, వీరమని, శంకర్, రమ, విజయ లక్ష్మి, శ్రీనివాసరెడ్డి, లలిత, శిరీష, కరుణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా సంక్రాంతి పండుగ సంబురాలు

**ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి, జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి**





**కుత్బుల్లాపూర్, జనవరి 14 (నినాదం) :** సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హెచ్ఎంటి మైదానంలో బీజేవైఎం, సోషల్ మీడియా విభాగాల ఆధ్వర్యంలో పతంగుల పండుగ (కైట్ ఫెస్టివల్) అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. అసెంబ్లీ బీజేవైఎం, సోషల్ మీడియా నాయకులు ఒక్కంటి దయాకర్, సతీష్ రంగంపేట, సాయి జైవంథ్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంబరాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొల్లి మాధవి (రాష్ట్ర ఉపాధ్యక్షులు),డాక్టర్ ఎస్. మల్లారెడ్డి (జిల్లా ఇంచార్జి అధ్యక్షులు) హాజరయ్యారు. ఈ సంబరాల్లో జిల్లా ఉపాధ్యక్షులు బక్క శంకర్ రెడ్డి, భావిగడ్డ రవి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, రావుల శేషగిరి, శేఖర్ యాదవ్, ఎం.ఎస్. వాసు, కళ్యాణి,సుమన్ రావు, కళ్యాణ్ చక్రవర్తి, డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, విజేందర్ రెడ్డి, కట్ట కుమార్, భిక్షపతి యాదవ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పత్తి సతీష్, ఎస్ మహేందర్, సురేష్ గౌడ్, దీపక్ అంబేకర్ పాల్గొన్నారు. బీజేవైఎం నాయకులు మణి,శ్యామ్ కిరణ్ రెడ్డి, విజయ్, రాజా మహేంద్ర, సాయికృష్ణ, అశోక్ నాయక్, కార్తీక్, తో పాటు సోషల్ మీడియా సభ్యులు నాగరాజు, ప్రశాంత్, మరియు రమేష్ మాసాని, సైదులు, వసంత్ కుమార్, రోహిత్, నరేష్ మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. మల్లారెడ్డి మాట్లాడుతూ వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సంక్రాంతి పండుగను ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులు, ఆత్మీయులతో కలిసి ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. పతంగులు ఎగురవేసే సమయంలో పక్షులకు, ప్రజలకు ప్రాణాపాయం కలిగించే చైనీస్ మాంజాను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని సూచించారు. రంగురంగుల పతంగులతో న్న మైదానం కోలాహలంగా మారింది. సంప్రదాయ బద్ధంగా పండుగను జరుపుకుంటూనే, సామాజిక బాధ్యతను గుర్తుచేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకున్నది.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల బెదిరింపులు వాస్తవం

**పట్నం నరేందర్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు**



**కొడంగల్, జనవరి 14(నినాదం) :** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ప్రజలను బెదిరింపులు చేసింది వాస్తవమేనని టిఆర్ఎస్ పార్టీ చిన్ననందిగామ గ్రామ కమిటీ అధ్యక్షుడు తలారి మల్లేష్ అన్నారు. బుధవారం కొడంగల్ లో ఆయన మాట్లాడుతూ, చిన్న నందిగామ సర్పంచ్ దత్తు మంగళవారం మాట్లాడిన మాటలను ఖండించారు. పంచాయతీ ఎన్ననికల్లో సర్పంచ్ అభ్యర్థి గా దత్తు కు ప్రత్యర్థి గా తాను పోటీ చేయగా,విత్ డ్రా చేసుకోవాలని తనను,తమ పార్టీ వార్డు మెంబర్ అభ్యర్థులను బెదిరిం చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఓట్ల కోసం ప్రజలను ప్రలోభపెట్టిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. ముఖ్యమంత్రి ఇలాకాలో రెండేళ్ళ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని,ఆరు గ్యారంటీ లు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. మన గ్రామంలో ఎంతమందికి ఆరు గ్యారంటీ లు అందుతున్నాయో లెక్క తేలుద్దామా అంటూ సవాల్ చేశారు. బిఆర్ ఎస్ పాలనలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ హయాం లో గ్రామగ్రామాన అభివృద్ధి చేశామని, బిఆర్ ఎస్ హయాం లో చేసిన అభివృద్దే కనపడుతుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. కొడంగల్ అభివృద్ధి కి శాయశక్తులా కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని విమర్శిస్తే సహించేది లేదన్నారు.

# భోగి మంటల ప్రాముఖ్యత, ఆధ్యాత్మిక రహస్యం





**కీసర సర్కిల్, నాగారం డివిజన్, జనవరి 14, (నినాదం) :** భోగి రోజున సూర్యోదయానికి ముందే నిద్రలేచి, ఇంటి ముందు భోగి మంటలు వేయడం ఒక ఆచారం. పాత వస్తువులను, పనికిరాని సామాగ్రిని ఈ మంటల్లో వేయడం వెనుక ఒక లోతైన అర్థం ఉంది. "భోగి" అంటే భోగభాగ్యాలను అనుభవించే రోజు అని అర్థం. గత ఏడాదిలో మనకు ఎదురైన చేదు అనుభవాలను, మనసులోని చెడు ఆలోచనలను అగ్ని దేవుడికి సమర్పించి, పవిత్రమైన మనస్సుతో కొత్త జీవితాన్ని ప్రారంభించడమే ఈ పండుగ ఉద్దేశం. ఈ మంటల నుండి వచ్చే వేడి శీతాకాలంలో శరీరానికి శక్తిని ఇవ్వడమే కాకుండా, చుట్టు పక్కల ఉన్న సూక్ష్మక్రిములను కూడా నశింపజేస్తుంది. అదృష్టం, ఐశ్వర్యం కోసం పాటించాల్సిన పరిహారాలు.. ప్రత్యేక పనులు: భోగి రోజున లక్ష్మీదేవి, అనుగ్రహం పొందడానికి కొన్ని ప్రత్యేక పనులు చేయాలని పండితులు సూచిస్తున్నారు. అభ్యంగన స్నానం: భోగి రోజు ఉదయాన్నే నువ్వుల నూనెతో తలస్నానం చేయడం వల్ల శని దోషాలు తొలగిపోతాయని నమ్ముతారు. భోగి పళ్లు: ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే, వారికి దిష్టి తగలకుండా రేగు పళ్లు, చిల్లర నాణేలు, పూలను కలిపి తలపై నుండి పోస్తారు. దీనివల్ల శ్రీమన్నారాయణుడి ఆశీస్సులు పిల్లలకు లభిస్తాయని, వారు ఆరోగ్యంగా ఉంటారని ప్రతీతి. ముగ్గులు, గొబ్బెమ్మలు: ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి, వాటి మధ్యలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచాలి. గొబ్బెమ్మలను గౌరీ దేవి స్వరూపంగా భావిస్తారు, ఇది కుటుంబంలో సౌభాగ్యాన్ని పెంచుతుంది. గోమాత పూజ: ఈ రోజున ఆవులకు ఆహారం ఇవ్వడం లేదా గోపూజ చేయడం వల్ల పిత్రు దోషాలు తొలగిపోయి, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి. భోగి పండుగ అనేది కేవలం వినోదం కోసం కాదు, అది మన సంస్కృతికి, సనాతన ధర్మానికి ప్రతీక. మనలో ఉన్న అహంకారాన్ని, అలసత్వాన్ని వదిలిపెట్టి, నూతన ఉత్తేజంతో ముందుకు సాగడానికి ఈ పండుగ స్ఫూర్తినిస్తుంది. 2026 భోగి మంటలు మీ జీవితంలోని చీకట్లను పారద్రోలి, సుఖశాంతులను చేకూర్చాలని ఆకాంక్షిద్దాం. నియమ నిష్టలతో ఈ పండుగను జరుపుకోవడం ద్వారా ప్రకృతి, దైవ అనుగ్రహం మనపై ఎల్లప్పుడూ ఉంటుంది. ఈ భోగి పండుగలో భాగంగా నాగారం, ఒకటో వార్డు రాయల్ పోర్ట్ హొమ్స్ కల్చరల్ అసోసియేషన్ కాలనీలో భోగిమంటలతో కాలనీవాసులు సందడి నెలకొల్పారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం..



**కొల్చారం జనవరి14( నినాదం) :** మండల పరిధిలోని పైతల గ్రామంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న పైతార ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలో ముగింపు కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బుధవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే స్వయంగా బ్యాటు చేత పట్టి క్రికెట్ ఆడుతూ పి పి ఎల్ ఈ సీజన్ 3 కి ముగింపు పలికారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి ఆటగాలను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఎంత ఉత్సాహంతో ఆటలలో పాల్గొంటున్నారని, వారు సేవా దృక్పథంతో ముందుకు పోతే అన్ని రంగాలలో రాణించగలరని అన్నారు. పైతర సర్పంచ్ రవితేజ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలతో ప్రజల మనసు దోచుకుని గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం ఎందుకు ఉదాహరణ అన్నారు. ప్రీమియర్ లీగ్ నిర్వహించినందుకు గాను పైతర సర్పంచ్ రవితేజ రెడ్డిని సునీత లక్ష్మారెడ్డి అభినందించారు. అనంతరం రవితేజ రెడ్డి మాట్లాడుతూ తనకు సర్పంచ్కు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలు యువకులతో పాటు తనపై నమ్మకం ఉంచి మండల సర్పంచుల పురం అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం పట్ల ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి, ఇతర బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు దొడ్ల ఆంజనేయులు, లక్ష్మీ పెంటయ్య. నిర్మల మల్లేశం, స్వర్ణలత విజయ్ కుమార్, పైతర గ్రామ ఉపసర్పంచ్ సుధాకర్, తుక్కాపూర్ గ్రామ ఉపసర్పంచ్ రవీందర్, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గౌరీ శంకర్, టిఆర్ఎస్ పార్టీ మండల యువత విభాగం అధ్యక్షులు తూనికపల్లి సంతోష్ రావు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు



# పోలింగ్ స్టేషన్ ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై అఖిలపక్ష సమావేశం

**జమ్మికుంట, జనవరి 14 (నినాదం)**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ స్టేషన్ ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి వార్డులో పోలింగ్ స్టేషన్ లలో ఫిర్యాదుల మేరకు మరొక్క సారి పునః పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీల నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన పోలింగ్ స్టేషన్ ల సమస్యలను ఆయన విశదీకరించి, దానిపై రెండు, మూడు రోజుల్లో పోలింగ్ స్టేషన్ లను పరిశీలించనైనది అని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వాణి లతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవం

## పట్టువస్త్రాలు సమర్పించిన సర్పంచ్ కొండ అర్జున్

**జమ్మికుంట, జనవరి 14 (నినాదం)**



ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా జరిగింది. ఈ వేడుకలో గ్రామ సర్పంచ్ కొండ అర్జున్ స్వామి వారికిఅమ్మవారికి పట్టు వస్త్రాలను, పుస్తె మట్టెలను భక్తిశ్రద్ధలతో సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణ ఘట్టం కమనీయం రమణీయంగా కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణ అనంతరం సర్పంచ్ కొండ అర్జున్ మాట్లాడుతూ ముక్కోటి దేవతల ఆశీస్సులు మన గ్రామ ప్రజలపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఈ మహోత్సవాన్ని సంతోషంగా నిర్వహించడం జరుగుతుందని, మన గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాభివృద్ధికి దైవాశీస్సులతో పాటు ప్రజలందరి సహకారం అవసరం అని ఆయన పేర్కొన్నారు.కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



# మెడికవర్ ఆసుపత్రిలో సంక్రాంతి సంబరాలు

**కరీంనగర్, జనవరి 14(నినాదం)**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో బుధవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా అరిసెలు, సకినాలు, బొబ్బట్లు తదితర పండుగ వంటకాలను సిద్ధం చేసి ఆసుపత్రి సిబ్బందికి వడ్డించారు. పండుగ వాతావరణం ఆసుపత్రి ప్రాంగణాన్ని కళకళలాడేలా చేసింది. సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తూ నిర్వహించిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# హుజురాబాద్ జిల్లా ఏర్పాటుకు సహకరించండి

## ప్రణవ్‌ను కలిసిన జిల్లా సాధన జేఏసీ నాయకులు

**జమ్మికుంట, జనవరి 14 (నినాదం)**

జిల్లాల పునర్విభజన లో భాగంగా హుజురాబాద్ ను కొత్త జిల్లాగా ఏర్పాటు చేయడానికి మీ వంతు సహకారం అందించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బాబును కలిసి వినతి పత్రం అందించిన హుజరాబాద్ జిల్లా సాధన సమితి నాయకులు. బుధవారం హుజరాబాద్ లోని ప్రణవ్ నివాసంలో ఆయనను కలసి శాస్త్రీయంగా జరుగుతున్న జిల్లాల పునర్విభజనలో భాగంగా హుజూరాబాద్ జిల్లాగా ఏర్పాటు చేయాలని అందుకు తమ వంతు సహకారం అందించాలని ఆయనను కోరినట్లు జేఏసీ నాయకుడు తెలిపారు. హుజరాబాద్ను పీవీ జిల్లాగా ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రకాలుగా పోరాటాలు చేస్తున్నామని గత ప్రభుత్వా హయాంలో ఏర్పాటు చేస్తానని వారు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం తమ మినిఫెస్టోలో హుజూరాబాద్ ను పివి జిల్లాగా ఏర్పాటు చేస్తామని అప్పుడు ఇచ్చిన హామీని ఇప్పుడు నెరవేర్చాలని వారు కోరారు. ఇది ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అని పివి నరసింహారావు చదువుకున్న ఈ ప్రాంతాన్ని ప్రభుత్వం గుర్తించి పీవీ జిల్లా గా ప్రకటించి కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పివి జిల్లా సాధన సమితి నాయకులు సదానందం ఏల్పుల రత్నం తాటిపల్లి రాజన్న ఆవు నూరి సమ్మయ్య ఈశ్వర్ రెడ్డి జనార్ధన్ తాళ్లపల్లి రమేష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో బీజేపీ నాయకుల చేరిక

## బిజెపి బీఆర్ఎస్ ఆటలు సాగవు
## ఎన్నిక ఏదైనా కాంగ్రెస్‌దే విజయం
## కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్,జనవరి 14(నినాదం)**

బిజెపి బీఆర్ఎస్ ఆటలు సాగవనీ, ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. బుధవారం రోజున 39 వ డివిజన్ కు చెందిన బిజెపి నాయకుడు తంగెళ్ల విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు రాజేందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ కు ఇక తిరుగు లేదని ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని తెలిపారు. ప్రస్తుతం బిజెపి బీఆర్ఎస్ పార్టీని కరీంనగర్ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని తెలిపారు. బిజెపి నేతలు వి ప్రసాద్ ఎం ప్రవీణ్ గణేషు ఎస్ అనిల్ ఎస్ అశోక్ ఎస్ మార్కండేయులు సంపత్ క్రాంతి సిలగాని రవి వడ్నాల రాజమౌళి ఎస్ ప్రవీణ్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ తో పాటు పలువురు ఉన్నారు.

**వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు..**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు బుధవారం ఏకాదశి పురస్కరించుకొని కరీంనగర్ మార్కెట్ రోడ్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అర్చకులు రాజేంద్ర రావు పేరిట అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.



# పంచాయతీలకు నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన ప్రణవ్

## ప్రజా ప్రభుత్వంలో అందరికి ఆమోదయోగ్యంగా నిధుల విడుదల
## నియోజక వర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు..

**జమ్మికుంట, జనవరి 14 (నినాదం)**

సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని అంతేకాకుండా ఎన్నికల ముందు చెప్పినట్టుగా ఎన్నికల తర్వాత గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అభివృద్ధి విషయంలో కూడా రాజీపడకుండా నిధులు కేటాయిస్తూ ముందుకు వెళ్తున్నామని ఇటీవలే సన్నవడ్లు పండించిన ప్రతి రైతు ఖాతాలో 500 బోనస్ చెల్లించామని ఇప్పుడు ఈ నిధులు చెల్లించామని అన్నారు.అలాగే హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్రాంతి శోభ.. ముంగిటలో రంగుల హరివిల్లులు

## భోగి మంటలు... పిల్లల కేరింతలు

**జమ్మికుంట, జనవరి 14 (నినాదం)**

తెలుగు రాష్ట్రాలలోని పలు గ్రామాలలో సంక్రాంతి శోభ కనబడింది. జమ్మికుంట పట్టణ మండలంలోని పలు గ్రామాలలో సంక్రాంతి సంబరాలలో భాగంగా భోగి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని భోగి మంటలు పెట్టుకుని చిన్నారులు కేరింతలు కొడుతూ సంతోషంగా గడిపారు. మహిళలు తెల్లవారుజామునే లేచి ఇంటి ముందు కల్లాపులు చల్లి అందమైన సంక్రాంతి ముగ్గులను వేసి వివిధ రకాల రంగులతో వాటిని పేర్చి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆకర్షించే ముగ్గులు వేశారు. ప్రతి వీధిలో ఎక్కడ చూసినా అందమైన ముగ్గులు వాటిపైన రేగు పండ్లు గొబ్బెమ్మలను పెట్టి సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని రైతన్నలు సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా పొలాల వద్ద వరి నాట్లు వేయడం, ఎద్దులను ప్రత్యేక ఆకర్షణగా తయారుచేసి పొలం పనులు చేయడంలో నిమగ్నమైపోయారు. మూడు రోజులపాటు సంక్రాంతి పండుగను ప్రతి ఇంటిలో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.



# కలెక్టర్లపై మాజీ మంత్రి అసంతృప్తి..!

## ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని వ్యాఖ్య

**జగిత్యాల ప్రతినిధి జనవరి 14 నినాదం**

జగిత్యాల జిల్లా కలెక్టర్ పై మాజీ మంత్రి జీవన్ రెడ్డి తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇంకా టిఆర్ఎస్ ప్రభుత్వంలో పని చస్తున్నట్లు కలెక్టర్ ఫీలవుతున్నారని ఆరోపిస్తున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర గలిగిన తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రతి అంశాన్ని కూలంకషంగా నిష్పక్షపాతంగా చూడగలిగే నాయకులు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ వ్యవహారం మొదటి నుంచి జిల్లా ప్రజలకు అసంతృప్తినే మిగిలిస్తుందనే విమర్శలు వస్తూనే ఉన్నాయి. ప్రజావాణి నిర్వహణలో కలెక్టర్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి. ప్రతి సోమవారం ప్రజావాణికి జిల్లా అధికారులు హాజరు కావాల్సి ఉంటుంది. 30 మంది జిల్లా అధికారులు హాజరు కావలసిన చోట కనీసం 15 మంది కూడా జిల్లా అధికారులు హాజరు కావడం లేదు. కింది స్థాయి ఉద్యోగులను ప్రజావాణికి పంపి ఇష్టానుసారంగా చెక్కేస్తున్నట్లు కలెక్టరేట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వ శాఖధిపతులు మై పాలన పాటించక సంవత్సరాలు గడుస్తుందని కలెక్టరేట్ వర్గాలు ఉద్యోగ మాట్లాడుతున్నాయి.. జగిత్యాల జిల్లాకు చెందిన ఒక వికలాంగుడు ప్రజావాణి డోర్ ముందర పడుకొని ఉంటే దాటుకుంటూ వెళ్లారు కానీ సమస్య ఏంటని ప్రశ్నించ లేదు. ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు అధ్వానంగా తయారైంది. పర్యవేక్షణ లేక రోగులకు నరకం చూపిస్తున్నారు. గడిచిన రెండేళ్ల నుంచి కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ప్రతి శుక్రవారం ప్రభుత్వ విద్యాసంస్థల్లో డైట్ తనిఖీలు నామమాత్రంగా చేయడంతో శుక్రవారం రోజు వంటలు బాగా చేసి గట్టి ఎక్కిస్తున్నారు మిగతా రోజుల్లో విద్యార్థులకు అడ్డగోలు మేను తయారు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రజా ప్రతినిధులను సంతృప్తి పరచడం కోసం జిల్లా కలెక్టర్ పనితీరు ఉంటుందని సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. జగిత్యాల ల్ జిల్లా పరిధిలో ఐదు మున్సిపాలిటీలు ఉంటాయి. వీటిపై కనీస పర్యవేక్షణ లేకపోవడం తో అనేక అవినీతి సంఘటన చోటుచేసుకుంటున్నాయి. గతంలో పనిచేసిన కమిషనర్లు స్థానిక వ్యాపారులను నిండా ముంచి బిల్లులు చెల్లించకుండా పోయి నా సంఘటనలు చోటు చసుకుంటున్నాయి వీటిపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన



కనీస చర్యలు లేవని వ్యాపార వర్గాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. స్థానిక సంస్థల కలెక్టర్ బి రాజా గౌడ్ ను తీసుకొచ్చి పెట్టారు. కనీసం మున్సిపల్ కమిషనర్లు స్థానిక సంస్థల కలెక్టర్ మాట వినే పరిస్థితిలో లేరనే విషయం అనేక సందర్భాల్లో రుజువయింది. రోడ్డుకు అడ్డంగా నిర్మాణాలు జరుగుతుంటే మున్సిపల్ అధికారులు స్థానిక సంస్థల కలెక్టరు జిల్లా కలెక్టర్ పట్టనట్లు ఉండడం పై ఈ మంత్రి జీవన్ రెడ్డి తీవ్ర అసహనాన్ని గురయ్యారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు కూలగొట్టిన అంశంలో కూడా కలెక్టర్ సత్యప్రసాద్ పట్టించుకోలేదని విమర్శలున్నాయి. అలాగే డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీలో తీవ్రమైన అవినీతి చోటు చేసుకున్న శాఖరమైన చర్యలు తీసుకోవడంలో కలెక్టర్ సత్యప్రసాద్ విఫలమయ్యారనే సర్వత్ర వినిపిస్తున్నాయి. గతంలో జర్నలిస్టులను ప్రజావాణి లోకి రావద్దని ఆంక్షలు విధించారు. కలెక్టర్ వర్కింగ్ స్టైల్ జిల్లా ప్రజలకు మొదటి నుంచి అసంతృప్తినే మిగులుస్తుంది. ఈ మధ్యనే సాంఘిక సంక్షేమ హాస్టల్లో అనేక సంఘటనలు చోటు చేసుకున్న ఏ ఒక్కరి పైన కూడా శాఖపరమైన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కలెక్టర్ సత్యప్రసాద్ రెండు సంవత్సరాల తన పదవి కాలంలో రాజా వచ్చి ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులను కూడా సమగ్రంగా పరిశీలించకపోవడం మొక్కుబడిగా కార్యక్రమాన్ని ముగించుకొని వెళ్లిపోవడం కొంతమంది ఫిర్యాదారులు ప్రజావాణికి రావడమే మానేసినట్లు తెలుస్తుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అనేక సందర్భాల్లో మీడియా ముఖంగా మాట్లాడిన ప్రయోజనం లేదు. ఇప్పటికైనా కలెక్టర్ సామాన్య ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తారని ఆశిద్దాం..!

# పాలనలో విఫలమై ప్రజలను మభ్యపెడుతున్నారు

## రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి ప్రతినిధి జనవరి 14 ( నినాదం )**

బీఆర్ఎస్ తమపాలనలో విఫలమై ఇప్పుడు ప్రజలను మభ్యపెడుతున్నారని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేస్తున్న విమర్శలు ఆరోపణలు అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేననీ తీవ్రంగా విమర్శించారు. పాలనలో విఫలమై ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని బీఆర్ఎస్ నేతలు అబద్ధాల రాజకీయాలకు దిగుతున్నారని మండిపడ్డారు కృష్ణా – గోదావరి జలాల అంశంలో ప్రజలను కావాలని తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్, గతంలో ఈ అంశంపై చర్చకు వస్తే అసెంబ్లీ నుంచి పారిపోయారని అన్నారు కృష్ణా–గోదావరి జలాల వినియోగంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. పదేళ్లు సంపదను దోచుకున్న బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. దాని ఫలితంగా నేడు రాష్ట్రం ఆర్థిక భారాన్ని మోస్తోందని అన్నారు. దోపిడీ పాలనకు అలవాటు పడిన బీఆర్ఎస్‌కు ప్రజా ప్రభుత్వం జవాబుదారీ



పాలన చూపిస్తోందని దాన్ని జీర్ణించుకోలేక అనవసర విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లోనే బీఆర్ఎస్‌కు ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని ఇది కేవలం ఆరంభమేనని మంత్రి అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తారని , కాంగ్రెస్ పార్టీ మరోసారి తన సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ చేసే విమర్శలు కేవలం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలే తప్ప, వాస్తవాలకు దూరమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేసారు. మంత్రి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలున్నారు.

# పేకాట స్థావరాలపై మెరుపు దాడి

**ధర్మారం జనవరి 14 (నినాదం)**

మండలంలోని ఖమ్మరి కని పేట గ్రామంలో ఈరోజు ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై మెరుపు దాడి నిర్వహించారు. పేకాట ఆడుతున్న అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను పట్టుకుని వారి నుండి 8200 రూపాయలను స్వాధీనం చేసుకొని అలాగే ఐదుగురు వ్యక్తులు పారిపోయారని ఎస్సై తెలిపాడు. వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపాడు.



# రవాణాశాఖ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

**కరీంనగర్, జనవరి 14(నినాదం)**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 14వ రోజు బుధవారం రోజున కార్యక్రమం లో భాగంగా కరీం నగర్ జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యం లో ఆర్.టి.ఏ ప్రాంగణం లో రోడ్డు భద్రత థీమ్ తో మహిళల కు రంగ వల్లుల పోటీని నిర్వహించడం జరిగింది. ఈ పోటీల కు న్యాయ నిర్ణేతలుగా డిటిసి పి.పురుషోత్తం,డిటిఓ శ్రీకాంత్ చక్ర వర్తి, యమ్. వి.ఐ రవికుమార్,రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కో ఆర్డి నేటర్ డాక్టర్ నీలం సంపత్ లు వ్యవహరించారు..ఈ కార్యక్రమం లో ఆర్టిసి కరీంనగర్ 1, 2 డిపోలకు చెందిన మహిళల తో పాటు ఆదర్శ , టివియస్ సుజుకి తదితర షో రూముల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ కార్య క్రమాన్ని ఏ.యమ్.వి.ఐ లు స్రవంతి,హరిత లు నిర్వహించారు. విజేతలకు ఈ నెల 31 వ తేదీన బహుమతులను అందజేస్తామని తెలియ జేశారు. ఈ కార్య క్రమం లో ఏఏం వి ఐ సురేష్ తో పాటు ట్రాఫిక్ పార్క్ ట్రైనర్ సారిక, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యంఎస్ఆర్ జీవితం ఎంతో మందికి ఆదర్శం

## వైఎస్ఆర్ ముఖ్యమంత్రి కావడానికి ప్రతినబూనిన మొదటి వ్యక్తి యంఎస్ఆర్
## కరీంనగర్ పట్టణ అభివృద్ధి వెనుక నాటి యంఎస్ఆర్ మూలాలు
## కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్

**కరీంనగర్, జనవరి 14(నినాదం)**

మాజీ మంత్రి, మాజీ పార్లిమెంట్ సభ్యులు స్వర్గీయ యం. సత్యనారాయణ రావు జయంతి సందర్భంగా డిసిసి కార్యాలయంలో ఏర్పాటు, చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తో పాటు, పలువురు నేతలు హాజరై యంఎస్ఆర్ చిత్ర పటానికి పూల మాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ, మంత్రి , పిసిసి అధ్యక్షులు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా యంఎస్ఆర్ కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి, దాదాపు తొమ్మిది రాష్ట్రాలకు వారు చేసిన సేవలను కొనియాడడం జరిగింది, వారు చూపిన మార్గం ఈ రాష్ట్రానికి ఈ జిల్లాకు ఎంతో ఆదర్శం. పిసిసి అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ కి ఎంతో సేవ చేశారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రి కావడానికి ప్రతినబూనిన మొదటి వ్యక్తి, తొమ్మిది రాష్ట్రాలకు ఇంచార్జ్ లుగా పనిచేసి ఎంతో మంది ముఖ్య మంత్రులుగా చేయడానికి కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడానికి ముఖ్య పాత్ర పోషించారు.మంత్రిగా, మూడు సార్లు



యంపి గా నిరాడంబరమైన జీవితంతో నిజాయితీకి నిలువుటద్దంలా, పేరుగాంచిన యంఎస్ఆర్ రాజకీయ జీవితంలో ఎదగడానికి చూపించిన మార్గాన్ని అన్వేషిస్తూ, ముందుకు సాగే విధంగా ఆదర్శప్రయమైన వ్యక్తిగా గుర్తింపు పొందినారు, ప్రతి కార్యకర్తను నాయకునిగా తయారుచేయడానికి పడ్డ శ్రమ, పార్లమెంటు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఎంతోమందికి ఆదర్శం. దేశంలో అత్యున్నత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి స్థాయి వరకు ఎదిగి, నాడు తెలంగాణ సమితి పేరుతో ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయిన వ్యక్తిగా, పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ఇంది రాగాంధీ దృష్టికి తీసుకువెళ్లి పిసిసి అధ్యక్షులుగా నియమితు లయ్యే వరకు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన మహా నాయకుడు, 2005లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా ఏర్పాటు చేయడంలో పాత్ర చాలా గొప్పది ముఖ్యంగా నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకురావాలని చేసిన వారి ఆలోచనల ఫలితంగానే ఈ నగరం స్మార్ట్ సిటీ హోదాకు అర్హత సాధించిన విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలి, ఎంఎస్ఆర్ వేసిన నాటి మూలాలతో నేడు నగరం దినదిన అభివృద్ధి చెందుతుందని, కరీంనగర్లో ఆర్టీసీ రీజనల్ బస్సు డిపో, శాతవాహన యూనివర్సిటీ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలలో వారి చొరవ శ్రద్ధ ఉందని గుర్తు చేసుకుంటూ వారిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు.మేనేని రోహిత్ అన్న మిత్ర మండలి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని స్థానిక కార్ఖానా గడ్డ వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది. రేకుర్తిలోని బుడిగజంగాల కాలనీలో మాజీ కార్పొరేటర్ పడిశెట్టి భూమయ్య ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్, వెన్న రాజ మల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్య సాగర్, కర్ర రాజశేఖర్, అహ్మద్ అలీ, అబ్దుల్ రెహమాన్, అమీర్, మాదాసు శ్రీనివాస్, సిరిపురం నాగప్రసాద్, శిల్ప, పర్వత మల్లేశం, సత్తినేని శ్రీకాంత్, ముల్కల యోనా, తోట అంజయ్య, కుర్ర పోచయ్య, వీర దేవేందర్, కలీం కాశి పాక రమేష్ సుంకరిగణపతి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వైభవంగా గోదాదేవి కళ్యాణం



**మల్లాపూర్, జనవరి 14 (నినాదం) :**

ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి కళ్యాణం కొత్త ధాంరాజ్ పల్లి గ్రామంలోని గోదావరి నది ఒడ్డున నూతనంగా నిర్మితమవుతున్న ఆలయం వద్ద భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య స్వామి–అమ్మవార్ల కళ్యాణోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కోరుట్లకు చెందిన పలువురు నిర్వహించిన గోదాదేవి కల్యాణం, చక్ర స్నానంలో జువ్వాడి.కృష్ణ రావు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్దం నర్స రెడ్డి, నిగ రవి, మెందు గంగారెడ్డి, గజ్జి గంగా రెడ్డి, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సరస్వతీ అంత్య పుష్కరాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మే 21 నుండి జూన్ 01 వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి అంత్యపుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం దేవాలయ ఈఓ కార్యాలయంలో పోలీస్, రెవెన్యూ, దేవాదాయ, ఆర్కిటెక్చర్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి సరస్వతి అంత్యపుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన సరస్వతి ఆది పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని, అంత్య పుష్కరాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత పుష్కరాలలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. సరస్వతి అంత్యపుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 30.16 కోట్ల నిధులను మంజూరు చేసిందని, ఇందులో రూ. 16 కోట్లతో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అంచనాలు తయారుచేసి ప్రతిపాదనలు పంపించాలని, ఫిబ్రవరి మొదటి వారంలోపే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కాళేశ్వరం మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా శాశ్వత పనులు చేపట్టాలని, పుష్కరాల సమయంలో భక్తుల రాకపోకలు, భద్రత, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కాళేశ్వరానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ సరస్వతి అంత్యపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరపున ప్ పటిష్టమైన బందోబస్తు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల పార్కింగ్, భక్తుల భద్రత వంటి అంశాలపై ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని తెలిపారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక రహదారి మార్గాలను పరిశీలిస్తున్నామని, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాహనాల పార్కింగ్ సమస్యలు నివారించేందుకు మల్టీ లెవల్ పార్కింగ్ స్థలాలను గుర్తించామని, ప్రైవేట్ వాహనాల నియంత్రణకు డ్రాప్ గేట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ధార్మిక సలహాదారు గోవింద హరి, సబ్ కలెక్టర్ మాయం సింగ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డైమండ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కర్నాటి రమేష్ జన్మదిన వేడుకలు



**మిర్యాలగూడ జనవరి 14 (నినాదం) :** మిర్యాలగూడ పట్టణంలోని రైతు బజార్ వద్ద గల డైమండ్ బేకరీ స్వీట్స్ హౌస్ లో బుధవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లయన్ ఎం.జి.ఎఫ్. కర్నాటి రమేష్ పుట్టినరోజు వేడుకలు డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్) ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కర్నాటి రమేష్ కేకును కట్ చేసి లయన్ సభ్యులకు జర్నలిస్టులకు స్నేహితులకు తినిపించారు. రమేష్ మాట్లాడుతూ మా శెట్టి శ్రీనివాస్ స్వీట్ హౌస్ లో సీనియర్ జర్నలిస్టుల లయన్ సభ్యుల సమక్షంలో పెద్ద ఎత్తున పుట్టినరోజు వేడుకలు జరుపు కోవడం ఎంతగానో సంతోషంగా ఉందన్నారు. లయన్ వనిత డైమండ్ చార్టర్ ప్రెసిడెంట్ మాశెట్టి గీత, ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, ఎండి ఫక్రుద్దీన్(అస్లాం) అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి, న్యాయవాది మాశెట్టి దివ్యశ్రీ, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, సీనియర్ జర్నలిస్టులు రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, లయన్స్ క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబురాలు



**మహాదేవపూర్, జనవరి 14,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గడి హనుమాన్ ఆలయంలో ఘనంగా సంక్రాతి సంబురాలు నిర్వహించారు. భోగి పండుగ సందర్భంగా ఆలయ కమిటి నిర్వహకుడు కడార్ల నాగరాజు ఆధ్వర్యంలో కాలనీ వాసులకు ఆటల పోటీలు నిర్వహించారు. కుర్చీ పోటీలు, బిళ్లకొట్టు వందపట్టు, కుండ కొట్టు పోటీలు నిర్వహించారు. పండుగ పర్వదినానా ఆటల్లో పాల్గోని గెలుపొందిన వారికి కడార్ల నాగరాజు నగతు బహుమతి అందజేశారు. చిన్నరులకు కైట్ లను వార్డు సభ్యుడు పూసాల హరీష్ అందజేశారు. భోగి పండుగ నాడు చేపట్టిన ఆట, పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో గడి హనుమాన్ ఆలయ కమిటి అధ్యక్షులు చిటికల రవి. ఉపాద్యక్షుడు రాజబాబు, రాంచరణ్. మహాదేవపూర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పడాల రాజమౌళి. పూసాల హరీష్.అస్రర్, మహమ్మద్ నయీమ్, మహమ్మద్ అలీ. నల్లబూగా సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకుడు నెన్నల గట్టయ్య. తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా భోగి వేడుకలు



**కోదాడ,జనవరి 14(నినాదం):** ఖానాపురంలో కులమతాలకు అతీతంగా గ్రామస్తులు బుధవారం భోగిపర్వదినాన్ని జరుపుకున్నారు. తెల్లవారుజామున 4 గంటలకు గ్రామంలోని బీసీ కాలనీలో భోగిమంటలువేశారు. పండుగ నిర్వహించుకునేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పాట్లు చేసారు.మన సంస్కృతిని ప్రేమిస్తూ ముందు తరాలకు అందించడం మనందరి బాధ్యత అని సర్పంచ్ కంటు లాజర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జగన్, గింజుపల్లి రఘు, జర్నలిస్ట్ కొలిచలం నరేష్, గింజుపల్లి మురళి, కంటూ గోపి, జొన్నలగడ్డ రంగారావు, పూలదాసు రామయ్య, గాదె సైదిబాబు, యువత పెద్దలు పాల్గొన్నారు.

# భూములిచ్చిన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

## న్యాయమైన పరిహారం, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తాం

## ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మేడారం జాతర ఏర్పాట్ల కోసం తమ భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలనే ఆలోచనతో ముందుకు వచ్చామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం మేడారం ఐటీడీఏ అతిథి గృహంలో రైతులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేడారం శాశ్వత అభివృద్ధి కోసం ప్రభుత్వం కోరగానే స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూములు ఇచ్చిన రైతులను తాము ఎప్పటికి గుర్తుంచుకుంటమన్నారు. మేడారం జాతర కోసం భూములు ఇచ్చిన ప్రతి రైతుకు న్యాయమైన పరిహారం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగా ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని ఇంచర్ల ప్రాంతంలో, జాతీయ రహదారి వద్ద ఇళ్ల పట్టాలను కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా మేడారం జాతర సందర్భంగా వారికి షాపుల కేటాయింపును కూడా చేపట్టి, అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. మేడారం భూసేకరణ పనులను పూర్తిగా పారదర్శకంగా, నమ్మకంగా పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్డీఓ వెంకటేష్లను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ ప్రక్రియ విజయవంతమైందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్ర, ఆర్డీఓ వెంకటేష్, భూములు కోల్పోయిన రైతులు, పూజారులు, ఆదివాసీ సంఘాలు, మేడారం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్



**మహాదేవపూర్. జనవరి 14,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి మల్లేష్ తెలిపారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించే వాలీబాల్ క్రీడాలకు ఎడపల్లి మరియు కుదురుపల్లి గ్రామ పంచాయితీలలోని 7 టీములు పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు.టోర్నమెంట్ లో విజేతలకు మొదటి బహుమతి గా 2వేలు, రెండవ బహుమతి 1 వెయ్యి ,మూడవ బహుమతి 500 వందల నగదు బహుమతులు అందజేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కుమ్మరి రజిని కుమార్, సొన్నారి శ్యాం, ఉపేందర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేకుర్తి శంకర్, కుమ్మరి చిన్న లక్ష్మయ్య కుమ్మరి రాజమౌళి ,ఎడపల్లి మాజీ ఉపసర్పంచ్ చేకుర్తి శ్రీనివాస్ గ్రామ యూత్ అధ్యక్షులు కుమ్మరి రాజ్ కుమార్ ,పర్వతం గోపి,సొన్నారి రాజ్ కుమార్ ,చేకుర్తి శ్రీనివాస్, క్రీడకారులతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉంది

## ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, జనవరి 14 (నినాదం):** మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని,అందుకు తన వంతు ప్రయత్నం చేస్తామని ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో బుదవారం స్థానిక ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఏర్పాటు విషయమై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రజల ఆకాంక్షలు తెలుసునని,ప్రస్తుత జిల్లాల పునర్విభజనలో ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్తుననీ చెప్పారు.జిల్లా సాధన సమితి నేతలు జిల్లా ఏర్పాటు ఉద్యమాన్ని నాటి నుండి ఇప్పటి వరకు చేస్తున్నారని వారి కోరిక నెరవేరేలాని అందరూ కోరుకుంటున్నామని చెప్పారు. ఏ మాత్రం అవకాశం వున్న జిల్లా ఏర్పాటు ఉద్దేశ్యాన్ని వదిలివేసేది లేదని తెలిపారు.కమిటీ ముందు మన జిల్లా ఏర్పాటు వాదనను వినిపించాల్సిన అవసరం వుందని పేర్కొన్నారు.అదేవిధంగా మిర్యాలగూడను జిల్లా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో బుదవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటీకి వినతి పత్రం అందజేశారు.జిల్లా ఏర్పాటు ఆవశ్యకత ప్రజల ఆకాంక్షలు ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్ళాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నేతలు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్ళపల్లి రవి, బిసి జేఏసీ కోకన్వీనర్ దాశరాజు జయరాజు,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదొద్దీన్, ఏండి అస్లాం,రంగా శ్రీనివాస్, బొంగారాల మట్టయ్య,యాదగిరి, బెజ్జం సాయి,సిద్దు నాయక్,నాగేష్, మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భోగభాగ్యాలతో నియోజకవర్గ ప్రజల జీవితాలు వెలగాలి

### ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్



**డోర్నకల్/మరిపెడ, జనవరి 14(నినాదం):** సంక్రాంతి పండుగ సందర్భంగా మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆవరణంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ పాల్గొని మహిళలు వేసిన ముగ్గులను వీక్షించి ఆ తర్వాత భోగి మంటలను వెలిగించారు.భోగభాగ్యాలతో నియోజకవర్గ ప్రజల జీవితాలు సుఖశాంతులతో,ఆనందంగా వెలగాలని కోరుకున్నారు. నియోజకవర్గ ప్రజలకు భోగి,కనుమ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ చిత్ర పటంతో గీసిన ముగ్గుకు మొదటి బహుమతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ముగ్గు పోటీ లో పాల్గొన్న ప్రతి మహిళకు 500 రూపాయలు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో నాయకులు పని చేయాలి





## మాజీ మంత్రి రెడ్యానాయక్

## ముగ్గుల పోటీ నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

**డోర్నకల్/మరిపెడ, జనవరి 14(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియం ఆవరణంలో సంక్రాంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీని ఘనంగా నిర్వహించడం జరిగింది. మాజీ మంత్రి డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలు వేసిన ముగ్గులను వీక్షించి మాట్లాడారు..డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేసి అభివృద్ధి పథంలో ముందుకు నడపనన్నారు.ప్రజలకు సేవ చేయాలనే దృఢమైన సంకల్పం ఉన్నప్పుడే అభివృద్ధి కార్యక్రమాలను చేస్తారన్నారు. అలాంటి దృఢమైన సంకల్పంతో నిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను తీర్చానన్నారు.ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు,లింకు రోడ్లు వేసి డోర్నకల్ నియోజకవర్గాన్ని రోడ్ల మాయంగా మార్చానన్నారు.కొందరు నాయకులు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండానే,గతంలో చేసి ఉన్న అభివృద్ధినీ నేనే చేశానంటూ గొప్పలు చెప్పుకుంటూ గ్రామాల్లో తిరుగుతున్నారన్నారు.ప్రజలకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలో తెలియని నాయకులు ప్రజల మధ్య తిరగడం హాస్యస్పదమన్నారు.మరిపెడ మున్సిపాలిటీలో కూరగాయల భవన నిర్మాణం,ఆడిటోరియాన్ని నిర్మించి జాతీయ స్థాయి క్రీడాకారులు ఆటలు ఆడే విధంగా నిర్మాణం చేపట్టి మరిపెడ మున్సిపాలిటీ పేరును జాతీయస్థాయి వరకు వినిపించే విధంగా చేశామన్నారు.మరిపెడ మున్సిపాలిటీ అంతర్గత రోడ్ల నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేయడం జరిగిందని,అంతలోనే ఎమ్మెల్యే ఎన్నికలు రావడంతో ఆ పనులు ఆగిపోయాయన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని,అంతర్గత రోడ్లతో పాటుగా,డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరుస్తామన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు, బీఆర్ఎస్ నాయకులు కుడితి మహేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు,బీఆర్ఎస్ నాయకులు జరుపుల కాలు నాయక్, మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ నాయక్,మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీను,వార్డ్ కౌన్సిలర్లు మాజీ ఊరుకొండ శ్రీనివాస్,పరశురాం, భద్రయ్య, వెంకటేశ్వర్లు,మైనార్టీ నాయకులు సయ్యద్ లతీఫ్,పానుగోత్ వేంకన్న, బాలాజీ,సర్పంచ్ అయూబ్ ఫాషా,గాలివారిగూడెం గ్రామ సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# 17 కోట్లతో పట్టణ అభివృద్ధి

- ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలకు దరఖాస్తుల స్వీకరణ
- మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, జనవరి 14 (నినాదం):** అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ 17 కోట్లతో మిర్యాలగూడ పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు బుధవారం పట్టణంలోని గాంధీనగర్ నందు సీసీ రోడ్డు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ , మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ తో పనులకు శంకుస్థాపనలు చేశారు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ప్లాట్లు దరఖాస్తూ పత్రాలను విడుదల చేసారు. మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో వివిధ పథకాల ఇప్పటివరకు 400 కోట్ల రూపాయల ఫండ్ తీసుకొని రావడం జరిగింది అని అన్నారు. ఆ నిధుల ద్వారానే గతంలో ఫెయిల్యూర్ అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం, నూతన మంచినీటి పైపు లైన్, మంచి నీటి ట్యాంకర్ల నిర్మాణం, పార్కుల సుందరికరణ, ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాకింగ్ ట్రాక్ నిర్మాణం, టాకా రోడ్డు విస్తీర్ణం, సీసీ రోడ్లు నిర్మాణం అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించుకొని పనులను కొనసాగిస్తున్నాం.పట్టణంలో సొంత ఇల్లులేక బాధ పడుతున్న నిరుపేద కుటుంబాల సొంత ఇంటికలను నెరవేర్చందుకు మిర్యాలగూడ పట్టణంలో సొంత స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు, స్థలం లేనివారికి ప్రభుత్వ స్థలం ఇచ్చేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేయడంతో వెంటనే మంజూరు చేయడం జరిగింది. ప్రతిఒక్కరు జనవరి 16 వ తేదీ వరకు సబ్ కలెక్టర్, తాసిల్దార్, కమిషనర్ కార్యాలయాల్లో దరఖాస్తూ చేసుకోండి అర్హులైన ప్రతిఒక్కరికి అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్స్, ఇంచార్జులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, జనవరి14 (నినాదం):** నర్సంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని 1నుండి 9 వార్డులలో ఇటీవల రూ.4 కోట్ల 50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎంపీ పోరిక బలరాం నాయక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల పట్టణాభివృద్ధికి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రూ.80 కోట్లు మంజూరు చేసిందని,ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నర్సంపేట పట్టణంలో ప్రతీ కాలనీలో సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేస్తామని అన్నారు. వచ్చే వర్షాకాలం కంటే ముందుగానే ఈ పనులన్నీ కూడా పూర్తి అవుతాయని అన్నారు. సీసీ రోడ్లు,డ్రైనేజీ లే కాకుండా పార్క్ లు,జంక్షన్స్ అభివృద్ధి పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కార్యకర్తలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అరెస్టు అప్రజాస్వామికం..

## మీడియా స్వేచ్ఛపై నేరుగా దాడి చేసినట్లే

## తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సీనియర్ జర్నలిస్టులైన దొంతు రమేష్, చారి, సుధీర్‌ను పోలీసులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎస్.యూజే-ఐ) తీవ్రంగా ఖండిస్తుందని టిఎస్ జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తడుక సుధాకర్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈ అరెస్టులు మీడియా స్వేచ్ఛను హరించే చర్యలని అన్నారు. ఈ అరెస్టుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం స్వేచ్ఛగా రాయొద్దు, ప్రభుత్వాన్ని ప్రశ్నించొద్దు, అధికారంలో ఉన్నవారి మీద కథనాలు రాస్తే జైలు తప్పదని చెప్పాలనుకుంటున్నట్టుగా ఈ చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ఒక పత్రికలో లేదా మీడియాలో ఒక అంశంపై కథనం వచ్చినప్పుడు అందులోని నిజానిజాలపై అధికారులు విచారణ జరిపించాలే కానీ ఆ అంశాన్ని బయటికి తీసుకొచ్చిన జర్నలిస్టుల మీదే కేసులు పెట్టి వేధించడం ప్రజాస్వామ్యంలో ఎక్కడా సమంజసం కాదన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన మంత్రులు, అధికారులు మీద ఆరోపణలు వస్తే ఆ ఆరోపణల నిజానిజాలు నిగ్గు తేల్చాల్సింది ప్రభుత్వమని, తప్పు ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలే కానీ ఆ పని చేయకుండా, జర్నలిస్టుల మీద పడి కేసులు పెట్టడం అంటే ప్రభుత్వంలో ఉన్నవారు ఏం చేసినా చెల్లుతుందనే సంకేతాన్ని ప్రజలకు ఇవ్వడమేనని చెప్పారు. ప్రభుత్వం ఈ కేసును వెంటనే ఎత్తివేసి, జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛపై దాడులు ఆపకపోతే పెద్ద ఎత్తున జర్నలిస్ట్ ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్, సంయుక్త కార్యదర్శులు కడపాక రవి, పల్నాటి రాజు, మారెపల్లి చంద్ర మౌళి, భూపాల్, జగన్, కారుకూరి సతీష్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదా రంగనాయక కళ్యాణం



**మహాదేవపూర్, జనవరి 14, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ గోదాదేవి రంగనాయక కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఫణీంద్ర శర్మ ఉప ప్రధానార్చకులు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన స్వామి వారి కళ్యాణానికి విశేష భక్తులు వచ్చి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి గుండోజు మౌనిక, ద్వితీయ బహుమతి దూది వర్షిత, తృతీయ బహుమతి సౌందర్య గెలుపొందగా గెలుపొందిన మహిళలతోపాటు పోటీలలో పాల్గొన్న మహిళల బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య సలహాదారు గోవింద హరి, ఈవో మహేష్, సర్పంచ్ మోహన్ రెడ్డి, తో పాటు గ్రామస్తులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు నెరవేర్చకపోతే నిలదీయండి

గత ప్రభుత్వానికి సుల్తానాబాద్‌పై సవతి తల్లి ప్రేమ

పాత తాలూకాలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలింపు

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

2,3,4,5 వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

మరింత అభివృద్ధి జరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించండి





**సుల్తానాబాద్, జనవరి 14(నినాదం):** ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజా ప్రతినిధులను నిలదీయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రజలకు పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ పాత తాలూకాలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించిన గత పాలకులను ఎందుకు నిలదీయలేదని ప్రజలను ప్రశ్నించారు. బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం లోని 2,3,4,5 వార్డుల్లో అర్హులైన 47 మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ శంకుస్థాపనలు చేసి వారికి ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,అసెంబ్లీ ఎన్నికల్లో పాత జెండా వద్ద ఇచ్చిన మాటకు కట్టుబడి 20 కోట్లతో సుల్తానాబాద్ పట్టణంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. గతంలోనిర్లక్ష్యమైన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయాంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం మున్సిపాలిటీని పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. పాత తాలూకాలోఉన్న కార్యాలయాలను,టీబీ హాస్పిటల్ తో పాటు పలు కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో తరలివెళ్లిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు కొత్త కార్యాలయాలను సుల్తానాబాద్ కు తీసుకురావడం మానేసి పట్టణంలో పాత తాలూకాలో ఉన్న కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించడం ద్వారా సుల్తానాబాద్ పై అప్పటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి సవతి తల్లి ప్రేమ కనిపిస్తుందని తెలిపారు. అలాగే సెంట్రల్ లైటింగ్, డబల్ లైన్ రోడ్లు అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వార్డుల్లో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని గుర్తు చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మినుపాల ప్రకాష్ రావు, వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ శ్రేణులు గాజుల రాజమల్లు, దామోదర్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, గరిగె శ్రీనివాస్,దుగ్యాల సంతోష్ రావు,ఉట్ల వరప్రసాద్, ప్రదీప్, తొగరికొండ ప్రభాకర్, దున్నపోతుల రాజయ్య, అమిరి శెట్టి రాజలింగం, తిరుపతి తో పాటు కార్యకర్తలు, పలు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా భోగభాగ్యాల భోగి వేడుకలు





**మంథని టౌన్ జనవరి 14 (నినాదం):** సంక్రాంతి భోగి పర్వదినం సందర్భంగా మంథని పట్టణంలో భోగి మంటలు వేసి భోగభాగ్యాల భోగి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం తెల్లవారు జామునే ప్రజలు వాడవాడలా భోగి మంటలు వేసి పండగను ఆనందోత్స వంతో నిర్వహించుకున్నారు. మంథని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు ఇంటిముందు భోగి మంటలు వేసి సాంప్రదాయ పద్ధతిలో బోగి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఎండు కట్టెలు, పనికిరాని పాత వస్తువులు మంటల్లో వేసి పాతను విడిచిపెట్టి కొత్త జీవనానికి ఆహ్వానం పలికారు. భోగి మంటల చుట్టూ కుటుంబ సభ్యులు చేరి పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ముంగిళ్లలో రంగవల్లులు తీర్చిదిద్ది గొబ్బెమ్మలతో అలంక రించారు. ముగ్గుల హరివిల్లులతో వీధులన్నీ రమణీయంగా కనిపిస్తుండగా గొబ్బెమ్మల మీద పెట్టిన నవధాన్యాలు ,పూలు పల్లెటూరి వాతావరణాన్ని తలపించాయి.రేగు పళ్ళు నవధాన్యాలు కలిపిన నీటిలో చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. పట్టణం సంక్రాంతి సందడితో కళకళలాడుతుంది. ప్రజలంతా చిన్న పెద్ద తేడా లేకుండా పండగ వేడుకల్లో మునిగితేలారు.

## కనుల పండువగా గోదాదేవి కల్యాణం

అంగరంగ వైభవంగా రంగనాథుని కల్యాణ వైభోగం



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 14 (నినాదం) :** పెద్దపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో రంగనాథుల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండువగ ఘనంగా జరుపుకున్నారు. కల్యాణ మహోత్సవానికి పట్టణంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారిని సుందరంగా తీర్చిదిద్ది పుష్పాలతో అలంకరించారు.

## సంక్రాంతి ముగ్గులు సాంప్రదాయ సంరక్షణకు ప్రతిక.

మంచిరామి సర్పంచ్ ఉప్పు లక్ష్మి తిరుపతి

మంచిరామిలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు.



**సుల్తానాబాద్, జనవరి 14(నినాదం):** సంక్రాంతి ముగ్గులు సాంప్రదాయ సంరక్షణకు ప్ర తిక అని మంచరామి సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల సహాయక కార్యదర్శి ఉప్పు లక్ష్మి అన్నా రు. కనుమరవుతున్న పండగల విశిష్టతను తెలి పేందుకే సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించ మని పేర్కొన్నారు. బుధవారం సుల్తానాబాద్ మం డలం మంచరామి గ్రామంలో సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని బుధ వారం సర్పంచ్ ఉప్పు లక్ష్మిబితిరుపతి ఆధ్వ ర్యంలో మహిళలకు ముగ్గు ల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ముగ్గుల పోటీల లో పాల్గొన్నారు. ముగ్గుల పోటీ జడ్జిలుగా లక్ష్మణ్, శారదలు వ్యవ హరించారు. అనంతరం విజేతల కు సర్పంచ్ ఆధ్వర్యంలో బహుమతులను అంద జేశారు. మొదటి, రెండవ, మూడో బహుమతితో పాటు ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక మహిళకు ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. ఈ కా ర్యక్రమంలో ఉపసర్పంచ్ ఎగుర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదామాత కల్యాణం

శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయంలో ఎక్కహం



**మంథని టౌన్, జనవరి14 (నినాదం):** మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో బుధవారం ఏకాదశి రోజున శ్రీ గోదా మాత కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఎంతో పవిత్రమైన ధనుర్మాసంలో భగవంతుని సన్నిధిలో భజన కార్యక్రమం నిర్వహించడం ఎంతో శ్రేయస్కారం. అందులో భాగంగా స్థానిక శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో నెల రోజుల పాటు భజన కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజున ఎక్కాహం ( స్థానిక అన్ని వాడలకు చెందిన భజనపరులు ) భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనాదిగా శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో ధనుర్మాసా న్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నిర్వహన కొంజెర్ల విష్ణు దాస్, శ్రీ రశీభట్ల నరహరి,అవదానుల శ్రీనివాస్, తల్లం శ్రీనివాస్ శర్మ ,నల్లగొండ శ్రీనివాస్, బెజ్జాల హరికిరణ్, జంబోజు రాజేశం తెలిపారు. ఈసందర్భంగా చివరి రోజు గోదాదేవి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళ వారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## సీఎం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, జనవరి14 (నినాదం):** నిర్మల్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జనవరి 16 న జరగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక, విఐపి గ్యాలరీ, సభకు వచ్చే ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నామని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల పార్కింగ్ స్థలాలను ఎస్పీ జానకి షర్మిల మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, ఎమ్మెల్యే , డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విఠల్, కలెక్టర్ అభిలాష్ అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, కాంగ్రెస్ నేతలు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీహరి రావు, ఇంద్రకరణ్ రెడ్డి, వేణుగోపాలా చారి, ఆదిలాబాద్, కుమ్రం భీం-ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆత్రం సుగుణ, శ్యాంనాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మోసపూరిత పాలనకు చరమగీతం పాడాలి

బోగి మంటల్లో కాంగ్రెస్ '420' హామీలు

వినూత్న నిరసనకు దిగిన బీఆర్ఎస్ శ్రేణులు

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, జనవరి 14 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసరౌ అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను నట్టేటా ముంచిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విమర్శించారు. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బోగి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన '420 హామీల' పత్రులను బోగి మంటల్లో వేసి బీఆర్ఎస్ శ్రేణులు వినూత్న నిరసన తెలిపారు.కేసీఆర్ పాలనలో రైతులకు సంక్షేమం అందించగా, కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మోసపూరిత కాంగ్రెస్ పాలనకు మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాముకుంట్ల భాస్కర్, జనగామ కవిత సరోజిని,నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు జక్కుల తిరుపతి, బుర్రి వెంకటేష్, నీరటీ శ్రీనివాస్ సంహచలం రత్నకర్ జిట్టవేన ప్రశాంత్ సట్టు శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ కొడి రామకృష్ణ భానుచందర్ ఆవునూరి వెంకటేష్ కనకరాజ్ పవన్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సురేఖకు తెలంగాణ అర్చకుల వినతి



**గోదావరిఖని, జనవరి 14 (నినాదం):** తెలంగాణ దీప దూప నైవేద్య అర్చక సంఘం ప్రతినిధులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు అర్చకుల సమస్యలు పరిష్కరించమని వినతి పత్రం అందజేశారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నిట్టూరి సతీష్ శర్మ, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు ఏటూరి శ్రావణాచార్యులు పాల్గొన్నారు.ఈ వినతి పత్రంలో థర్డ్ పార్టీ ఎంక్వయిరీలు, వేతనాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, దేవాలయ నిర్వహణలో అర్చకుల పాత్ర గుర్తింపు వంటి సమస్యలను వివరించారు.మంత్రి సురేఖ సానుకూలంగా స్పందించారని త్వరలో చర్చలు జరిపి సానుకూల నిర్ణయాలు తీసుకుంటారని హామీ ఇచ్చారని అన్నారు.

# రైల్వే వ్యాగన్ నుండి బొగ్గు చోరికి విఫలయత్నం







**గోదావరిఖని, జనవరి 14(నినాదం):** సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఓసీపీ-1 నుండి ఎన్.టి.పి.సీ పవర్ ప్లాంట్ కు తరలిస్తున్న బొగ్గును మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరికి యత్నించగా సీఐఎస్ఎఫ్ పోలీసులు విఫలం చేశారు. వివరాలు.. నిత్యం సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఓసీపీ-1 నుండి ఎన్.టి.పి.సీ పవర్ ప్లాంట్ కు బొగ్గును రైల్వే వ్యాగన్ ద్వారా తరలిస్తుంటారు. రోజువారీగా మంగళవారం అర్ధరాత్రి సైతం బొగ్గును తరలిస్తున్న క్రమంలో లక్ష్మీపురం గ్రామ సమీపంలో కొంత మంది గుర్తు తెలియని దుండగులు రైల్వే వ్యాగన్ నుండి బొగ్గును దొంగిలించేందుకు యత్నిస్తున్నారని సిఐఎస్ఎఫ్ (కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం) ఇంటెలిజెన్స్ వింగ్‌కు సమాచారం అందగా ఎన్‌టిపిసి రామగుండం యూనిట్ కమాండర్, సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్‌కు తెలియజేశారు. తక్షణమే స్పందించి, క్విక్ రియాక్షన్ టీమ్ (క్యూఆర్‌టి), విజిలెన్స్ బృందంతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ సమయంలో రైల్వే వ్యాగన్ నుండి దుండగులు దొంగిలించిన బొగ్గును ఒక వాహనం (అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ టూ 02 ఖదీ 6338)లోకి లోడ్ చేస్తున్నట్లు గుర్తించారు. సిఐఎస్ఎఫ్ పోలీసులను గమనించిన దుండగులు బొగ్గుతో నిండిన ఒక వాహనాన్ని అక్కడే వదిలి పారిపోయారు. దొంగలు వదిలివేసిన బొగ్గుతో నిండి ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసుకుని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఎన్‌టిపిసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## వసంత పంచమి సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిలను ఆహ్వానించిన వేద పండితులు



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 14.(నినాదం):** బాసరలో ఈ నెల 23వ తేదీ శుక్రవారం రోజున వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ వేద పండితులు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వసంత పంచమి రోజున పెద్ద సంఖ్యలో బాసర ఆలయానికి భక్తులు తరలివచ్చే అవకాశ మున్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలు సజావుగా ఉండేందుకు ఆలయ పరిసరాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని కోరారు. దీనికి స్పందించిన జిల్లా ఎస్పీ, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణతో పాటు తగిన సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడతామని హామీ ఇచ్చారు.

## తబితా ఆశ్రమ పిల్లలకు సంక్రాంతి కానుకలు



**గోదావరిఖని, జనవరి 14 (నినాదం):** రామగుండం తబితా ఆశ్రమంలో ఉన్న పిల్లలు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఆయన ఆశ్రమ పిల్లలకు పతంగులు, సకినాలు, అర్షలు, కారంపూస వంటి పండుగ ఫలహారాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రెండు దశాబ్దాలుగా నిరాశ్రయ పిల్లలకు సేవలందిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రజాసంఘాల నాయకులు ఎం.ఎ.గౌస్, వై.లెనిన్, తొడుపునూరి రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

## మేదరి సంఘం ముగ్గుల ఉత్సవం





**గోదావరిఖని, జనవరి 14 (నినాదం):** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం కార్పొరేషన్ పరిధిలో మేదరికుల సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 40 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రముఖ వైద్య నిపుణురాలు లక్ష్మీవాణి న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. పోటీల్లో ప్రథమ బహుమతి రెడ్డి లక్ష్మి, ద్వితీయ బహుమతి పిల్లి చంద్రకళ, తృతీయ బహుమతి లతకు దక్కాయి. కన్సోలేషన్ బహుమతులు పిల్లి రాజేశ్వరి, శనిగరపు లతకు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేక బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రెడ్డి భాస్కర్, కోశాధికారి బొమ్మిడి రాజనర్సు, కుల సంఘ పెద్దలు ములుమూరి శంకరయ్య, పిల్లి బాపు, రెడ్డి శ్యాంప్రసాద్, రెడ్డి శ్రీనివాస్, పిల్లి రమేష్, యనమనగండ్ల మధురయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు సులువ సుగుణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మృతి

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 14 (నినాదం) :** చికిత్స పొందుతూ పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చందపల్లి గ్రామానికి చెందిన పొలం లక్ష్మణ్ యాదవ్ 44 సం,రాలు వ్యవసాయ కూలిగా పని చేస్తూ జీవిస్తున్నాడు. పోలీసులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గత మూడు సంవత్సరాలనుండి మద్యానికి బానిసై ప్రతి రోజు మద్యం త్రాగుతుండేవాడు, అతని కుటుంబ సభ్యులు ఎంత చెప్పిన తన ప్రవృతి మార్చుకోకుండా అలానే మద్యం త్రాగుటుండేవాడు. గత బుధవారం సాయంత్రం మృతుడు తన కూతురికి ఫోన్ చేసి తనకు బ్రతకాలనీ లేదని పెద్దపల్లి దేవిడి వద్ద పురుగుల మందు త్రాగినానని తెలపడంతో వెంటనే మృతుని కుటుంబ సభ్యులు మృతుడిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి అతర్వాత అక్కడినుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా మృతుడు అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య పొలం అంజలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు.

## అకాల మరణంలోనూ మానవత్వం.. ఇద్దరు అంధులకు చూపు

నేత్రదానం చేసిన కుటుంబం.. అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు



**గోదావరిఖని, జనవరి 14 (నినాదం):** బసంత్‌నగర్‌కు చెందిన దేవరకొండ ప్రకాష్ (57) అకాల మరణం కుటుంబాన్ని తీవ్రంగా కలిచివేసినా, ఆయన కుటుంబం మానవత్వాన్ని చాటుకుంది. హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ప్రకాష్ మృతి చెందారు. గోదావరిఖనిలో చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగించిన ప్రకాష్, ఇటీవలి కాలంలో అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన మృతి అనంతరం స్నేహితుడు, సదాశయ ఫౌండేషన్ జిల్లా సలహాదారు దేవీ లక్ష్మీనర్సయ్య అవగాహనతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు. వాసన్ ఐ బ్యాంక్ సహకారంతో నేత్రదానం విజయవంతంగా జరిగి, ఇద్దరు అంధులకు చూపు లభించనుంది. ఈ స్ఫూర్తిదాయక నిర్ణయానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే.ఎస్. వాసు, వెల్దీ అనంతరాములు కవిత, ఫౌండేషన్ పాలకుర్తి మండల అధ్యక్షుడు భీమనపల్లి పృథ్వీరాజ్, చింతకింద కనకయ్యతోపాటు రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి. మల్లికార్జున్, మాజీ కానిస్టేబుల్ దేవీ లక్ష్మీనర్సయ్య కుటుంబాన్ని ప్రశంసించారు. ప్రకాష్ అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అంగరంగ వైభవంగా గోదాదేవి శ్రీ రంగనాయకుల స్వామి కళ్యాణం



హాజరైన బండ సుజాత జగన్మోహన్ రెడ్డి (ఏసీబీ విజిలెన్స్)

ఆలయ చైర్మన్,సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్

**సుల్తానాబాద్, జనవరి 14( నినాదం):** అంగరంగ వైభ వంగా గోదాదేవి రంగ నాయకుల స్వామి కళ్యాణ మహోత్సవం భక్తి పెద్దల నడుమ ఘనంగా నిర్వహించామని, ఆలయ చైర్మన్, ఐత రాజ్ పల్లి సర్పంచ్ దికొండ భూమేష్ కుమార్ అ న్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలం ఐత రాజ్ పల్లి గ్రామంలోని శ్రీ సీతారామచం ద్ర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసోత్సవం సందర్భంగా గోదాదేవి శ్రీ రంగనాయక స్వామి కళ్యాణ మహో త్సవం అర్చకులు నాగేంద్ర చార్యులు, ప్రదీప్, వెం కటకృష్ణ వేద మంత్రోత్సవాల మధ్య నిర్వహించగా ప్రతి సంవత్సరం లాగానే బండ సుజాత జగన్మో హన్ రెడ్డి (ఏసీబీ విజిలెన్స్ హైదరాబాద్)దంప తులు కళ్యాణ ఘట్టంలో పాల్గొన్నారు. ఈ కళ్యా ణ మహోత్సవ కార్యక్రమానికి దాదాపుగా 1000 మంది భక్తులు పాల్గొని కళ్యాణ ఘట్టాన్ని ప్రత్యక్షం గా వీక్షిస్తూ పరవశించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం పాటు అన్న విత రణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం లో గ్రామ సర్పంచ్, అలయకమిటీ చైర్మన్ దీకొండ భుమేష్ కుమార్ తోపాటు వైస్ చైర్మన్ ఎర్రం సం తోష్ రెడ్డి,ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ గుజ్జేటి వెంకన్న, కోశాధికారి దాసరి రాజి రెడ్డి, సంయుక్త కార్యదర్శి కొమురవెల్లి రమణా చారి, మాజీ ఉప సర్పంచ్ ఎర్రం రాజి రెడ్డి,ముఖ్య సలహా దారులు దాసరి సత్యనారాయణ రెడ్డి,ఎ ర్రం రాజి రెడ్డి,దాసరీ వేమారెడ్డి, ఎర్రం రమణా రెడ్డి కార్యవర్గ సభ్యులు, వీర్ల శ్రీనివాస్, దాసరి రాంరెడ్డి, నల్ల చంద్రా రెడ్డి,మియాపురం రమేష్, రామ్మోహా న్, వీర్ల మల్లయ్య, ఎర్రం సుధాకర్ రెడ్డి, మడ్డి శ్రీను, రత్నాకర్, దాసరి నారాయణ రెడ్డి, పబ్బతి రాజి రెడ్డి , దాసరి వేణు ఎర్రం వేణు, వార్డ్ మెంబెర్స్ గుడాల మారుతి, న్యాతరి అరవింద్, దాసరి ర మ్య, ఎస్పీఎఫ్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఏఆర్ సీఐ చీటి మహేష్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు వెలికి తీయడంలో నినాదం నికార్సైన పాత్ర పోషిస్తుంది

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ జనవరి 14( నినాదం)**

ప్రజా సమస్యలు వెలికి తీయడంలోనూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందడంలో నినాదం పత్రిక ముఖ్యపాత్ర వహిస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నల్లగొండ ప్రతినిధి బొంగరాల మట్టయ్య ఆధ్వర్యంలో నినాదం డైలీ పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారులకు తెలియజేయడంలో నినాదం పత్రిక కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, nబంజారా ఉద్యోగుల సంగం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దశరధ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పత్రికా విలేకరులు హమీదుద్దీన్, ఎండి అస్లం, రంగా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వాస్తవాలను ప్రజలకు చేరవేసేదే నినాదం

### ప్రజా సమస్యలను ప్రభుత్వానికి వినిపించే గొంతుక నినాదం

### గ్రంధాలయ మాజీ చైర్మన్ నవీన్ రావు, బీఆర్ఎస్ నాయకులు జరుపుల కాలు నాయక్





**డోర్నకల్/మరిపెడ జనవరి 14(నినాదం)**

ప్రజా సమస్యలను ప్రభుత్వానికి వినిపించే గొంతుక నినాదం పత్రిక అన్ని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు.. మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ భవన ఆవరణంలో నినాదం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.నిజాన్ని నిర్భయంగా రాస్తూ పార్టీలతీతంగా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరే విధంగా నినాదం పత్రిక పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పత్రికలు పనిచేస్తాయన్నారు.గాలివారి గూడెం గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ నా రెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి



నినాదం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు జరుపుల కాలు నాయక్ క్రికెట్ క్రీడాకారుల సమక్షంలో నినాదం క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో నినాదం పత్రిక ముందుంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలు చేరవేయడంలో పత్రికలు ఎంతగానో దోహదపడతాయన్నారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు,బీఆర్ఎస్ నాయకులు పానుగోత్ వేంకన్నా,సయ్యద్ లతీఫ్, ఎల్ వి వెంకన్న, వీరభద్రం,భద్రయ్య, పరశురాములు,బీఆర్ఎస్ మాజీ వార్డ్ కౌన్సిలర్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు..

## మోసం చేసి... భూమిని కాజేసి!

### వృద్ధురాలిని మోసం చేసిన మనమరాలు.. మీడియా ఎదుట వృద్ధురాలి ఆవేదన

**జమ్మికుంట, జనవరి 14 (నినాదం)**

వృద్ధురాలికి అండగా ఉండి అన్నీ చూసుకోవలసిన ఓ మనవరాలు ఆమెను మోసం చేసి భూమిని కాల్ చేయడమే కాకుండా తనను చిత్రహింసలకు గురి చేస్తుందని ఓ వృద్ధురాలు మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేసింది. వృద్ధురాలు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలం శంభుని పల్లి గ్రామానికి చెందిన మాదిరెడ్డి ఈశ్వరమ్మ తిరుపతి రెడ్డిలకు ఒక కుమారుడు ఇద్దరు కూతుళ్లు. కొడుకుకు ముగ్గురు కూతుర్లు ఉండగా అందరికీ వివాహాలై వేరువేరుగా ఉంటున్నారు. వృద్ధురాలి భర్త తిరుపతిరెడ్డి 2020లో ఆరోగ్యం బాగాలేక మృతి చెందాడు. తన ఆరోగ్యం బాగా లేని సమయంలో 2016 లోనే తన చిన్న మనవరాలు స్వాతి తన భర్తను తీసుకుని వెళ్లి 238/8/0/1/1/1/2/1/1/1 సర్వే నెంబర్ లో గల2.14 గుంటలు రిజిస్ట్రేషన్ విల్లు చేయించింది. ఇందులో 1.07 గుంటల స్వాతి పేరు మీద ఒకటి పాయింట్ జీరో సెవెన్ తన కొడుకు పేరు మీదుగా చేయించిందని తెలిపింది. అదేవిధంగా తనకు ఉన్నటువంటి వ్యవసాయ భూమిని స్పెషల్ జిపిఏ ద్వారా 5.22 గుంటల భూమిని మాదిరెడ్డి సుభాషిని పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించింది. తన భర్త చనిపోయిన నెలరోజుల తర్వాత హనుమకొండకు పిలిచి పింఛన్ కోసం అని చెప్పి తన ద్వారా ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించిందని ఈ విషయం తనకు తెలిసి నిలదీస్తే తనకు తిండి పెట్టకుండా బయటికి గెంటి వేసి తన కాలు విరగొట్టిందని



బోధిస్తూ తెలిపింది. మిగతా ఇద్దరు మనవరాలు ఈ విషయం గురించి నిలదీస్తే వారిని సైతం ఇబ్బందులకు గురి చేస్తుందని తనకు ఉన్నటువంటి భూమిని మోసం చేసి తన మనవరాలు స్వాతి రిజిస్ట్రేషన్ చేయించుకుందని పేర్కొంది. తన భర్త ద్వారా వచ్చిన భూమిని తనకు ఇప్పించి తగు న్యాయం చేయడమే కాకుండా తన మనవరాలి నుండి కూడా తనకు ప్రాణభయం ఉందని తగు రక్షణ కల్పించాలంటూ మీడియా ఎదుట బోరున విలపించింది. నానమ్మను మోసం చేసి ఆస్తిని కాజేసిన మనవరాలి నుండి రక్షణ కల్పించాలంటూ ఉన్నతాధికారులకు పోలీసులకు విజ్ఞప్తి చేసింది.



## సరదాగా గుర్రంపై శంకర్

### ప్రత్యేక ఆకర్షణగా గుర్రం

**కోదాడ,జనవరి 14(నినాదం):**

కోదాడ పట్టణంలో ఉప్పల శంకర్ అనే వ్యక్తి సరదా కోసం లక్షలు ఖర్చు చేసి మార్వాడి స్టాలిన్ జాతికి చెందిన గుర్రాన్ని కొనుగోలు చేశాడు. గత నాలుగు నెలలుగా ఈ గుర్రంపై పట్టణంలో తిరుగుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు. హైదరాబాదులో 2 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన ఈ గుర్రానికి రోజు శనగలు, ఉలువలు దానంగా పెడుతున్నాడు. రోజు పది కిలోమీటర్ల వరకు గుర్రంపై తిరుగుతూ ఆనందిస్తున్నాడు. స్థానికులు, పిల్లలు గుర్రాన్ని చూసి సెల్ఫీలు దిగుతున్నారు.

## మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి

### కరీంనగర్ ప్రజలకు కేంద్ర మంత్రి కేంద్ర మంత్రి బండి సంజయ్ విజ్ఞప్తి

### బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన 51 డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు వేణు

**కరీంనగర్, జనవరి 14(నినాదం)**

కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక డివిజన్లలో బీజేపీ కార్పొరేటర్లను గెలిపించాలని కోరారు. తద్వారా కరీంనగర్ ను మరింతగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ అభివృద్ధికి నయాపైసా ఖర్చు చేయలేదన్నారు. కాంగ్రెస్ తోపాటు అధికారంలోకి లేని బీఆర్ఎస్ కు ఓటేయడంవల్ల అభివృద్ధి ఆగిపోయే ప్రమాదముందని తెలిపారు.బుధవారం రోజున బీఆర్ఎస్ కు చెందిన 51వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు వేణు, మల్లంపహడ్ మాజీ సర్పంచ్ సాధినేని మునీందర్, 46వ డివిజన్ సీనియర్ నేతలు



ప్రమోద్ రావు, గాజె శివరాం బీజేపీలో చేరారు. వీరితోపాటు వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి తరలివచ్చి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బండారు వేణు, సాధినేని మునీందర్, ప్రమోద్ రావు, గాజె శివరాం మాట్లాడుతూ, కేంద్రం నుండి వచ్చిన నిధులవల్లే కరీంనగర్ కార్పొరేషన్ లో అభివృద్ధి జరిగిందని చెప్పారు. బండి సంజయ్ కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను తీసుకురావడంవల్లే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయనీ తెలిపారు స్మార్ట్ సిటీ నిధులు, అమృత్ నిధులుసహా అనేక రూపాల్లో కేంద్రం నిధులు విడుదల చేస్తోందన్నారు. బీజేపీ సిద్ధాంతాలు, కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ చేస్తున్న క్రుషికి ఆకర్షితులై బిజెపిలో చేరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, నగర మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, సీనియర్ నాయకులు కోమాల అంజనేయులు, వాసాల రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## అసలైన పండగలా మా సినిమా

### అనగనగా ఒకరాజుపై నవీన్ పోలిశెట్టి

'సంక్రాంతి' పండుగలోని ఎనర్జీ అంతా 'అనగనగా ఒక రాజు' సినిమాలో ఉంటుంది. ఒత్తిడిని దూరం చేసి, హాయిగా నవ్వించే సినిమా ఇది. ఫ్యామిలీ అంతా హాయిగా కలిసి చూసే పర్‌ఫెక్ట్ పండుగ సినిమా అనమాట. బుకింగ్స్ చాలా బావున్నాయి. మిమ్మల్ని తప్పకుండా అలరించే సినిమా అవుతుంది.' అని హీరో నవీన్ పొలిశెట్టి చెప్పారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు'. మీనాక్షి చౌదరి కథానాయిక. మారి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. ఈ నెల 14న సంక్రాంతి కానుకగా సినిమా విడుదల అయ్యింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగిన సినిమా ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో నవీన్ పొలిశెట్టి మాట్లాడారు. తామంతా ఇష్టంతో కష్టపడి చేసిన సినిమా ఇదని, సినిమా చూస్తున్నంతసేపూ నవ్వుతూనే ఉంటారనీ, మీ స్పందన కోసం ఎదురుచూస్తున్నామని కథానాయిక మీనాక్షి చౌదరి అన్నారు. బాధలన్నింటినీ మరపించి, రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వించే పర్‌ఫెక్ట్ సంక్రాంతి చిత్రమిదని డైరెక్టర్ మారి నమ్మకంగా చెప్పారు.





## పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌తో పవన్ భేటీ

### తదుపరి ప్రాజెక్ట్ కోసమే అన్న ఊహాగానాలు

సంక్రాంతి పండుగ వేళ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. భోగి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సరికొత్త ఆరంభాలకు నాంది పలుకుతూ పవన్ కళ్యాణ్ తన భవిష్యత్తు చిత్రాలపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇందులో భాగంగానే ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టి.జి. విశ్వప్రసాద్‌తో పవన్ కళ్యాణ్ ఈరోజు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గతంలో వీరి మధ్య జరిగిన ప్రాథమిక చర్చలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో రాబోయే భారీ ప్రాజెక్టుల గురించి ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' భాగస్వామ్యంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించబోయే చిత్రాలకు సంబంధించి ఈ చర్చలు జరిగినట్లు సమాచారం. రాజకీయ బాధ్యతలతో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, తన కోసం ఎదురుచూస్తున్న నిర్మాతలు, అభిమానుల కోసం తన సినీ కమిట్‌మెంట్లను వేగవంతం చేయాలని పవన్ భావిస్తున్నారు. ఈ భేటీతో పవన్ కళ్యాణ్ నెక్ట్స్ లైన్`అప్‌పై స్పష్టత రావడంతో మెగా ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.

## నేనెందుకు క్షమాపణలు చెప్పాలి

### మలైకా అరోరా



ఐటమ్ సాంగ్స్‌తోనే ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్నారు నటి మలైకా అరోరా. ఆమె చేసిన కొన్ని పాటలు సినిమాకే హైలైట్‌గా నిలిచాయి. గతేడాది కూడా రెండు పాటల్లో మలైకా మెరిశారు. కొందరు ఆమెను ఈ విషయంలో ట్రోల్ చేయగా.. తాజాగా ఆమె స్పందించారు. ఆ పాటల వల్ల తనకు శక్తి వస్తుందని తెలిపారు. తాను చేసిన ఐటమ్ సాంగ్స్ విషయంలో ఎవరికీ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. 'నేను డ్యాన్స్ చేయడం ఎందుకు తగ్గించాలి. ఆ విషయంలో క్షమాపణలు ఎందుకు చెప్పాలి. ట్రోల్స్ ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. డ్యాన్స్ చేయడం గొప్ప విషయం. అదో కళ. నిజమైన గౌరవంతో దాన్ని ఆస్వాదించాలి. 52 ఏళ్ల వయసులో నేను ఇలాంటి పాటల్లో హుషారుగా డ్యాన్స్ చేయగలుగుతున్నానంటే అది నా అదృష్టం. నేను సరైన మార్గంలోనే ప్రయాణిస్తున్నాను. ఇలాంటి పాటలతో అలరించడం నాకు చాలా శక్తినిస్తుంది. నన్ను చూసి మరి కొందరు మహిళలు ఇలా హుషారుగా ఉంటే నాకు దానికి మించిన ఆనందం మరొకటి ఉండదు' అని మలైకా అన్నారు. 'ఛల్ ఛయ్య ఛయ్య ఛయ్య'.. 'మున్నీ బద్నామ్ హుయీ'.. నుంచి 'అనార్కలీ డిస్కో చాలి' వరకూ ఎన్నో పాటల్లో మలైకా తన కిర్రాక్ డ్యాన్స్‌తో అభిమానులను అలరించారు. గతేడాది కూడా హనీ సింగ్‌తో కలిసి 'చిల్‌గమ్', ఆదిత్య సర్పోదర్ దర్శకత్వంలో వచ్చిన 'థామా'లో రష్మికతో కలిసి పాయిజన్ బేబీతో ఆకట్టుకున్నారు.

## మన శంకరవరప్రసాద్ కలెక్షన్ల దూకుడు

### రెండ్రోజులకే వందకోట్ల క్లబ్‌లో చేరిక

ఈ పండగకు అగ్ర హీరో చిరంజీవి శంకరవరప్రసాద్‌గా సందడి చేస్తూ విజయాన్ని సొంతం చేసుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న ప్రేక్షకుల ముందుకువచ్చి ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరిస్తోంది. మొదటిరోజు రూ.84 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా రెండో రోజూ కూడా బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగించింది. తాజాగా దీని రెండు రోజుల కలెక్షన్లను నిర్మాణసంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా 48 గంటల్లో రూ.120 కోట్లు వసూలు చేసినట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమా వంద కోట్లు దాటడంపై అనిల్ రావిపూడి ఆనందం వ్యక్తం చేశారు. వరుసగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన తన ఆరో చిత్రమిదని పేర్కొన్నారు. అసలు సంక్రాంతి ఇప్పటినుంచి మొదలవుతుందని అందరూ ఈ చిత్రాన్ని థియేటర్‌లో చూసి ఆనందించాలని కోరారు. తనకు ఇంతకుమించిన సంక్రాంతి గిఫ్ట్ మరొకటి ఉండదన్నారు. ఇక ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మై షోలో గంటకు 24 వేల టికెట్స్ అమ్ముడవుతున్నాయని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ పండగకు బ్లాక్‌బస్టర్ హిట్ సొంతం చేసుకున్న చిత్రమిదని ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందన్నారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787